ఈనాడు
కరీంనగర్
మంగళవారం 15 ఆగస్టు 2017 16 పేజీలు

స్వాతంత్ర్య వేడుకలకు ముస్తాబు

కరీంనగర్ (రాంనగర్), న్యూస్‌టుడే : కరీంనగర్ పోలీస్ కవాతు మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. మంగళవారం మైదానంలో వేడుకలు జరగనుండగా త్రివర్ణ పతాకాలు, విద్యుత్తు దీపాలు, రంగులతో సుందరంగా ముస్తాబు చేశారు. వేడుకలకు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై 9 గంటలకు పతాకావిష్కరణ (మిగతా 2లో)




పోలీసు కవాతు మైదానంలో ఏర్పాటు చేసిన షామియానాలు



గోకుల కృష్ణా.. గోపాల కృష్ణ!!

జిల్లా వ్యాప్తంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు వేడుకగా జరిగాయి. చిన్నారులు వేషధారణలతో అలరించారు. నృత్యాలు, కోలాట ప్రదర్శనలతో నగర వాసులను ఆకట్టుకున్నారు. 16లో

మాఫీ మమ.. రుణం భ్రమ!



- నిధులొచ్చినా బ్యాంకర్ల నిర్లక్ష్యం
- ఖరీఫ్ లక్ష్యమే చేరలే.. ఇక యాసంగి ఎట్టా..?
- వడ్డీ వ్యాపారుల వలలో రైతన్న

నాలుగో విడత రుణమాఫీ :	రూ. 414.84 కోట్లు
ఇప్పటివరకు మాఫీ :	రూ. 381.47 కోట్లు

రుణమాఫీ కావాల్సిన రైతులు :	3,79,387
ఎస్సీ రైతులు :	62,460
ఎస్టీ రైతులు :	14,690
ఇతర రైతులు :	3,02,237

న్యూస్‌టుడే, కలెక్టరేట్(కరీంనగర్)

ప్రభుత్వం రుణ మాఫీ చేసినా.. అధికారుల తీరుతో రైతులు కష్టాల పాలవుతున్నారు. ఇప్పటికే ఖరీఫ్ రుణ లక్ష్యం చేరుకోవాల్సిన బ్యాంకర్లు అసలు రుణమాఫీ నిధులనే ఖాతాలకు జమ చేయకపోవడం దారుణ పరిణామం. వచ్చే పెద్దమొత్తం నిధులు వడ్డీకే పోతున్నాయని వాదనలు వినిపిస్తున్నాయి. అందుకే రైతుల ఖాతాలో నాలుగో విడత రుణమాఫీ జమ చేయకుండా బ్యాంకు ఖాతాల్లో నిల్వ చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. వాస్తవానికి రుణమాఫీ నిధులు ఖాతాలో జమైతేనే రైతులు కొత్త రుణాలు తీసుకునేందుకు మార్గం సుగమమవుతుంది. అలాంటిది ప్రభుత్వం ఉమ్మడి జిల్లాకు రూ. 414కోట్లు విడుదల చేసి నాలుగు నెలలవుతున్నా ఇప్పటికీ అతీగతి లేకపోవడం పర్యవేక్షణ తీరుకు తార్కాణం.



ఉమ్మడి జిల్లావ్యాప్తంగా రూ. 1651.72 కోట్లు రుణమాఫీ కావాల్సి ఉండగా విడతల వారీగా రుణమాఫీ చేసిన విషయం తెలిసిందే. మొదటి, రెండు, మూడో విడత ప్రభుత్వం ఒక్కోసారి రూ. 414 కోట్లను విడుదల చేసింది. నాలుగో విడత కింద నాలుగు నెలల క్రితం రూ. 412 కోట్లను 3,79,984 మంది రైతులకు విడుదల చేసింది. ఏకకాలంలో మాఫీ చేస్తూ మంజూరు చేశారు. గతంలో అనుసరించిన విధానానికి భిన్నంగా కులాల వారీగా జాబితాను సేకరించాలని ఆదేశించడంతో బ్యాంకు ఖాతాలో జమ చేయడంలో తొలుత జాప్యం జరిగింది. కులాల వారీగా వర్గీకరించి సేకరించిన జాబితాలో (మిగతా 2లో)


రూ.25వేలు జమకాలే..



- ఎల్లందుల లక్ష్మయ్య, రైతు, దేశ్‌రాజ్‌పల్లి

నాలుగేళ్ల కింద కొత్తపల్లి యూనియన్ బ్యాంకు నుంచి రూ. లక్ష రుణం తీసుకున్నా.. మూడు విడతలుగా రూ. 75వేలు జమకాగా చివరి విడత రూ. 25వేలు జమ కావాల్సి ఉండగా.. ఇంకా ఖాతాకు చేరలేదు. ఆయ్యా.. పంట రుణం కావాలని అడిగితే రుణం రెన్యువల్ చేసుకో అంటుర్రు.. చివరి విడత రుణమాఫీ నిధులు వచ్చాయి కదా అంటే.. నిర్లక్ష్యపు సమాధానం. చేసేదిలేక వడ్డీ వ్యాపారుల వద్ద అప్పు తెచ్చుకున్నా..

అక్రమాలకు.. 'రాచ బాట'



ఎలగందుల గ్రామ శివారులోని ఇసుక అక్రమ నిల్వలు

- అధికారిక వేబిల్లుతో ఇసుక అక్రమ రవాణా
- ఖాజీపూర్, ఎలగందులలో భారీగా నిల్వలు
- నియంత్రణ చర్యలు చేపట్టని మైనింగ్ శాఖ

న్యూస్‌టుడే, కరీంనగర్ గ్రామీణం

రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న అధికార క్వారీలో వేబిల్లుతో కొనుగోలు చేసిన ఇసుక నాణ్యత లేకపోవడంతో హైదరాబాద్, ఇతర ప్రాంతాల్లో అంతగా డిమాండ్ ఉండటం లేదు. దీంతో నేరుగా రహస్య ప్రాంతాల్లోని డంపుల వద్దకు చేరుకుంటున్నారు. క్వారీలో లోడ్ చేసిన ఇసుక ఇక్కడే పారబోసి అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను కొనుగోలు చేసి వేబిల్లుతో దర్జాగా వెళ్తున్నారు. క్వారీ ప్రారంభం నుంచి ఇదే దందా సాగుతున్నా మైనింగ్, నిఘా విభాగం అధికారులు మాత్రం చూసీ చూడనట్లు 'మామూలు'గానే వదిలేస్తున్నారు.

మానేరు వాగు అక్రమార్కులకు అక్షయపాత్రలా మారింది.. ఇసుక తోడుకున్నోడికి దోచుకున్నంతగా మారింది.. ఓ వైపు అధికారిక క్వారీ నడుస్తున్నా.. అక్రమ దందా నిరాటంకంగా సాగుతోంది. అధికార యంత్రాంగానికి క్షేత్రస్థాయిలో జరుగుతున్నదంతా తెలిసినా నామమాత్రపు చర్యలతో చేతులు దులుపుకోవడం తప్ప అక్రమానికి అడ్డుకట్ట వేయడం, ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ఎలగందుల, ఖాజీపూర్‌తో పాటు ఇతర గ్రామాల వాసులు, కరీంనగర్‌లోని పలు ప్రాంతాలకు చెందిన ట్రాక్టర్ యజమానులు ఇసుక అక్రమ రవాణానే ఉపాధి మార్గంగా (మిగతా 2లో)

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ఇసుక డంపులు స్వాధీనం

కరీంనగర్ గ్రామీణం, న్యూస్‌టుడే : మానేరు పరివాహక గ్రామాలైన ఎలగందుల, ఖాజీపూర్‌లో సోమవారం కూడా పోలీసులు ఇసుక అక్రమ డంపులను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కొత్తపల్లి ఠాణా ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు ఇసుక డంపులను స్వాధీనం చేసుకుని రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ ద్వారా వేబిల్లు పొందిన లారీల్లో లోడ్ చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్రమంగా నిల్వ చేసిన 144 లారీల ఇసుకను లారీల్లో లోడింగ్ చేయించినట్లు ఎస్సై తెలిపారు.

ప్రయాణ ప్రాంగణంలో తనిఖీలు

కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఒకటో ఠాణా పోలీసులు సోమవారం బస్టాండులో తనిఖీలు చేశారు. సుమారు 50 మంది పోలీసులు బస్టాండు మూడు ద్వారాల వద్ద మోహరించి బస్టాండులోని ప్రయాణికుల బ్యాగులు, చెయ్యి సంచులు తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వారిని పిలించి గుర్తింపు కార్డులు పరిశీలించి పూర్తి వివరాల తెలుసుకున్నారు. తనిఖీల్లో ఒకటో ఠాణా సీఐ తుల శ్రీనివాస్‌రావు, ఎస్సైలు శ్రీనివాస్‌రావు, సురేందర్, వంశీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



తనిఖీ చేస్తున్న ఒకటో ఠాణా పోలీసులు

హనుమాన్ ఆలయానికి ప్రహరీ నిర్మాణం

కరీంనగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: కలెక్టరేట్ హెలీప్యాడ్‌లోని హనుమాన్ దేవాలయానికి ముఖ్యమంత్రి కేసీఆర్ భూమి కేటాయిస్తూ ఆదేశాలివ్వడంతో ఆలయ అభివృద్ధికి పునాదులు పడుతున్నాయి. సోమవారం దేవాలయ ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ముగ్గుపోసి అభివృద్ధికి నాంది పలికారు. గతంలో చెరువు కట్ట మీద హనుమాన్ దేవాలయం వెలిసింది. అయితే గత పాలకులు కలెక్టరేట్‌తో పాటు హెలీప్యాడ్ నిర్మించాలని నిర్ణయించారు. భక్తుల మనోభావాలను పరిగణలోకి తీసుకోకుండా హెలీప్యాడ్ కోసం ప్రహరీ నిర్మాణం చేపట్టగా.. గుడిని దర్శించుకొనేందుకు భక్తులు ఇబ్బందులు పడేవారు. ఈ విషయాన్ని గత ప్రభుత్వాలకు ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవని గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఇదే విషయంలో కొన్నేళ్ల క్రితం జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశంలో సీఎం దృష్టికి తీసుకెళ్లగా, సీఎం ఉదారభావంతో ఇదే హెలీప్యాడ్‌లోని 6-7 గుంటలు కేటాయించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు ఈ మేరకు భూ కేటాయింపు జరగడంతో ఆలయం చుట్టూ ప్రహరీకి ముగ్గు పోయటం జరిగిందన్నారు. నా వంతుగా రూ.50 వేలు విరాళంగా ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మేయర్ రవీందర్ సింగ్, కార్పొరేటర్లు సునీల్‌రావు, బోనాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




ప్రహరీగోడకు ముగ్గు పోస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్, తదితరులు

స్వాతంత్ర్య వేడుకలకు ముస్తాబు

(మొదటిపేజీ తరువాయి) చేయనున్నారు. పోలీసు కవాతు మైదానంలో ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, అమరవీరుల కుటుంబాలు, ఇతరులకు తాగునీరు, షామియానాలు, తదితర సౌకర్యాలను కల్పించారు. మంత్రి గౌరవ వందనం కోసం పువ్వులతో అలంకరించిన ప్రత్యేక వాహనం, రంగులతో స్వాగత ద్వారాలను సిద్ధం చేశారు. కమిషనర్ కార్యాలయం, పాలనాధికారి కార్యాలయం, అన్ని శాఖల కార్యాలయాలను మువ్వన్నెల జెండాలతో, విద్యుత్తు దీపాలతో సుందరంగా అలంకరించారు. నేడు ఉదయం 9 నుంచి 9.02 వరకు పతాకావిష్కరణ, 9.02 నుంచి 9.10 వరకు వందన స్వీకారం, 9.25 నుంచి 9.45 వరకు వివిధ ప్రభుత్వశాఖలచే అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలుపుతూ శకటాల ప్రదర్శన, 9.45 నుంచి 10.45 వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, 10.45 నుంచి 11.10 వరకు వివిధ రంగాల్లో కృషి చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికల ప్రదానం, 11.10 నుంచి నుంచి 11.30 వరకు లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ చేయనున్నారు. సాయంత్రం 7 గంటలకు కళాభారతి ఆడిటోరియంలో వివిధ పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. స్వాతంత్ర్య వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ సర్ఫ్‌రాజ్ అహ్మద్ తెలిపారు.

తెరపై ఈనాడు



మమత - **లై**
వెంకటేశ్వర - **నేనే రాజు నేనే మంత్రి**
సాయికృష్ణ - **గౌతంనంద**
రాజా - **జయ జానకి నాయక**
తిరుమల - **నేనే రాజు నేనే మంత్రి**
శివ - **జయ జానకి నాయక**

★ ప్రతిమ మల్టీప్లెక్స్ ★
ఉ.11.25, , రా.7.50, రా.10.35 - **లై**
మ.2.10, సా.5.00 - **ఫిదా**
ఉ.11.00, రా.7.45, రా.10.40 - **జయ జానకి నాయక**
మ.1.50, సా.4.45 - **నేనే రాజు నేనే మంత్రి**

ఉద్యోగావకాశాలు
APPOINTMENTS

WANTED
Wanted MATHS TEACHER to teach 8, 9 & 10th Classes
Working a reputed School at MANCHERIAL
Salary: 20,000 - 25,000
Cont: 93484 25757

అక్రమాలకు.. 'రాచ బాట'

(మొదటిపేజీ తరువాయి) మలుచుకున్న తీరే ఇందుకు నిదర్శనం.

కరీంనగర్ నగరం విస్తరిస్తుండడంతో నిర్మాణ రంగం కూడా అదే స్థాయిలో జోరందుకుంది. దీంతో ఇసుకకు డిమాండ్ ఏర్పడింది. పైగా ఖాజీపూర్, ఎలగందుల ప్రాంతాల్లో లభించే ఇసుకలో మట్టి, ఇతర మిశ్రమాలు, దుమ్ము లేకుండా తెల్లటి రంగులో ఉండడం.. భవన నిర్మాణానికి అవసరమైన అన్ని రకాల ఇసుక లభిస్తుండటంతో నిర్మాణదారులు ఎక్కువగా ఇష్టపడుతారు. మిగిలిన ప్రాంతాలతో పోల్చితే మానేరులో నీటి ప్రవాహం ఉద్ధృతంగా ఉండటం, ఎక్కువ లోతులో విశాలంగా ప్రవహిస్తుండడంతో ఎప్పటికప్పుడు కొత్తగా ఇసుక నిల్వలు చేరుతుంటాయని నిపుణులు పేర్కొంటున్నారు. పెరుగుతున్న నిర్మాణాలకు అనుగుణంగా ఇసుక లభ్యత లేకపోవడంతో మార్కెట్‌లో విపరీతమైన డిమాండ్ ఉంది. లభ్యతను బట్టి ఒక్కో ట్రాక్టర్ ట్రిప్పునకు రూ.1500 నుంచి రూ.2000 వరకు విక్రయిస్తుంటారు. ఇదంతా ఒకెత్తయితే హైదరాబాద్ వాసులు సైతం మానేరు ఇసుక కొనుగోలు చేయడానికి మొగ్గు చూపుతుంటారు. దీంతో ఖాజీపూర్, ఎలగందుల, సమీప గ్రామాలు, కరీంనగర్ వాసులు సొంతంగా లారీలను కొనుగోలు చేసి ఇసుక అక్రమ రవాణా చేసి సొమ్ము చేసుకుంటున్నారు. హైదరాబాద్‌లో ఒక్కో లారీ లోడు డిమాండ్‌ను బట్టి రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు విక్రయిస్తుంటారు. ఇలా ప్రతి రోజు ఖాజీపూర్, ఎలగందుల గ్రామాలు, శివారుపల్లెల నుంచి 50కిపైగా లారీలు కరీంనగర్, హైదరాబాద్‌కు ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నాయి.

ఆ గ్రామాలు.. అక్రమ దందాకు అడ్డాలు

మానేరు పరివాహక గ్రామాలైన ఖాజీపూర్, ఎలగందుల గ్రామాలు శివారు పల్లెలు ఇసుక అక్రమ దందాకు అడ్డాలుగా మారాయి. వాగులో విచ్చలవిడిగా తవ్వకాలు సాగిస్తూ వందలాది లారీల ఇసుకను అక్రమంగా నిల్వ చేస్తున్నారు. వర్షాలు కురిస్తే వాగులో నీటి ప్రవాహంతో తవ్వకాలకు వీలుండదు. ఇసుకకు తీవ్రమైన కొరత ఏర్పడి మార్కెట్‌లో మంచి ధర లభిస్తుంది. దీంతో కొద్ది రోజులుగా భారీగా ఇసుక తవ్వకాలు చేస్తూ రహస్య ప్రాంతాల్లో నిల్వ చేశారు. రెండు గ్రామాల్లో సుమారు 300 వరకు ట్రాక్టర్లతో నిత్యం ఇదే దందా సాగిస్తున్నారు. అధికారిక క్వారీలో ఇసుక లోడింగ్ కోసం క్యూబిక్ మీటరుకు రూ.550వరకు చెల్లించాలి. ఒక ట్రాక్టర్‌లో ఇసుక లోడింగ్‌కు చలానా, డీజిల్ ఖర్చుతో కలుపుకుని రూ.2వేల వరకు ఖర్చు అవుతుంది. దీంతో ఎలాంటి పెట్టుబడి లేకుండా నేరుగా అక్రమ రవాణాకు అలవాటు పడ్డారు. రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న అధికార క్వారీలో వేబిల్లుతో కొనుగోలు చేసిన ఇసుకకు హైదరాబాద్, ఇతర ప్రాంతాల్లో అంతగా డిమాండ్ ఉండకపోవడంతో నేరుగా రహస్య ప్రాంతాల్లోని డంపుల వద్దకు చేరుకుంటున్నారు. క్వారీలో లోడ్ చేసిన ఇసుక ఇక్కడే పారబోసి అక్రమంగా నిల్వ చేసిన ఇసుక కొనుగోలు చేసి వేబిల్లుతో దర్జాగా వెళ్తున్నారు. క్వారీ ప్రారంభం నుంచి ఇదే దందా సాగుతున్నా మైనింగ్, నిఘా విభాగం అధికారులు మాత్రం చూసీ చూడనట్లు మామూలుగానే వదిలేస్తున్నారు. దీంతో అక్రమ దందాకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. అక్రమ తవ్వకాలను నియంత్రించి సహజ సంపదను కాపాడాల్సిన రెవెన్యూ, మైనింగ్, పోలీసు, నిఘా శాఖల మధ్య సమన్వయం కొరవడింది. ఎవరికి వారే వ్యవహరించడంతో అక్రమార్కుల ఆగడాలకు అంతులేకుండా పోయింది. డంపులు నిర్వహిస్తున్న వారిలో కొంత మంది అనుమతులు లేకుండా నేరుగా లారీల్లో ఇసుకను హైదరాబాద్‌కుతరలిస్తున్నారు. కరీంనగర్ పరిధి దాటే వరకు ఏ ఇబ్బంది రాకుండా ఓ వ్యక్తి వ్యవహారాలను చక్కబెడుతున్నట్లు సమాచారం. ప్రతిఫలంగా ప్రతినెలా కొంత మొత్తం నజరానగా ముట్టజెపుతున్నట్లు సమాచారం.



రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ లారీల్లో నింపుతున్న ఇసుక నిల్వలు

ప్రాణాలు పోతున్నా..

ఇసుక తరలించే క్రమంలో చోటు చేసుకుంటున్న ప్రమాదాల్లో ట్రాక్టర్ డ్రైవర్లు, కూలీలు సమిధలవుతున్నారు. ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. అక్రమ దందా కావడం.. యజమాని సూచనలకు అనుగుణంగా ఎవరికీ చిక్కకుండా గమ్యస్థానాన్ని చేరుకునే క్రమంలో ఇసుక ట్రాక్టర్లు ప్రమాదాలకు కారణంగా నిలుస్తున్నాయి. గతంలో ఖాజీపూర్ శివారులో ఇసుక ట్రాక్టర్లను పట్టుకోవడానికి రెవెన్యూ సిబ్బంది వెంబడించగా వారి చేతికి చిక్కకుండా డ్రైవర్ తప్పించే ప్రయత్నంలో ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్ గ్రానైట్ క్వారీలో బోల్తా పడి ఎలగందులకు చెందిన యువకుడు మృతి చెందాడు. దుర్శేడు వద్ద రోడ్డుపై ఉన్న ఓ మహిళను ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్ అదుపు తప్పి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఇదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్‌ను అడ్డుకోబోగా డ్రైవర్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు.

ఫలితమివ్వని దాడులు

ఇసుక అక్రమ రవాణాను నియంత్రించేందుకు పోలీసులు ఇప్పటికే పలుమార్లు దాడులు చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. గతంలో తెల్లవారుజామునే నేరుగా వాగులోకి వెళ్లి ఇసుక లోడుతో ఉన్న 40కి పైగా ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. ఎలగందులలో గతంలో ఓ సారి డంపులు స్వాధీనం చేసుకోగా ప్రస్తుతం గత రెండు రోజులుగా ఖాజీపూర్, ఎలగందుల గ్రామాల్లో మరో సారి దాడులు నిర్వహించి భారీ ఎత్తున ఇసుక డంపులు గుర్తించి రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ లారీల్లో నింపుతున్నారు. అక్రమ దందాను మానుకుని వేబిల్లుతో ఇసుక తరలించాలని గతంలో ఓ సారి ట్రాక్టర్ యజమానులతో ఏసీపీ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. కేవలం పోలీసు శాఖనే కాకుండా మైనింగ్, రెవెన్యూ, నిఘా విభాగం సమన్వయంతో కలిసి కట్టుగా పనిచేస్తేనే అక్రమ దందాకు అడ్డుకట్ట పడే అవకాశం ఉంది.

ఇసుక నిల్వ చేస్తే చర్యలు

- రాజాగౌడ్, ఆర్డీవో కరీంనగర్

ఇసుక అక్రమంగా నిల్వ చేస్తున్న వారు.. వారికి సహకరిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఎలగందుల, సమీప ప్రాంతాల్లో నిల్వ చేసిన 150పైగా లారీల ఇసుక సోమవారం టీఎస్ఎండీసీ నుంచి వేబిల్లు పొందిన లారీల్లో లోడింగ్ చేయించాం. ఇసుక అక్రమ నిల్వలున్న భూముల యజమానులతో పాటు, అక్రమ నిల్వల కోసం భూములు ఇచ్చే వారి పైనా చర్యలు తీసుకుంటాం.

మాఫీ మమ.. రుణం భ్రమ!

(మొదటిపేజీ తరువాయి) దళిత, గిరిజన రైతులకు ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నుంచి నిధులు విడుదల చేశారు. ఇతర కులాలకు చెందిన రైతులకు సాధారణ పద్దు నుంచి కేటాయించారు. పెద్దపల్లి జిల్లా మినహా కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల్లో కులాల వారీగా వర్గీకరణ లేదు. ఈ నేపథ్యంలో కసరత్తు చేసిన యంత్రాంగం ఎస్సీ, ఎస్టీల ఖాతాలకు మాఫీ నిధులు చేరాయని పక్కాగా చెబుతున్నా చాలా చోట్ల చేరలేదని రైతులు వాపోతున్నారు. ఉమ్మడి జిల్లా మొత్తంగా రూ.381కోట్లు ఖాతాలకు జమ అయ్యాయని అధికారిక గణాంకాలు చాటుతున్నా క్షేత్ర స్థాయిలో ఆ స్థాయిలో లేకపోవచ్చని వస్తున్న ఫిర్యాదులను బట్టి అర్థమవుతోంది. పలుచోట్ల బ్యాంకర్లు తీవ్రజాప్యం చేయడం, రైతులకు కనీస సమాచారమివ్వకపోవడం వంటి ఘటనలు జిల్లాలో పుష్కలంగా ఉన్నాయి. కొత్తపల్లి యూనియన్ బ్యాంకుపై తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నారు. సదరు బ్యాంకు ద్వారా ఏ రైతుకూ ఖాతాలో డబ్బులు జమకాలేదని, సమాధానమే ఉండదన్న విమర్శలున్నాయి.

ఎటూ తేలని 'సాంకేతిక' పరిస్థితి

ప్రభుత్వ నిబంధనల ప్రకారం రుణమాఫీకి అర్హులైనప్పటికి వ్యవసాయ శాఖ, బ్యాంకర్ల తప్పుడు వివరాల నమోదుతో వేలమంది రుణమాఫీకి దూరమయ్యారు. పేరు నమోదులో తప్పులు దొర్లడం, బ్యాంకు ఖాతా సంఖ్యను తప్పుగా నమోదు చేయడం, ఒకే పేరుపై ఎక్కువ మంది రైతులుండటంతో రుణమాఫీ జమలో చాలా మందికి మాఫీకి దూరమయ్యారు. ఉమ్మడి జిల్లాలో వీరి సంఖ్య 3వేలకు పైమాటే కాగా సుమారు రూ.3కోట్ల వరకు మాఫీ కావాల్సి ఉంది. ఇన్ని రోజులు రుణమాఫీ పూర్తయ్యే సరికి సమస్య పరిష్కారమవుతుందని అటు బ్యాంకర్లు, ఇటు వ్యవసాయ అధికారులు ఉపశమన మాటలతో కాలం గడుపగా వీరి పరిస్థితిపై ఇంకా నిర్ణయం వెలువడకపోవడం ఆందోళనకు గురిచేస్తోంది.

లక్ష్యం బారెడు.. చేరింది మూరెడు

రైతుల విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా పంట రుణాలివ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పలుమార్లు జరిగిన సమావేశంలో స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి పదేపదే ఆదేశించారు. కానీ ఆచరణలో మాత్రం లక్ష్యంలో పావు వంతు చేరకపోవడం బ్యాంకర్ల నిర్లక్ష్యాన్ని చాటుతోంది. కరీంనగర్ జిల్లాలో పంట రుణం ఖరీఫ్‌కు రూ.763 కోట్లు లక్ష్యం కాగా సుమారు రూ.156 కోట్లు ఇచ్చారని సమాచారం. అలాగే పెద్దపల్లి జిల్లాకు రూ.638 కోట్లు, రాజన్న సిరిసిల్లకు రూ.485 కోట్లు, జగిత్యాల జిల్లాకు రూ.784 కోట్లు లక్ష్యం కాగా 30 శాతానికి మించి రుణాలివ్వలేదని తెలుస్తోంది. రైతుకు కావాల్సిన రుణం జూన్ 15 నుంచి జులై చివరి వరకు అత్యంత అవసరం. ఆగస్టులో తీసుకున్నా అవి కూలీ ఖర్చులకే. ఈ నేపథ్యంలో సకాలంలో రుణాలివ్వాల్సిన బ్యాంకులు చేతులెత్తేస్తున్నాయి.

చీదరించుకుంటున్నారు..

- సత్త హన్మండ్లు, రైతు



రైతులకు సకాలంలో రుణాలు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చెబుతుంటే బ్యాంకర్ల తీరు మరోలా ఉంది. కనీసం మాట మాట్లాడటానికి కూడా చీదరించుకుంటున్నారు. నాలుగో విడత రుణమాఫీ డబ్బులు ఖాతాలో జమ కాలేదని బ్యాంకు అధికారిని కలిస్తే అసలు మేము మనుషులమే కాదన్నట్లు వ్యవహరిస్తున్నారు. రైతులతో స్నేహపూర్వకంగా ఉండాలన్న ప్రభుత్వ ఆదేశం అమలెక్కడ..? ఇక రుణమెక్కడా..

ప్రైవేట్ వ్యాపారులతో కుదేలు

అరక సాగాలన్నా, విత్తనం వేయాలన్నా.. ఎరువు వేయాలన్న, పిల్లల చదువులైనా అన్నింటికి జూన్, జులై నెలలే కీలకం.. ఆ సమయంలో రైతులకు అప్పులు ఇవ్వకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించారు. బ్యాంకర్ల నిర్లక్ష్యం మూలంగా వడ్డీ వ్యాపారుల వ్యాపారం మూడు పూలు.. ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. నూటికి రూ.2 నుంచి రూ.4 వరకు తెచ్చుకుంటూ ఆర్థికంగా కుదేలవుతున్నారు. ఆగస్టులో రైతులకు రావడంతో అవి వడ్డీలకే సరిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కీలక సమయంలో అన్నదాతకు అప్పు పుట్టకపోవడంతో ఆశించిన దిగుబడులు రాక అప్పులపాలవుతున్నారు.

కౌలు రైతులకు దిక్కేది

కౌలు రైతులకు రుణ అర్హత కార్డులను మంజూరు చేయాలని ఆదేశించగా ఇప్పటికీ పూర్తిస్థాయిలో కొలిక్కి రాలేదు. గత సంవత్సరం రుణ అర్హత కార్డుల జారీలో తీవ్ర జాప్యం జరగగా ఈ సారీ అదే పరిస్థితి. మీ సేవ ద్వారా రుణ అర్హత కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి జారీకి ఆమోదముద్ర వేయాల్సి ఉంది. కానీ దరఖాస్తులు చేయడం వేగవంతమవుతున్నా క్షేత్రస్థాయి పరిశీలన నత్తను మరిపిస్తోంది. ఉమ్మడి జిల్లాలో లక్ష మంది వరకు కౌలు రైతులుండగా గత ఐదేళ్లుగా ప్రతి సారి 10 వేల నుంచి 25 వేల మందికి మాత్రమే రుణ అర్హత కార్డులు మంజూరు చేస్తున్నారు. కాలం చెల్లాక కార్డులు జారీ చేయడంతో అటు బ్యాంకర్లు రుణాలివ్వడంలో మెలికలు పెడుతున్నారు..

రూ.33కోట్లు జమ కావాల్సి ఉంది.!

- వాసిరెడ్డి శ్రీధర్, జిల్లా వ్యవసాయ అధికారి

ఎస్సీ, ఎస్టీ రైతులకు సంబంధించి రుణమాఫీ ప్రక్రియ పూర్తయింది. ఇతర రైతులకు సంబంధించి రుణ మాఫీ నిధులు జమయ్యాయి. మరో రూ.33కోట్లు రావాల్సి ఉంది. ఎప్పటికప్పుడు బ్యాంకర్లతో మాట్లాడుతున్నాం.. వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తున్నాం.

ఉత్తమ సేవ.. పురస్కారాల తోవ

● జిల్లాలో పనిచేస్తున్న ముగ్గురికి భారత పోలీసు పతకాలు

● స్కౌట్ శిక్షకునికి ఉత్తమ సేవ అవార్డు ● నేడు సీఎం చేతుల మీదుగా ప్రదానం

పోలీసు శాఖలో శాంతిభద్రతలను పరిరక్షిస్తున్న ఏసీపీ.. లంచగొండులను కటకటాలకు పంపిస్తున్న అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ.. అగ్నిప్రమాదాలు జరిగిన వెంటనే సకాలంలో చేరుకుని ఆస్తినష్టాన్ని తగ్గిస్తున్న అగ్నిమాపక అధికారి, స్కౌట్ అండ్ గైడ్స్‌లో ఉత్తమ శిక్షణ అందిస్తున్న శిక్షకుని సేవలకు పురస్కారం దక్కింది. అంకిత భావంతో పనిచేస్తూ.. ప్రజలకు అందిస్తున్న సేవలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి పతకాలను అందించనుంది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ అవినీతి నిరోధకశాఖ డీఎస్పీ టి.సుదర్శన్ గౌడ్, కరీంనగర్ గ్రామీణ ఏసీపీగా పనిచేస్తున్న ఉప్పు తిరుపతి, కరీంనగర్ అగ్నిమాపక కేంద్ర అధికారి బి.మల్లయ్యకు భారతీయ పోలీసు పతకాలు ప్రకటించింది. కరీంనగర్ వాసి గూడూరి లక్ష్మినారాయణ స్కౌట్స్ విభాగంలో ఉత్తమ అవార్డును అందుకోనున్నారు. స్వాతంత్ర్య వేడుకల్లో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా అందుకోనున్నారు.

-న్యూస్‌టుడే, కరీంనగర్ నేరవార్తలు

సమాజ జాగృతం.. ఆయన అభిమతం

న్యూస్‌టుడే, కరీంనగర్ క్రీడావిభాగం; సమాజం జాగృతం కావాలంటే వివేకవంతుడిలా ఉండాలి... సమస్యలు చుట్టుముట్టినప్పుడు ఎదుర్కోగల నాయకుడిలా ఎదగాలి.. విపత్తులు ఎదురైనప్పుడు ధైర్యంగా ముందడుగు వేయాలి. దేశాన్ని ప్రగతి పథంలో నడపాలంటే నైపుణ్యాలకు పదును పెట్టాలి. ఆశలు.. ఆలోచనలు నెరవేరాలంటే ఎలాంటి మాటా పట్టింపు లేకుండా ఆలోచనలు పంచుకోవాలి. అప్పుడే ఆ రోజు ఆ క్షణమే భారత్ ప్రకాశిస్తుంది. ఇదీ ప్రతి స్కౌట్స్ అండ్ గైడ్స్ నరనరాల్లో ఇమిడిపోయే భావాలు.. క్రమశిక్షణతో విద్యార్థులను నడిపించాలనే విధానంతో ఏర్పాటైందే.. భారత స్కౌట్స్ అండ్ గైడ్స్.. పాఠశాల ఉపాధ్యాయునిగా జీవితాన్ని ప్రారంభించిన ఓ స్కౌట్ మాస్టర్ నేడు రాష్ట్ర స్థాయి స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగంలో సలహాలు.. సూచనలో ఉన్నత స్థాయికి చేరుకున్నారు. 42 సంవత్సరాల పాటు స్కౌట్ మాస్టర్‌గా సేవలందించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవార్డుకు ఎంపికయ్యారు. ఈనెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా కరీంనగర్ వాసి గూడూరి లక్ష్మినారాయణ ఉత్తమ అవార్డును అందుకోనున్నారు. సిరిసిల్ల పట్టణంలోని సుభాష్‌నగర్‌కు చెందిన గూడూరి లక్ష్మినారాయణ ఉన్నత చదువులు అభ్యసించి 1967లో గంభీరావుపేట మండలం లింగన్నపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో తొలుత హిందీ ఉపాధ్యాయునిగా చేరారు. ఎల్లారెడ్డిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా కొనసాగుతున్న సమయంలోనే 1975లో స్కౌట్ మాస్టర్‌గా శిక్షణ అందించాలని శిక్షణ పొందారు. ఉపాధ్యాయునిగా కొనసాగుతూనే స్కౌట్ మాస్టర్‌గా తనదైన శైలిలో విద్యార్థులకు శిక్షణ అందించడం ప్రారంభించారు. లక్ష్మినారాయణ పదవీ విరమణ చేసిన తర్వాత కూడా స్కౌట్స్ విభాగంలోని వివిధ పదవుల్లో సేవలు అందిస్తూ వచ్చారు. ఆయన శిక్షణలో అనేక మంది విద్యార్థులు, రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు, ప్రోత్సాహకాలు అందుకున్నారు. దాదాపు 120 మంది వరకు రాజ్యపురస్కార్, 56 మంది వరకు రాష్ట్రపతి పురస్కారాలను దక్కించుకున్నారు. ఆయన ప్రస్తుతం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా కొనసాగుతున్నారు.



పురస్కారాల ప్రదానంలో ఎంపీ కవితతో లక్ష్మినారాయణ

అగ్ని ప్రమాదాల్లో.. ఆపన్నహస్తం



అగ్నిప్రమాదం జరిగిన వెంటనే నిమిషాల్లో సంఘటనా స్థలానికి చేరుకుని ఆస్తినష్టాన్ని తగ్గించినందుకు కరీంనగర్ అగ్నిమాపక కేంద్ర అధికారి పోలీసు పతకం అందుకుంటున్నారు. వరంగల్ జిల్లా ఆత్మకూర్‌కు చెందిన బి.మల్లయ్య 1987లో ఫైర్‌మెన్‌గా అగ్నిమాపక శాఖలో చేరారు. అక్కడి నుంచి 1990లో డ్రైవర్ ఆపరేటర్‌గా ములుగు బదిలీ అయ్యారు. అనంతరం హన్మకొండ, పరకాల, వరంగల్‌లో పనిచేసి 2012లో కేంద్ర అగ్నిమాపక అధికారిగా కరీంనగర్‌కు బదిలీ అయ్యారు. కరీంనగర్ పద్మనగర్ సుప్రియా ప్లాస్టిక్ పరిశ్రమలో, శ్రీకాంత్ హోండా వాహనాల షోరూంలో, మానకొండూర్‌లోని రేవతి రైస్‌మిల్లులో జరిగిన అగ్నిప్రమాద సంఘటనల్లో నిమిషాల్లో చేరుకుని అతి తక్కువ సమయంలో మంటలను అదుపు చేశారు. మూడు ప్రమాదాల్లో ఆస్తినష్టాన్ని తగ్గించేందుకు చేసిన కృషికి, కరీంనగర్‌లో అగ్నిమాపక కేంద్రంలో పరిశుభ్రత, పచ్చదనం, సిబ్బందిని పర్యవేక్షిస్తూ, అగ్నిమాపక శకటాలను ఎప్పటికప్పుడు సమన్వయం చేసినందుకు భారతీయ పోలీసు పతకాన్ని అందిస్తున్నారు. ఆయన ఇప్పటి వరకు రెండు ప్రశంసా పత్రాలు, 10 నగదు పురస్కారాలు అందుకున్నారు.

అవినీతిపరుల పాలిట సింహ స్వప్నం



ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ లంచాల కోసం సామాన్యులను వేధిస్తున్న అవినీతి అధికారులను పట్టుకుని కటకటాలకు తరలించిన అనిశా డీఎస్పీ భారతీయ పోలీసు పతకం అందుకోనున్నారు. వరంగల్‌అర్బన్ జిల్లా పెంబర్తికి చెందిన తాళ్లపెల్లి సుదర్శన్‌గౌడ్ 1989లో ఎస్సైగా పోలీసుశాఖలో చేరారు. ఉమ్మడి జిల్లాలోని మంథని, వేములవాడ, మెట్‌పల్లి, జగిత్యాల, హుజురాబాద్, సిరిసిల్ల ప్రాంతాల్లో ఎస్సైగా, సీఐగా పనిచేశారు. అనిశా డీఎస్పీగా పదోన్నతి పొందిన తరువాత ఉమ్మడి జిల్లాలోనే బాధ్యతలు నిర్వర్తించారు. ప్రభుత్వ ఉద్యోగులపై వచ్చే అవినీతి ఫిర్యాదులపై సత్వరమే స్పందిస్తూ అనిశా విభాగాన్ని ప్రజలకు చేరువ చేశారు. ఆయన ఇప్పటివరకు పోలీసు సేవా పతకం, 2015లో రాష్ట్రపతి ఉత్తమ సేవా పతకం, ఇండియన్ పోలీస్ మెడల్, 2016లో ముఖ్యమంత్రి సర్వోన్నత పోలీసు పతకం, రూ.5 లక్షల రివార్డు, 2017లో మహోన్నత పోలీసు సేవా పతకం, 25 కమండేన్స్, 60 రివార్డులు, 50 జీఎస్ఈలు, 10 ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

శాంతిభద్రతలు.. ఫ్రెండ్లీ పోలీసింగ్



శాంతి భద్రతలు పరిరక్షించడంలో కృషి.. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తూ.. ప్రజలకు రక్షణ కల్పించడంలో తనదైన ముద్ర వేసుకుంటున్న కరీంనగర్ గ్రామీణ ఏసీపీ భారతీయ పోలీసు పతకం అందుకోనున్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం మంచెరామికి చెందిన ఉప్పు తిరుపతి 1991లో ఎస్సైగా పోలీసు శాఖలో చేరారు. కొడకండ్లలో ఎస్సై బాధ్యతలు స్వీకరించిన ఆయన బచ్చన్నపేట, జనగాం, పరకాలలో పనిచేసి 2000లో సీఐగా పదోన్నతి పొందారు. సీఐగా ఏటూరునాగారం, జనగాం, ములుగు, హన్మకొండలో పనిచేసి 2009లో డీఎస్పీగా పదోన్నతి పొందారు. డీఎస్పీగా ఇల్లెందు, మణుగూరు, హైదరాబాద్ మహంకాళి ఏసీపీగా పనిచేశారు. కొత్తగూడెం ఓఎస్‌డీగా పనిచేసిన సమయంలో భారతీయ పోలీసు పతకానికి ప్రతిపాదనలు పంపగా, మహంకాళి ఏసీపీగా పనిచేస్తున్న సమయంలో పతకాన్ని ప్రకటించారు. అనంతరం ఎస్‌ఐబీలో పనిచేసి కరీంనగర్‌కు బదిలీపై వచ్చారు. ఆయన ఇప్పటివరకు 1996లో సేవా పతకం, 2001లో ముఖ్యమంత్రి శౌర్య పతకం, 2004లో రాష్ట్రపతి శౌర్య పతకం (గ్యాలంటరీ), 2013లో ఆరు ఉత్తమ సేవా పతకాలు, 2014లో యాంత్రిక్ సురక్ష సేవా పతకం, 20 కమండేన్స్, 80 రివార్డులు, 150 జీఎస్ఈలు అందుకున్నారు.

కొత్త జిల్లాలో తొలి వేడుకలకు వేళాయే

పెద్దపల్లి కలెక్టరేట్, న్యూస్‌టుడే: పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించే స్వాతంత్ర్య వేడుకలకు అధికారులు సర్వం సిద్ధంచేశారు. జిల్లాల పునర్విభజన తర్వాత తొలిసారిగా నిర్వహిస్తున్న వేడుకల కోసం ఎస్సారెస్పీ క్యాంప్‌లోని పరేడ్ మైదానంలో ముస్తాబు చేశారు. జిల్లా ఇన్‌ఛార్జిగా శాసన మండలిసభ్యుడు పాతూరి సుధాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఉదయం తొమ్మిది గంటలకు పతావిష్కరణ చేయనున్నారు. పోలీసుల గౌరవవందనం స్వీకరించిన అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ శాఖలకు చెందిన శకటాల ప్రదర్శనలు ఉంటాయి. ఘనంగా నిర్వహించేందుకు పరేడ్ మైదానంలో ఏర్పాట్లను పూర్తి చేశారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు డ్రంక్ అండ్ డ్రైవ్‌లు

నగర పోలీస్ కమిషనర్ వి.బి కమలాసన్‌రెడ్డి


మాట్లాడుతున్న సీపీ కమలాసన్‌రెడ్డి

కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామని నగర పోలీస్ కమిషనర్ కమలాసన్‌రెడ్డి అన్నారు. మద్యం, మత్తు పదార్థాలకు అలవాటు పడి విలువైన ప్రాణాన్ని నష్టం చేసుకోవద్దని సూచించారు. సోమవారం కరీంనగర్ రెండో ఠాణా పరిధిలోని పద్మనగర్‌లో పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. అనంతరం కాలనీవాసులతో కమిషనర్ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణ కోసం రేయింబవళ్లు శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు తమవంతు సహకారం అందిస్తూ వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలకు సత్వరం సేవలందించడంతోపాటు, నేరాల నియంత్రణ కోసం బ్లూకోల్ట్స్ బృందాలు పనిచేస్తున్నాయన్నారు. అన్నివర్గాల ప్రజల సౌకర్యార్థం ప్రత్యేకంగా రూపొందించిన హాక్-ఐ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని, నేరుగా పోలీస్‌స్టేషన్‌కు రాకుండా ఎలాంటి సమాచారమైనా పోలీసుల దృష్టికి తీసుకువచ్చేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుందన్నారు. గణేష్ మండపాలను పాదచారులు, వాహనచోదకులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. కిరాయిదారుల వివరాల కోసం పోలీసులను సంప్రదించాలని, ఎటువంటి రుసుము లేకుండా కిరాయిదారుల వివరాలను అందిస్తామని చెప్పారు. ప్రస్తుతం అద్దెకున్న వారి వివరాలను తెలుసుకునే కార్యక్రమానికి ఈ నెల 16 నుంచి శ్రీకారం చుట్టనున్నామని తెలిపారు. వాహనాల కొనుగోలు సందర్భంలోనే యజమానులు సరైన ధ్రువపత్రాలు తీసుకోవాలని, సరైన ధ్రువపత్రాలు లేనట్లయితే ప్రమాదాలకు, దొంగతనాలకు గురైన సందర్భంలో ఇబ్బందులు ఏర్పడుతాయని పేర్కొన్నారు. సరైన పత్రాలు లేని 29 ద్విచక్రవాహనాలు, ఐదు ఆటోలు, రెండు కార్లను స్వాధీనం చేసుకున్నారు. పద్మనగర్‌లో నాలుగు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన సర్పంచి అంజలి శ్రీరాములును కమిషనర్ అభినందించారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు తుల శ్రీనివాస్‌రావు, మహేష్‌గౌడ్, విజయకుమార్‌లతో పాటు వివిధ విభాగాలకు చెందిన 150 మంది పోలీసులు పాల్గొన్నారు.

యశోద హాస్పిటల్స్
యశోద మెడికల్ సెంటర్
3-1-397/ఎ, హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ ప్రక్కన, అంబేద్కర్ రోడ్,
కరీంనగర్
కిడ్నీ వ్యాధులకు కన్సల్టేషన్
మీచెంతకు
17-8-2017, గురువారం | ఉ॥ 10 - సా॥ 4
మూత్రపిండాలలో రాళ్ళు, మంట,
దురద, మూత్ర విసర్జనలో సమస్యలు,
అధిక రక్తపోటు, షుగర్ వ్యాధిగ్రస్తులలో
మూత్ర పిండాల సమస్యలు

డా॥ వి. ధనలక్ష్మి
MD, DM (Nephrology)
నెఫ్రాలజిస్ట్,
యశోద హాస్పిటల్స్, సోమాజిగూడ
వివరాలకు: 0878-690 0069 | 897 891 3131

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

కరీంనగర్

సమష్టి సహకారంతోనే కాలనీ అభివృద్ధి

సుభాష్‌నగర్, న్యూస్‌టుడే : సమష్టి సహకారంతోనే కాలనీ అభివృద్ధి సాధ్యం అవుతుందని 41వ డివిజన్ కార్పొరేటర్ చల్ల స్వరూప, హరిశంకర్ అన్నారు. సోమవారం మంకమ్మతోట పరిధిలోని సరస్వతి కాలనీ యజమానుల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం స్థానిక వైశ్యభవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంఘంగా ఏర్పడి సమావేశాలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. సమావేశంలో యజమానుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎ.రాజారామ్, టి.అశోక్‌రావు, పి.ప్రభాకర్, చంద్రయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సిమెంటు ఆరకముందే.. ధ్వంసం


అహ్మద్‌పురలో ధ్వంసం అయిన సీసీ డ్రైనేజీ

కార్పొరేషన్, న్యూస్‌టుడే: వారం క్రితం నిర్మించిన మురుగు నీటికాల్వ సిమెంటు ఆరకముందే ధ్వంసం చేశారు. నగరంలోని అహ్మద్‌పురలో గత వారం నుంచి మురుగునీటి కాల్వ నిర్మిస్తున్నారు. అయితే రెండురోజుల క్రితమే పనులు పూర్తి కాగా.. కాల్వ మీదుగా లారీ తీసుకెళ్లడంతో ఆ సీసీ డ్రైనేజీ పగుళ్లు పడి ఎక్కడికక్కడే ఊడిపోయింది. కొత్తగా నిర్మించిన సీసీ డ్రైనేజీ మీదుగా భారీ వాహనం తీసుకెళ్లడంపై విమర్శలు వ్యక్తమయ్యాయి.

భారతీయులమనే భావంతో మెదలాలి : సీపీ


మాట్లాడుతున్న సీపీ కమలాసన్‌రెడ్డి

కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే : అన్ని వర్గాలకు చెందిన ప్రజలు కుల, మత విభేదాలను విడనాడి భారతీయులమనే భావంతో మెదలాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ వి.బి కమలాసన్‌రెడ్డి అన్నారు. ఫేస్‌బుక్, వాట్సాప్‌లలో వివిధ మతాల విశ్వాసాలకు భంగం కలిగించే సంఘ విద్రోహ శక్తులు పాల్పడే దుష్ప్రచారాలను నమ్మవద్దని కోరారు. సోమవారం కరీంనగర్‌లోని గోపికృష్ణ కల్యాణ మండపంలో గణేష్ మండపాల నిర్వాహకులు, శాంతి, సంక్షేమ కమిటీ సభ్యులతో గణేశ్, బక్రీద్ పండుగల అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. వివిధ మతాలకు చెందన ప్రజల మధ్య విభేదాలను సృష్టించేందుకు సంఘ విద్రోహ శక్తులు ఇలాంటి ప్రచారాలకు పాల్పడుతున్నాయన్నారు. ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. గణేష్ మండపాల వద్ద నిర్వాహక కమిటీ సభ్యులు ముగ్గురు నుంచి ఐదుగురు కాపలాగా ఉండాలని కోరారు. చిన్న విగ్రహాల ఏర్పాటు సౌకర్యంగా ఉంటుందని నిర్వాహకులకు సూచించారు. విగ్రహాలకు 100 మీటర్ల దూరంలో వాహనాలను నిలుపుదల చేసేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నిమజ్జన కార్యక్రమాన్ని మధ్యాహ్నం లోపు ప్రారంభించి అర్ధరాత్రిలోపు పూర్తి చేయాలని పేర్కొన్నారు. బక్రీద్ సందర్భంగా గోవధలు జరుగకుండా ముస్లింలు హామీ ఇచ్చారని, గోవధల నియంత్రణ పేరిట చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో మూడో ఠాణా సీఐ విజయ్‌కుమార్, కార్పొరేటర్లు బండారి వేణు, ఒంటెల సత్యనారాయణ, శాంతి, సంక్షేమ కమిటీ సభ్యులు జియాఉల్లా, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.



నిర్లక్ష్యమే.. ఎ'జెండా'నా?

నగరంలోని వన్‌టౌన్ పక్కన కేడీసీసీబీ ఏటీఎం ఎదురుగా ఉన్న వీధిలో కల్వర్టు గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. నిత్యం రాకపోకలతో రద్దీగా ఉండే ఈ రహదారిపై ప్రమాదాలు జరగకుండా ఇలా ఓ పార్టీకి చెందిన జెండాను సూచికగా స్థానికులు ఏర్పాటు చేశారు. ప్రమాదాలు జరగకుండా వెంటనే గుంతలు పూడ్చాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, సుభాష్‌నగర్

గాంధీ విగ్రహం ఆవిష్కరణ

కొత్తపల్లి(కరీంనగర్ గ్రామీణం),న్యూస్‌టుడే : కొత్తపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని సోమవారం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆవిష్కరించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ వాసాల రమేష్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు జమిలుద్దీన్, సర్పంచి వి.అంబికాదేవి, ఉప సర్పంచి ఎ.కనకారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు శంకరమ్మ, బాపూజీ యూత్ క్లబ్ అధ్యక్షులు పి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంఘాలు-నియామకాలు

సుభాష్‌నగర్, న్యూస్‌టుడే: నగర కాంగ్రెస్ మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడిగా మహ్మద్ జమీల్ అహ్మద్‌ను నియమిస్తూ ఆ విభాగం నగర అధ్యక్షుడు సయ్యద్ ఖాజా సైఫోద్దీన్(అఖిల్) సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ పటిష్టత కోసం పాటుపడాలని ఆ ఉత్తర్వులో కోరారు.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, కక్షిదారులకు, ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.
J.వేణుగోపాల్‌రావు B.Sc., LL.B. అడ్వకేట్ సెల్: 98492 93031
J.రాహుల్, M.B.A., LL.B. అడ్వకేట్ సెల్: 97045 06621
3-1-751, J.రత్నాకర్‌రావు మాజీమంత్రి ఇంటి ప్రక్కకు, జిల్లా కోర్టు ఎదురు లైన్, వావిలాలపల్లి, కరీంనగర్. ✆ 0878-2228440.
Eenadu, KNR. ✆ 80087 09950

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
✦ 4 Chanel HD DVR
✦ 4 HD Day & Night Cams
✦ 500 G.B. Hard Disk ✦ SMPS
✦ 90m Cable ✦ BNC & DC Pines
With installation Price 15,999/-
New System at on 9,999/-
17" LED Monitor, Intel Core 2 duo Processor, 2 G.B. Ram, 250 G.B. Hard Disk.
★ CAMS & SYSTEM 1Year Warrantty.
BHAVANI COMPUTERS
Opp. Ambedkar Stadium, Karimnagar. ✆ 86862 31373

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
కరీంనగర్ పట్టణ ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
✦ సరసమైన ధరలకు మందులు లభించును.
✦ డోర్ డెలివరీ సౌకర్యం కలదు.
DWARAKA MEDICAL & GENERAL STORES
2-10-1114, More Super Market to Shiva Theater Road
Jyothinagar, Karimnagar - 505 001
Cell: 99085 70525, Shop: 96526 91752

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
మార్క్స్ ITI
హైదరాబాద్ రోడ్, కోతిరాంపూర్, కరీంనగర్
Cell: 73374 67365, 73374 67366
ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్, డ్రైవర్ కమ్ మెకానిక్ LMV, PPSMA మొ॥ కోర్సులలో అడ్మిషన్స్ కొరకై వెంటనే సర్టిఫికెట్స్ & ఫొటోలతో సంప్రదించగలరు.
Eenadu, KNR-8008709948

భారతదేశ ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
ఎం.కార్తీక, ఎం.సాత్విక
మామిండ్ల కళ్యాణి-రాజు
సరోజరత్నం స్కూల్, విద్యానగర్, కరీంనగర్

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు, ఉపాధ్యాయులకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
VIBGYOR PLAY SCHOOL
Opp: Sri Vaishnavi Garden,
Near Geetha Bhawan, Karimnagar.
73962 89001, 81869 66665

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.
A Different School of Thought
మణిదీప
ఇంగ్లీష్ యూనియన్ హైస్కూల్
అన్నమనేని గార్డెన్స్ ప్రక్కన, కోతిరాంపూర్ చౌరస్తా, కరీంనగర్-1
సివిల్స్, మెడిసిన్ & I.I.T. ఫౌండేషన్ హైస్కూల్
ఛైర్మన్: మాసం సత్తయ్య

జై జవాన్ జై కిసాన్
తోటి డాక్టర్లకు, ప్రజాప్రతినిధులకు, బంధుమిత్రులకు, మా సిబ్బందికి
71వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
OMEGA
SUNNIDHI MULTI SPECIALITY HOSPITAL
Mancherial Chowrastha, Choppadandi Road,
Karimnagar - 505 001. 0878 6508899
ఈనాడు కరీంనగర్ 96764 66002

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
విద్యార్థిని, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి మరియు కరీంనగర్ పట్టణ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
RENUKA Palamakula B.Sc (B.Zc), LL.B. Correspondent
ROSE BUDS CONCEPT SCHOOL
D.No: 10-3-588/A, Bank Colony, Mehar Nagar,
e-mail: renurbcs@gmail.com Contact: 9949199232
Eenadu KNR 9989930881

71వ స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
విద్యార్థిని, విద్యార్థులకు, తలిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు 71వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
రాచమల్ల శ్రీనివాస్ MA. Eng. B.Ed. కరస్పాండెంట్
వికాస్ ఇ/మీ హైస్కూల్
గ్రా॥ అసిఫ్‌నగర్ (బహుపేట), జిల్లా॥ కరీంనగర్

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
కరీంనగర్ ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.
కార్డియాలజిస్ట్ న్యూరో సర్జన్ న్యూరో ఫిజిషియన్
ఫార్చ్యూన్ మెడ్‌కేర్ హాస్పిటల్
ముప్పిడి రాజశేఖర్ రెడ్డి
పాత ఎంప్లాయిమెంట్ ఆఫీస్, సివిల్ హాస్పిటల్ వెనుక, కరీంనగర్.
HELP LINE : 9985 104 108

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
కరీంనగర్ పట్టణ ప్రజలకు, మా కస్టమర్లకు, మిత్రులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
JAS Bakery
Kattarampur, KNR

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
కరీంనగర్ పట్టణ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, విద్యార్థినీ, విద్యార్థులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
DIPLOMA TUITIONS & ECET Coaching
We acheived State 25th Rank in ECET-2017 & 4 Ranks below 100
SWETHA IDS
Apoorva Degree College Lane, Opposit Vigneshwara Girls Hostel, Geetha Bhavan, Karimnagar. Cell: 9493514201

కరీంనగర్ జిల్లాలో అతిపెద్ద ఫంక్షన్ హాల్
జిల్లా ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో..
రాజశ్రీ గార్డెన్స్ బ్యాంకెట్ హాల్ A/C
జగిత్యాల రోడ్, రేకుర్తి బస్టాప్ దగ్గర, కరీంనగర్
★ విశాలమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో కలదు.
★ 500 కార్లకు పార్కింగ్ సౌకర్యం కలదు.
★ అన్ని వసతులు గల మరియు అందరికి అందుబాటు ధరలో కలదు.
బుకింగ్ కొరకు సంప్రదించగలరు:
సెల్: 85007 98777
Eenadu KNR, 8008709950

HAPPY INDEPENDENCE DAY
Happy Independence day to all Our Students, Parents, Teachers, Friends & Well Wishers
THE OXFORD HIGH SCHOOL E/M
DAY & RESIDENTIAL
Nursery to X Class
Ramnagar, Karimnagar
98486 46378, 83411 24442
V.LINGAIAH M.A. English (Osm) Correspondent
Eenadu KNR-8008709950

71వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
నీవు చెప్పే అభిప్రాయంతో నేను ఏకీభవించకపోవచ్చు. కాని చెప్పడానికి నీకు గల హక్కు కొరకు చివరి వరకు పోరాడుతానన్నది ప్రజాస్వామ్యానికి మూల సూత్రం అట్టి స్ఫూర్తియే మంత్రంగా భారత దేశాన్ని దాస్యశృంఖలాల నుండి విడిపించుకొని ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా రోజుకు రోజు పురోగమిస్తున్నాం. స్వాతంత్ర్య పిపాసువులైన కరీంనగర్ ప్రజలకు, న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, న్యాయస్థాన సిబ్బందికి 71వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
A. ప్రభాకర్‌శర్మ
M.A., LL.M., M.Phil.
అడ్వకేట్
3-7-113, వావిలాలపల్లి, కరీంనగర్,
సెల్: 9963456923
EENADU KNR 80087 09950

ఈనాడు దినపత్రిక మరియు తెలుగువెలుగు, బాలభారతం, అన్నదాత మాస పత్రికలు కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
96523 33115, 80085 35352
ప్రతిరోజు ఉదయం 10గం॥ నుండి సాయంత్రం 6 గం॥ వరకు
ఈనాడు టోల్‌ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
1800-425-8888
ప్రతిరోజు ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు

అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
మీ ఉన్నతికై శ్రమించిన
మీ కుటుంబసభ్యులు/ ఆత్మీయుల
అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి
ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో
ప్రచురించేందుకు సంప్రదించండి.
GST 5% వర్తిస్తుంది
80087 09949

కరీంనగర్

ఇల్లంతకుంటలో భారీ వర్షం

ఇల్లంతకుంట, న్యూస్‌టుడే: ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం సాయంత్రం నుంచి భారీ వర్షం కురిసింది. చిన్నచిన్న ఒర్రెలు పొంగిపొర్లాయి. ఈ వర్షాకాలంలో కురిసిన వానల్లో ఇదే పెద్ద వాన కావడంతో రైతుల్లో ఆనందం నెలకొంది. వర్షానికి పత్తి చేలల్లో నీరు నిలిచినట్లు రైతులు తెలిపారు.

వర్షాలు కురవాలని గాయత్రి యజ్ఞం

కరీంనగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే : వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా.. వర్షాలు సమృద్ధిగా కురవాలని స్థానిక లక్ష్మీనగర్ కాలనీవాసుల ఆధ్వర్యంలో సోమవారం సుమంగళి గార్డెన్‌లో గాయత్రి యజ్ఞం నిర్వహించారు. కాలనీకి చెందిన పలువురు దంపతులు యజ్ఞంలో కూర్చుండి వేద మంత్రోచ్ఛరణాల మధ్య గాయత్రి మంత్రం జపిస్తూ ఈ కార్యక్రమంను నిర్వహించారు. కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని యజ్ఞంను తిలకించారు.

ఇబ్బందులు లేకుండా విగ్రహాలను ప్రతిష్ఠించాలి

ఇల్లంతకుంట: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామాల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా విగ్రహాలను ప్రతిష్ఠించాలని ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతూ గ్రామాల్లో విగ్రహాల ప్రతిష్ఠాపనకు, నిమజ్జన వేడుకలకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. విగ్రహాలు ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారో పోలీస్ స్టేషన్‌లో తెలపాలని అన్నారు. నిమజ్జన వేడుకలకు డీజే అనుమతి లేదన్నారు. ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని కోరారు.

నోటీస్
ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు, హుజూరాబాద్
O.S. 231/2011
గండె నాగభూషణం
మరియు ఇతరులు ..వాది
గండె జగదీశ్వరయ్య
మరియు ఇతరులు ..ప్రతివాదులు
To,
1. గండె జగదీశ్వరయ్య, S/o. Late శేఖరయ్య, వయస్సు: 83 సం॥, ఇంటి నెం. 11-1-5915, శివాజినగర్, సిద్దిపేట గ్రా॥, మం॥, జిల్లా.
2. ముక్క మణెమ్మ, W/o. లింగామూర్తి, వయస్సు: 53 సం॥, నివాసం: ఇంటి నెం. 7-1-23, మంకమ్మతోట, గ్రా॥, మం॥, జిల్లా: కరీంనగర్.
పై నంబర్ దావాలో మీరు ప్రతివాది అయి ఉన్నారు. పై కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు జారీ చేసినను అమలు జరుగనందున పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ పత్రికా ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా తేది: 30-08-2017 రోజున వాయిదా కలదు. కావున పై కోర్టు నందు మీరు కానీ, మీ తరపు న్యాయవాది గాని ఉదయం గం॥ 10.30 నిమిషములకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో అట్టి కేసు పరోక్షంలో తీర్మాణించబడును.
తేది: 13-08-17
సం/-, **కేసరి శేషయ్య,** న్యాయవాది
హుజూరాబాద్. సెల్: 93917 20006

PUBLIC NOTICE
Know every one by this notice that my client namely Md.Azhar Ullah Khan, S/o. Md.Basith Khan, Age: 32 Years, R/o. H.No. 7-4-394, Kashmirgadda locality of Karimnagar have entered into an agreement to purchase an open plot in Sy. No. 988 admeasuring 215 Sq. Yds. bearing Item No. 1 in Schedule-B situated at Godamgadda, Karimnagar from the agreement holder namely Aqueel Ahmed, S/o. Md.Ghouse, Age: 39 Years, R/o. Kashmirgadda locality of Karimnagar bounded by:
East: Property of Legal heirs of Kooduri Kanakaiah, West: House No. 9-3-133, North: 30 feet wide road, South: Property of Legal heirs of Kooduri Kanakaiah.
That the said under agreement property is owned and possessed by the legal heirs of Late Sri Kooduri Chandraiah and to which property Sri Aqueel Ahmed is an agreement holder.
That my client have paid an Earnest amount towards the said under agreement property to the agreement holder and intends to register it soon.
That any one having any objections/claims/charges/encumbrance/ liabilities whatsoever towards the above said under agreement property shall contact the undersigned along with the original documents of such claims within (7) days from the date of publication of this notice, otherwise, my client shall proceed with registration formalities and later on no claims shall be entertained.
Date: 14-08-2017
Sd/-, (M.A. RAUF)
Advocate
Kashmeergadda, KARIMNAGAR
Cell: 99898 07980

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT





ఉట్టి కొడుతున్న యువత; ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గంగుల; పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గంగుల

సుందర నగరంగా కరీంనగర్

తెలంగాణచౌక్, న్యూస్‌టుడే: కరీంనగర్‌ను సుందర నగరంగా తీర్చిదిద్దుతానని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం ఉజ్వలపార్కు సమీపంలోని గోకుల్‌ట్రస్ట్‌భవన్‌లో అధ్యక్షుడు కాల్వ నర్సయ్యయాదవ్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొనడంతో పాటు, ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత పాలకులు నగరాన్ని భ్రష్టుపట్టించారని, అంతర్గత మురుగు కాల్వల నిర్మాణాల పేరుతో ఎక్కడ చూసినా రోడ్లను ధ్వంసం చేశారని పేర్కొన్నారు. నగరాభివృద్ధిపై సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని, నగర ఆధునికీకరణ కోసం రూ.106 కోట్లు కేటాయించారని అన్నారు. ఇప్పటికే 70 శాతం వరకు ప్రధాన రహదారుల పనులు పూర్తయ్యాయని, మిగిలిన వాటిని యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. వీటితో పాటు అంతర్గత రహదారులు, మురుగు కాల్వల పనులను త్వరలోనే చేపడుతామన్నారు. ఆరు నెలల్లో పనులు పూర్తి చేసి, అందమైన నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. పది కుల సంఘాల భవనాలు, వసతి గృహాలకు రూ.25 లక్షల చొప్పున ప్రభుత్వం రూ.2.50 కోట్లు కేటాయించిందని, త్వరలోనే అన్ని కుల సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు తెలుసుకుంటానని చెప్పారు. ట్రస్ట్ అధ్యక్షుడు కాల్వ నర్సయ్యయాదవ్ మాట్లాడుతూ.. సంఘ భవనాలకు ప్రభుత్వం నిధులు కేటాయించడం అభినందనీయమని పేర్కొంటూ, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు దుంద్రు రాజయ్యయాదవ్, బుచ్చన్నయాదవ్, తదితరులు పాల్గొన్నారు.



ఉట్టి కొట్టేందుకు యత్నిస్తున్న యువకులు

ఉత్సాహంగా ఉట్లు కొట్టిన యువకులు

కరీంనగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే : శ్రీకృష్ణాష్టమి పురస్కరించుకొని సోమవారం రాత్రి రాంనగర్ శ్రీరమా సత్యనారాయణ స్వామి ఆలయం ఎదుట యువకులు ఉత్సాహంగా ఉట్లు కొట్టారు. స్థానిక కార్పొరేటర్ చల్లా స్వరూపరాణి హరిశంకర్ ఆధ్వర్యంలో యువకులు పోటీపడి ఉట్టి కొట్టారు. కేరింతలు, హోరింతల నడుమ ఈ కార్యక్రమం జరిగింది. ఓం నమో భగవతి వాసుదేవాయ అంటూ శ్రీకృష్ణున్ని స్మరిస్తూ ఉత్సవాలు నిర్వహించారు.

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింటు శ్రీ కరియాద మల్లారెడ్డి, తండ్రి: హన్మంతరెడ్డి, గ్రా: గోపాల్‌రావుపేట, మం: రామడుగు, జిల్లా: కరీంనగర్ గారు 1) శ్రీమల్ల మల్లేశం, తండ్రి: మల్లయ్య మరియు 2) శ్రీమల్ల లక్ష్మి, భర్త: మల్లేశం, ఇద్దరి నివాసం: గ్రా॥ వెంకటాయపల్లి, మం: గంగాధర, ప్రస్తుత నివాసం: డోర్ నెం. 1431, న్యూకర్నేరి, పద్మనగర్, భీమండి, జిల్లా థానె, మహారాష్ట్ర గారల వద్ద కరీంనగర్ మండలం సీతారాంపూర్ గ్రామంలో సర్వే నెం. 22/బి లో ప్లాటు నెం. 3/ఎ, 3/బి 4 & 5లో మొత్తం విస్తీర్ణం: 3376 చ॥గ॥లు ఖాళీ ప్లాట్‌ను తేది: 11-08-2017 న కొనుగోలు చేయుటకు విక్రయ ఒప్పందం వ్రాసుకొని కొంత డబ్బు బయానాగా చెల్లించియున్నారు. దీనికి హద్దులు: తూర్పు: ఎడ్ల నర్సయ్య గారి ప్లాట్, పడమర: సీతారాంపూర్ రోడ్డు, ఉత్తరం: పెద్ది రామలక్ష్మి గారి ప్లాట్, దక్షిణం: నర్సయ్య గారి ప్లాటు. లోగడ పైవారు ఇట్టి ఆస్తిని అనగా శ్రీమల్ల మల్లేశం గారు రి.ద.నెం. 14157/2005 ద్వారా విస్తీర్ణం: 605 చ॥గ॥లను, శ్రీమల్ల నర్సయ్య గారి వద్ద, రి.ద.నెం. 4121/1984 ద్వారా విస్తీర్ణం: 1098 చ॥గ॥లను, రాగి భద్రయ్య గారి వద్ద రి.ద.నెం. 7129/2002 ద్వారా విస్తీర్ణం: 699 చ॥గ॥లను, గాలపల్లి లక్ష్మీనారాయణ గారి వద్ద మరియు శ్రీమల్ల లక్ష్మీ గారు రి.ద.నెం. 4093/1984 ద్వారా రాగి భద్రయ్య గారి వద్ద విస్తీర్ణం: 974 చ॥గ॥లు మొత్తం విస్తీర్ణం: 3376 చ॥గ॥లను కొనుగోలు చేసి వుండిరి.
కావున పై మొత్తం ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు లేదా అభ్యంతరములు ఉన్న యెడల సంబంధిత ఒరిజినల్ ఆధారములతో (15) రోజులలోగా ఈ క్రింది అడ్రస్‌లో సంప్రదించగలరు. గడువు తరువాత నా క్లయింటు మిగతా డబ్బు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోగలరు. తర్వాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
తేది: 14-08-2017
సం/-, **కె.గోపాల్‌రెడ్డి,** న్యాయవాది
కరీంనగర్. సెల్: 98490 59459

సేల్స్‌బాయ్స్/ సేల్స్‌గర్ల్స్ కావలెను
ప్రముఖ కిడ్స్‌వేర్ మరియు టాయ్స్ షాప్ నందు పని చేయుటకు అనుభవం గల సేల్స్‌బాయ్స్/ సేల్స్‌గర్ల్స్ మరియు హెల్పర్స్ వెంటనే కావలెను.
సెల్: 80960 80804

అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు
ప్రముఖ సంస్కృత కవి, పండితులు, మహోపాధ్యాయులు, ఆగమ శాస్త్ర విద్వాంసులు, కవి, వాచస్పతి పురస్కార గ్రహీతలు, స్వర్ణ కంకణ ధారులు అన్నింటినీ మించి కావ్య గాన గాంధర్వులు, మా అభిమాన గురువర్యులు శ్రీ శ్రీభాష్యం విజయ సారథి గారికి "తెలంగాణ ప్రభుత్వ" విశిష్ట సాహిత్య పురస్కారం అందజేస్తున్న సందర్భంగా వారికి అభినందన పూర్వక వందనాలు.

ఇట్లు
శ్రీ విశ్వేశ్వర సంస్కృతాంధ్ర కళాశాల పూర్వ విద్యార్థులు
స్టేషన్‌రోడ్, వరంగల్
ప్రొఫెసర్ కొంక యాదగిరి
మాజీ ఉపకులపతి, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్
డా॥ లగడపాటి సంగయ్య, రిటైర్డ్ తెలుగు శాఖాధిపతి
కె.వి.ఆర్. కాలేజ్, నందిగామ, క్రిష్ణా జిల్లా
తమ్మెర లక్ష్మీ నరసింహారావ్
కరెస్పాండెంట్ మరియు సెక్రటరీ
శారదా హైస్కూల్, తొర్రూర్
రామడుగు షణ్ముఖాచారి,
సెక్రటరీ కరెస్పాండెంట్
రైజింగ్ సన్ హైస్కూల్, కొత్తవాడ, వరంగల్

ఆరు నెలల్లో అంతర్గత రహదారుల పనులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: రానున్న ఆరు నెలల్లో అంతర్గత రహదారుల పనులు పూర్తి చేయడం జరుగుతుందని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం 30వ డివిజన్ పరిధిలోని రూ.20 లక్షలతో చేపట్టే తాగునీటి పైపులైను పనులను నగర మేయర్ రవిందర్‌సింగ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరం విస్తీర్ణం పెరగడం తప్ప ఆ మేర అభివృద్ధి జరగలేదన్నారు. ఏనాడు గత ప్రభుత్వాలు నగరాభివృద్ధిని పట్టించుకోలేదని, గత పాలకులు మున్సిపల్ నిధులతో తప్ప ప్రభుత్వం నుంచి నయా పైసా తీసుకురాలేదని విమర్శించారు. భూగర్భడ్రైనేజీ పేరుతో రోడ్లు ధ్వంసం అయ్యాయని, ఎనిమిదేళ్లుగా నగరవాసులు నరకయాతన అనుభవించారన్నారు. ఏ రహదారి చూసినా గుంతలే ఉన్నాయన్నారు. కరీంనగర్‌కు మొదటిసారి సీఎం రాగా నగరానికి రూ.106 కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. దీంతో ప్రధాన రహదారుల పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. అంతర్గత రహదారులు మిగిలి ఉండగా.. ప్రభుత్వం నుంచి ఏటా రూ.100 కోట్లు మంజూరు చేశారని, ఈ వంద కోట్లతో అంతర్గత రహదారులు బ్రహ్మాండంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. వీటికి టెండర్లు పిలిచి పనులు అప్పగించడం జరిగిందని, దీంతో అంతర్గత ప్రధాన రోడ్లు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు. వెంకటేశ్వర కాలనీ, వాసుదేవకాలనీ, ఎన్‌జీవో కాలనీలో తాగునీటి పైపులైను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. తర్వాత డ్రైయిన్లు, రోడ్లు వేయించడం జరుగుతుందన్నారు. అనంతరం కాలనీలో మొక్కలు నాటారు. వెంకటేశ్వర కాలనీ రోడ్డు నం.1లో ఇళ్ల మధ్యన నిలుస్తున్న నీటిని కాలనీవాసులు ఎమ్మెల్యేకి చూపించారు. ఈ విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరించడం లేదని వాపోయారు. స్పందించిన ఆయన వారం రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ, వేణు, బోనాల శ్రీకాంత్, కాలనీవాసులు పాల్గొన్నారు.




తాగునీటి పైపులైను పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్, పక్కన మేయర్ రవిందర్‌సింగ్



Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

EENADU CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



BUSINESS SERVICES

BUSINESS OFFER

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 99630 02088.

READYMADE & TEXTILES

***భారీ డిస్కౌంట్** ఆఫర్* ముందెప్పుడు లేనివిధంగా సారీస్, రెడీమేడ్స్, మెటీరియల్స్, టాప్స్‌పై హోల్‌సేల్ ధరల కంటే తక్కువ ధరలకే, స్టాక్ క్లియరెన్స్ సేల్, వీకెంట్ ప్రత్యేక ఆఫర్ (Aug 10 - Aug 16) స్టాకు ఉన్నంతవరకే. బ్రాండెడ్ ఇన్నర్‌వేర్ & లెగ్గింగ్‌లపై భారీ తగ్గింపు. సుప్రియ ఫ్యాషన్స్, క్రిస్టియన్ కాలనీ, కరీంనగర్. ✆ 95021 32576.

EDUCATION

TUITIONS

Tuitions: B.Tech, Diploma, Inter, 6th - 10th, Special Coaching for Detained Students. Ranckers Academy, Near Kaman. 73823 28246, 98667 97192.

అన్ని సబ్జెక్టులకు Online Tutions చెప్పబడును. కావల్సినవి, Computer, Internet, వివరాలకై సంప్ర: వర్షిత Institute Bhagathnagar KNR. Cell: 92467 68293.

REAL ESTATE

FLAT FOR SALE

KNR కలెక్టరేట్ రోడ్‌కు పొలాడి ఆనంద నిలయం 3 బెడ్‌రూమ్ Flat, F.No. 401 (ఇందులో 1 రూమ్ కిరాయికి ఇచ్చే అవకాశం కలదు) Flat అమ్మబడును. సెల్: 98666 55016, 98496 60554.

శ్రీ వినాయక నిలయం, KNR మంకమ్మతోటలో కేవలం 15 ప్లాట్లతో కొత్తగా నిర్మించబడిన అపార్ట్‌మెంట్‌లో రడీ టు ఆక్యుపై 3 BHK, 2 BHK, 1 BHK ఫ్లాట్లు అమ్మబడును. లోను సౌకర్యం కలదు. సెల్: 98486 32905.

HOUSE FOR SALE

Uppal HMDA Housing Projects 20 Acres 230 Duplex & INDP Villas Near to Warangal Highway. 80% Bank Loan. ✆ 9700000171/8143697697.

LAND FOR SALE

KNR to జగిత్యాల రోడ్‌లో వెంకటాయిపల్లి స్టేజి వద్ద హైవే రోడ్‌కు 250 మీటర్ల దూరంలో సర్వీస్ రోడ్ ఫేసింగ్ ఆనుకొని 4 ఎకరముల భూమి అమ్మబడును. ఇండస్ట్రీస్‌కు, పౌల్ట్రీలకు, స్కూల్స్, కాలేజీలకు అనుకూలంగా ఉండును. (జగిత్యాల జిల్లా పరిధిలో కలదు). సంప్ర॥ 85002 09936/ 85002 2093.

PLOT FOR SALE

Hyd- యాదగిరిగుట్ట దగ్గర్లో వంగపల్లి నుండి మోటకొండూర్ మండల హెడ్ క్వార్టర్స్ ఆనుకొని DTCP అప్రూవ్డ్ Plots చ॥గ॥ 1899/- స్పాట్ రి॥ వాయిదాల పద్ధతి కలదు. శ్రీనివాస్: 9348012357

కరీంనగర్ విద్యానగర్ యూనివర్సిటీ వద్ద S/F గల 1 గుంట ఓపెన్ ప్లాట్ అమ్మబడును. H.No., Tap, E/మీటర్, బోర్ కలదు. నో బ్రోకర్స్. Cont: 84990 64922.

పెద్దపల్లి జిల్లా భూమ్‌నగర్ క్లాస్ 1 లొకాలిటీలో ఉత్తరం ఫేస్‌తో కల్గిన 527 గ॥ 2 రోడ్లు కల్గిన ప్లాటు అమ్మబడును. సంప్ర॥ 98492 10517.

NTPC క్రిష్ణానగర్‌లో టండన్ ఇంటి వెనుకాల 10గుంటలు, 30ఫీట్ల రోడ్, దక్షిణం ఫెస్ గల Open Plot అమ్మకానికి కలదు. సంప్ర: 98498 47442.

కరీంనగర్‌లోని సవరన్ స్ట్రీట్‌లో విజయ డయాగ్నోస్టిక్ ప్రక్కన సర్వే నెం. 1430లో 332 చ॥గ॥ల ప్లాటు అమ్మబడును.
✆ 88971 29674 98495 43646 95020 46822

AGRICULTURAL LANDS

మామిడితోట అమ్మబడును. జగిత్యాలలోని కొడిమ్యాల మండల్‌లోని నల్లగొండ గ్రామం దగ్గర అన్ని సౌకర్యాలతో కూడిన 500 చెట్లు గల మామిడితోట అమ్మబడును. సంప్ర॥ 07972435840, వాట్సాప్: 09890101339.

TO-LET

KNR మంకమ్మతోటలో JNM స్కూల్ దగ్గర ఇ.నెం. 7-2-221 నందు 1st ఫ్లోర్‌లో 4 రూముల ఫ్యామిలీ పోర్షన్ అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. సంప్ర: సెల్: 90002 88980, 79897 95262.

JOBS

కరీంనగర్‌లోని హాస్పిటల్స్‌కు అర్జెంటుగా స్థానిక సెక్యూరిటీ గార్డులు కావలెను. సివిల్ హాస్పిటల్ వెనుక మ్యాక్స్‌క్యూర్ హాస్పిటల్. జి.రఘురామ్. సంప్ర॥ 96668 77880.

సాగర్ కలర్ ల్యాబ్:- కష్టపడి, క్రమశిక్షణతో అన్ని పనులు చేయగల యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కలవు. & DTP ఆపరేటర్లు కావలెను. సంప్ర. అన్నపూర్ణ కాంప్లెక్స్, కరీంనగర్. ✆ 98492 87560.

HYD 5 స్టార్ హోటల్‌లో పనిచేయుటకు హెల్పర్స్, సర్వీస్ బాయ్స్ కావలెను. జీతం: 6వే- 12వేలు. Age: 18-25 రూం+ మీల్స్ ఫ్రీ. బస్‌పాస్ ఫ్రీ. ✆ 9581678034/ 8639879970

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 9573602911/ 8341826233.

కరీంనగర్‌లోని స్వాగత్ వాటర్ ప్లాంట్‌లో పనిచేయుటకు ఆటో డ్రైవర్స్ & హెల్పర్స్ కావలెను. ఉచిత భోజనం + రూం ఫ్రీ సెల్: 7032522474, 7032524277.

కరీంనగర్ మంకమ్మతోటలోని ప్రముఖ దుకాణంలో ట్యాలీ అకౌంట్స్ అనుభవం కలిగిన వ్యక్తి కావలెను. Cont. 98492 74276, 99497 59161.

కరీంనగర్‌లోని వాటర్ ప్లాంట్ నందు పని చేయుటకు 3 వీల్స్, 4 వీల్స్ (ఆటో & కారు) డ్రైవర్స్ మరియు హెల్పర్స్ కావలెను. సంప్ర: 73967 00949, 90001 21881.

జగిత్యాలలోని రెస్టారెంట్‌లో పనిచేయుటకు అనుభవం గల అకౌంటెంట్ కావలెను. Tally ఉన్నవారికి ప్రాధాన్యత, క్యాషియర్, సూపర్‌వైజర్ కావలెను. ✆: 97030 37007.

Wanted Receptionist, Nursing and House keeping staff for Hospital. Cont: 98490 01227.

మా హాస్పిటల్ నందు పని చేయుటకు ఆయాలు, వార్డ్‌బాయ్స్ కావలెను. Bio-Data తో నేరుగా సంప్రదించండి. సూర్య నర్సింగ్ హోమ్, CVRN రోడ్, కరీంనగర్.

మీ కుమార్ హాస్పిటల్‌లో డ్యూటీ డాక్టర్స్, అనుభవం గల ANM, GNM, రిసెప్షనిస్ట్, వార్డు బాయ్స్ కావలెను. (M/F). Cell: 83330 89895, 0878 2241815.

హుజురాబాద్ వరంగల్ రోడ్ HP పెట్రోల్ బంకులో పనిచేయుటకు 3-హెల్పర్స్, 2-క్యాషియర్స్, నైట్‌వాచ్‌మెన్ కావలెను. బంకు నుండి 20 కి.మీ పరిధిలోపువారు కావలెను. సంప్ర: 94938 85345.

S.K.V.R కంపెనీలో పనిచేయుటకు BSc (కెమిస్ట్రీ), ITI ఆల్‌ట్రేడ్స్, హెల్పర్స్ ప్యాకింగ్ బాయ్స్ సూపర్‌వైజర్స్, లేడి టెలికాలర్స్ కావలెను. జీతం: 10000 To 17000/- PM డైరెక్ట్ ✆ 95536 50060/ 95536 33437

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు కరీంనగర్‌లోని ఆఫీస్‌లో పనిచేయుటకు లేడి రిసెప్షనిస్ట్ కావలెను మంచి వాక్ చాతుర్యం గల వారికి ప్రాధన్యత. Contact: 95336 36369.

ప్రముఖ పక్షపత్రికకు చురుకైన ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్- అర్హత: ఇంటర్ - డిగ్రీ, Age: 20 - 30 సం. లోపు. స్వంత 2 వీలర్. ✆ 98481 13036, 99891 13036.

TV 24x7 న్యూస్ ఛానల్‌లో పనిచేయుటకు న్యూస్ రిపోర్టర్స్ కావలెను. Q: ఇంటర్, డిగ్రీ జీతం: 18,000 ✆ 9703561149, 9676452995.

లైఫ్ స్టయిల్ ఫర్నీచర్స్ శనివారం వీక్లి మార్కెట్ కరీంనగర్‌లో పనిచేయుటకు స్వీపర్స్ (2) (కరీంనగర్ లోకల్ వారికి ప్రాధాన్యత) జీతం: 3500/-. స్వయంగా సంప్రదించండి.

వాటర్ ప్లాంట్‌లో పనిచేయుటకు (రిటైర్డ్ RTC) డ్రైవర్స్ & హెల్పర్స్ కావలెను. రిటైర్డ్ RTC డ్రైవర్లకు ప్రాధాన్యత కరీంనగర్. Contact: 79979 97129.

బృందావన్ చిట్స్ కరీంనగర్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్. గత 10 సం॥రాలుగా విజయవంతంగా నిర్వహించుచున్న మా సంస్థలో కరీంనగర్, జగిత్యాల, రామగుండం బ్రాంచిలలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, ఆఫీస్ అసిస్టెంట్స్/ రికవరీ అసిస్టెంట్ కావలెను. అర్హత: ఏదేని డిగ్రీ, వయస్సు 21 సం॥పైన అర్హత మరియు అనుభవం గలవారికి ఆకర్షణీయమైన వేతనం ఇవ్వబడును. ఈ క్రింది అడ్రస్‌కు మీ ఫోటో మరియు బయోడేటాను పంపించగలరు. బృందావన్ చిట్స్ కరీంనగర్ (ఇండియా) ప్రై॥లి॥ H.No: 7-2-616, పాతలేబర్ అడ్డ దగ్గర, మంకమ్మతోట, కరీంనగర్. ఫోన్: 0878-2269666, 97051 66110.

మా హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం గల D.N.M సిస్టర్లు కావలెను. Bio Dataతో నేరుగా సంప్రదించండి. ఉ॥ 11నుండి మ॥2 గం॥వరకు ADD: K.K.హాస్పిటల్, సివిల్ హాస్పిటల్ రోడ్ కరీంనగర్.

DRIVERS

లైఫ్ స్టయిల్ ఫర్నీచర్స్ శనివారం వీక్లీ మార్కెట్ కరీంనగర్ నందు పని చేయుటకు డ్రైవర్ కం వర్కర్ బ్యాడ్జి లైసెన్స్ తప్పనిసరి. జీతం 7500/-. ఉచిత వసతి. సెల్: 99498 63130.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.





జూనియర్ కళాశాల మైదానంలో..

20 వేల జాతీయ పతాకాలతో మహార్యాలీ



జూనియర్ కళాశాలలో సందడి

పెద్దపల్లి, న్యూస్‌టుడే: ప్రజల్లో జాతీయభావం పెంపొందింపజేసేందుకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ 20 వేల జాతీయ పతాకాలతో చేపట్టిన మహార్యాలీకి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సోమవారం పట్టణంలోని జూనియర్‌కళాశాల మైదానంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి పాలనాధికారి ప్రభాకర్‌రెడ్డి, రామగుండం పోలీస్‌కమిషనర్ విక్రమ్‌జీత్ దుగ్గల్, పెద్దపల్లి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిలు జెండా ఊపి మహార్యాలీని ప్రారంభించారు. అంతకుముందు ఇన్‌ఛార్జి పాలనాధికారి మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో జాతీయ పతకాన్ని మన తెలుగువాడు పింగళి వెంకన్న రూపకల్పన చేశారన్నారు. ఇదే పతాకంతో ప్రపంచ రికార్డును నమోదు చేసేందుకు జిల్లా పోలీసుశాఖ చేపట్టిన మహార్యాలీ అభినందనీయమన్నారు. ఎందరో త్యాగధనుల పోరాటంతో స్వాతంత్ర్యం లభించిందన్నారు. విద్యార్థి, యువతల్లో జాతీయభావాన్ని పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని చెప్పారు. పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం, అమర్‌నగర్, మజీద్, జెండా, కమాన్ కూడళ్లల మీదుగా 3.2 కిలోమీటర్ల దూరం విద్యార్థులు, యువజనులు, మహిళా సంఘాల సభ్యులు, జిల్లాలోని సాంస్కృతిక బృందాల కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

20 వేల మంది జాతీయ పతాకాలు చేతబూని నిర్వహించిన ఈ మహార్యాలీని 'ఇంటర్‌నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్' నిర్వాహకులు నమోదు చేసినట్లు సంస్థ సమన్వయకర్త జ్యోతి తెలిపారు. ర్యాలీ ముగిసిన అనంతరం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ దుగ్గల్‌కు సంస్థ ప్రతినిథులు షీల్డుతోపాటు మోడల్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎస్సై జగదీష్‌ను దుగ్గల్ అభినందించారు.

☛ 3.2 కిలోమీటర్ల పొడవైన పట్టణంలోని రింగ్‌రోడ్డులో దారిపొడవున పట్టణవాసులు మహార్యాలీకి స్వాగతం పలికారు. కూడళ్లలో కళా బృందాలు నిర్వహించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మర్వాడీ సంఘం రూపొందించిన 320 మీటర్ల పొడవైన జాతీయ పతకం ర్యాలీలో ప్రధాన ఆకర్షణగా మారింది. పెద్దపల్లితోపాటు జిల్లాలోని సుల్తానాబాద్, కమాన్‌పూర్, మంథని ప్రాంతాలకు చెందిన విద్యాసంస్థల విద్యార్థులతోపాటు పెద్దపల్లి, మంచిర్యాల డీసీపీలు విజయేందర్‌రెడ్డి, జాన్‌వెస్లీ, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్‌రావు, నగర పంచాయితీ ఛైర్మన్, ఏసీపీలు సింధుశర్మ, అపూర్వరావు, సీఐ మహేష్, ఎస్సై జగదీష్‌తో వివిధ సంఘాలు ప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



బెలున్‌లను ఎగురవేస్తున్న దృశ్యం



మహిళల కోలాటం

హాజరైన విద్యార్థులు



నకిలీ మావోయిస్టు అరెస్టు..!

గతంలో 6కేసుల్లో జైలు శిక్ష

హుజూరాబాద్, న్యూస్‌టుడే: హుజూరాబాద్ ఏసీపీ మూల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం నకిలీ మావోయిస్టును అరెస్టు చేశారు. ఏసీపీ, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 4, 5, 6న మూడురోజులపాటు హుజూరాబాద్ ఆర్‌అండ్‌బీ శాఖ డీఈఈ పూట్ల క్రిష్ణారెడ్డిని సీపీఐ(ఎంఎల్) మావోయిస్టు పార్టీకి చెందిన ప్రసాదన్న పేరిట పార్టీ చందా కోసం బెదిరింపులకు పాల్పడినట్లు తెలిపారు. సదరు డీఈఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. కాగా సోమవారం సాయంత్రం ప్రసాదన్న అలియాస్ కందుకూరి సాంబయ్య హుజూరాబాద్ బస్టాండ్‌కు చేరుకొని ఫోన్లో తనకు చందా డబ్బులు కావాలని బెదిరించాడు. బస్టాండ్‌లో ఉన్నాడనే సమాచారంతో పోలీసులు అరెస్టు చేసినట్లు వివరించారు. అధికారులను టార్గెట్ చేసి తక్కువ మొత్తంలో నగదు వసూలు చేయడం పనిగా పెట్టుకొన్నాడు. 2003లో హన్మకొండ పోలీసు స్టేషన్‌లో ఒక కేసు, 2004లో సుబేదారి పీఎస్‌లో 2కేసులు, 2007లో మట్టెవాడలో ఒక కేసు, 2008లో ఎల్కతుర్తిలో ఒక కేసు, 2010లో జమ్మికుంట తహసీల్దార్‌ను బెదిరించిన కేసులో జైలుకు వెళ్లి వచ్చినట్లు తెలిపారు. ఆ తర్వాత కొంతకాలం పంచాయతీలు చేసుకుంటూ గడిపినట్లు పేర్కొన్నారు. ఇటీవల గత మూడు నెలలుగా పలువురు అధికారులకు ఫోన్లు చేసి ఆర్‌అండ్‌బీ ఈఈ (మహబూబాబాద్) నుంచి రూ.10 వేలు, ఆర్‌అండ్‌బీ డీఈ (పెద్దపల్లి జిల్లా) నుంచి రూ.5వేలు, ఆర్‌అండ్‌బీ డీఈ (సంగారెడ్డి) నుంచి రూ.వెయ్యి, ఆర్‌అండ్‌బీ ఏఈ (జనగాం) నుంచి రూ.5వేలు, ఆర్‌అండ్‌బీ ఏఈ భూపాల్‌పల్లి(ఆచార్య జయశంకర్ జిల్లా) రూ.4వేలు, గత నెలలో డీఈ ఆర్‌డబ్ల్యూఎస్ (నర్సంపేట) నుంచి రూ.5వేలు, అలాగే గత నెల 25న డీఈ ఎస్సారెస్పీ (రామగుండం) నుంచి రూ.6వేలు వసూలు చేశాడని వారు పేర్కొన్నారు. వారు ఫిర్యాదు చేయకపోవడంతో కేసులు నమోదు కాలేదని పోలీసులు వెల్లడించారు. వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేట సిద్ధార్థనగర్‌కు చెందినవాడు కాగా ప్రస్తుతం హన్మకొండలోని ఎన్జీవో కాలనీ ఫేజ్-2 సమీపంలో నివసిస్తున్నట్లు తెలిపారు. సుమారు 30మంది అధికారుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు పోలీసులు తెలిపారు. కాగా ఇతనిపై ఐపీసీ 385 సెక్షన్ కింద కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు పేర్కొన్నారు. ఏసీపీతో పాటు పట్టణ సీఐ వి.వి.రమణమూర్తి, ఎస్సైలు లింగారెడ్డి, మురళీ, హెడ్‌కానిస్టేబుల్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



అరెస్టు చూపుతున్న ఏసీపీ రవీందర్‌రెడ్డి

బస్సు కింద పడి చిన్నారి మృతి

పెద్దపల్లిపట్టణం, న్యూస్‌టుడే: పెద్దపల్లిలో ప్రమాదవశాత్తు ఒక ప్రైవేటు పాఠశాల బస్సు కింద పడి మాచర్ల వింధ్యాహాసిని (5) అనే విద్యార్థిని మృత్యువాత పడింది. మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. శాంతినగర్‌లో నివాసముండే మాచర్ల ధర్మేందర్, అనితల కుమార్తె వింధ్యాహాసిని ఓ ప్రైవేటు పాఠశాలలో ఎల్‌కేజీ చదువుతోంది. సోమవారం పాఠశాలకు వెళ్లి తిరిగి అదే పాఠశాల బస్సులో ఇంటికి వచ్చే క్రమంలో ప్రమాదవశాత్తు బస్సు కింద పడింది. బస్సు టైరు విద్యార్థినిపై ఎక్కడంతో గాయాలయ్యాయి. అనంతరం విద్యార్థినిని పెద్దపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో కరీంనగర్‌పై తరలించే క్రమంలో మృతి చెందినట్లు తెలిపారు. విద్యార్థిని బస్సు కింద పడిన సమయంలో ఎవరూ సరిగ్గా చూడలేదన్నారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే విద్యార్థిని బస్సు కింద పడి మృతిచెందినట్లు బంధువులు ఆరోపించారు. ఈ విషయమై కేసు మాత్రం ఇంకా నమోదు కాలేదని పోలీసులు వెల్లడించారు.


మృతిచెందిన వింధ్యాహాసిని

హుక్కా తాగుతున్న అయిదుగురు విద్యార్థుల అరెస్టు

యువకుల్లో అటవీశాఖ అధికారి కుమారుడు

జగిత్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: జగిత్యాల పట్టణంలో హుక్కా వినియోగిస్తున్న అయిదుగురు యువకులను జగిత్యాల జిల్లా ఎస్పీ అనంతశర్మ సోమవారం రాత్రి పట్టుకున్నారు. జగిత్యాల అరవింద్‌నగర్‌లో ఓ ఇంట్లో హుక్కా వినియోగిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎస్పీ అనంతశర్మ, పట్టణ సీఐ ప్రకాశ్ ఇంట్లో తనిఖీ చేసి పట్టుకున్నారు. వారిని వైద్యపరీక్షల నిమిత్తం జగిత్యాల ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. పరీక్షల అనంతరం అయిదుగురు యువకులపై కేసు నమోదు చేస్తామని ఎస్పీ అనంతశర్మ తెలిపారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో ఓ అటవీశాఖ అధికారి కొడుకు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. పట్టుబడిన వారు బీటెక్, డిగ్రీ చదువుతున్నారని, మత్తు పదార్థాలకు కొంతకాలంగా బానిసలైనట్లు పోలీసులు విచారణలో తేలింది.

కళాశాల క్రీడా పోటీల షెడ్యూల్ విడుదల

కరీంనగర్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే : కళాశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో 2017-18 సంవత్సరంలో నిర్వహించనున్న జిల్లాస్థాయి క్రీడా పోటీల షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు కరీంనగర్, రాజన్న సిరిసిల్ల ఎస్.జి.ఎఫ్. అండర్-19 కార్యనిర్వాహక కార్యదర్శి ఇ.నాగేశ్వర్‌రావు ఒక ప్రకటన విడుదల చేశారు. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు వేరువేరుగా కరీంనగర్ అంబేడ్కర్ స్టేడియంలోనే ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 42 అంశాల్లో పోటీలు జరుగుతాయన్నారు. ఈనెల 21న సైన్స్ వింగ్ కళాశాలలో చదరంగం, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్, షటిల్ బ్యాడ్మింటన్.. అంబేడ్కర్ స్టేడియంలో 22న ఈత, సైక్లింగ్, రోల్‌స్కేటింగ్, సెపక్‌తక్రా, 23న కబడ్డీ, నెట్‌బాల్, 24న ఖో-ఖో, ఫుట్‌బాల్, ఫెన్సింగ్, 26న అథ్లెటిక్స్, హాకీ, టగ్ ఆఫ్ వార్, 28న వాలీబాల్, టెన్నికాయిట్, హ్యాండ్‌బాల్, 29న సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్, బాస్కెట్‌బాల్, త్రోబాల్, బాల్ బ్యాడ్మింటన్, 30న టెన్నిస్, క్రికెట్, కరాటే, రోప్ స్కేటింగ్, తాంగ్‌తా, 31న వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, రెజ్లింగ్, రైఫిల్ షూటింగ్, ఆర్చరీ, తైక్వాండ్, కిక్ బాక్సింగ్, సెప్టెంబర్ 1న బాక్సింగ్, జూడో, మార్షల్ ఆర్ట్స్, యోగా, స్పీడ్‌బాల్ పోటీలు 21న మినహా మిగతా పోటీలన్నీ అంబేడ్కర్ స్టేడియంలో బాలబాలికలకు వేరువేరుగా జరుగుతాయని చెప్పారు.

అత్త మరణం తట్టుకోలేక అల్లుడి మృతి

జమ్మికుంట, న్యూస్‌టుడే: అనారోగ్యంతో అత్త మృతి చెందిన కొద్ది గంటల్లోనే అల్లుడు మృతి చెందిన ఘటన జమ్మికుంటలో ఆదివారం చోటు చేసుకుంది. మృతుల కుటుంబీకుల కథనం ప్రకారం.. జమ్మికుంట వర్తక సంఘం భవనం సమీపంలో నివాసం ఉంటున్న బీపాషా (70)అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. అత్త మృతి సమాచారంతో జమ్మికుంటలోనే నివసిస్తున్న అల్లుడు అబ్దుల్ మొజీద్ (విశ్రాంత ఉద్యోగి) అత్తింటికి వచ్చి ఆ కుటుంబసభ్యులను ఓదార్చాడు. ఈ క్రమంలో రాత్రి ఆకస్మికంగా కుప్పకూలిపోయాడు. దీంతో ఆయనను స్థానిక ప్రైవేట్ ఆసుప్రత్రికి తీసుకెళ్లారు. గుండెపోటు వచ్చిందని, వరంగల్ ఆసుపత్రికి తీసుకెళ్లాలని వారు సూచించారు. వరంగల్ తీసుకెళ్తుండగానే మార్గంమధ్యలోనే మృతి చెందాడు. కొద్దిగంటల వ్యవధిలోనే వారిద్దరూ మృతి చెందటంతో ఆ కుటుంబాల్లో విషాదం నింపింది. వారికి సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. మృతుల కుటుంబీకులను నగరపంచాయతీ ఛైర్మన్ పోడేటి రామస్వామి, స్థానిక వ్యవసాయ మార్కెట్ పాలక కమిటీ ఛైర్మన్ పి.రమేష్, సహకార సంఘాల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండీ సమీరు, మైనార్టీ నాయకులు పరామర్శించారు.


మృతులు బీపాషా, అబ్దుల్ మొజిద్

ఎన్టీపీసీలో రాష్ట్రస్థాయి క్యారమ్స్ పోటీలు

21 నుంచి నాలుగు రోజులపాటు నిర్వహణ

జ్యోతినగర్, న్యూస్‌టుడే: ఎన్టీపీసీ పీటీఎస్‌లోని జ్యోతిక క్లబ్ ఆవరణలో రాష్ట్రస్థాయి క్యారమ్స్ పోటీలు ఈనెల 21 నుంచి నాలుగు రోజులపాటు నిర్వహించనున్నట్లు క్లబ్ ప్రతినిధులు ఎం.నర్సయ్య, నజీర్‌అహ్మద్, పి.సమ్మిరెడ్డి, సీహెచ్.విష్ణుదేవరావు తెలిపారు. పర్మనెంట్ టౌన్‌షిప్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు వివరాలను వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర క్యారమ్స్ అసోసియేషన్, కరీంనగర్ జిల్లా క్యారమ్స్ అసోసియేషన్, ఎన్టీపీసీ యాజమాన్యంచే క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో పోటీలను చేపట్టనున్నట్లు తెలిపారు. నాకౌట్ పద్ధతిలో జరిగే పోటీలకు ప్రపంచ క్రీడాకారుడు శ్రీనివాస్ ప్రత్యేక ఆహ్వానితుడిగా రానున్నట్లు పేర్కొన్నారు. పురుషుల సింగిల్స్, డబుల్స్, మహిళ సింగిల్స్, వెటరన్ విభాగాల్లో పోటీలు ఏర్పాటు చేశామని, ఇందులో పాల్గొనాలనుకునే క్రీడాకారులు ఈనెల 19 లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. 19న సాయంత్రం క్రీడాకారుల పోటీ వివరాలను డ్రా తీయనున్నట్లు చెప్పారు. నామమాత్రపు ఫీజు ఉంటుందని, ఉచిత భోజన, వసతి సౌకర్యం ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు క్లబ్ కార్యదర్శి ఎం.నర్సయ్యను లేదా, వైఎంసీఏ కార్యనిర్వాహక కార్యదర్శి శోభన్‌రాజ్ 9440307023 చరవాణిలో సంప్రదించాలని సూచించారు.

తమ్ముడిని గొడ్డలితో నరికి హత్య

జమ్మికుంట, న్యూస్‌టుడే: మద్యం మత్తులో తండ్రి, సోదరుడిపై దాడి చేసిన ఘటనలో జమ్మికుంట నగర పంచాయతీ పరిధిలోని హన్మండ్లపల్లికి చెందిన మాశెట్టి మధు (21) ఆదివారం రాత్రి హత్యకు గురయ్యాడు. మృతుడి తండ్రి భిక్షపతి, స్థానిక సీఐ పి.ప్రశాంత్‌రెడ్డిల కథనం ప్రకారం.. హన్మండ్లపల్లికి చెందిన భిక్షపతి హమాలీ కార్మికుడు. ఇతనికి ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. పెద్ద కుమారుడు సంజీవ్ హమాలీగా పనిచేస్తున్నాడు. చిన్న కుమారుడు మధు పదో తరగతి వరకు చదివి మద్యానికి బానిసగా మారాడు. నిత్యం తండ్రిని, సోదరుడ్ని డబ్బుల కోసం వేదించేవాడు. ప్రతిరోజు డబ్బులు అడగటమే గొడవకు దారి తీసింది. ఆదివారం రాత్రి సైతం డబ్బులు అడగడంతో ఇవ్వమని వారు స్పష్టం చేశారు. దీంతో మధు తండ్రి, సోదరుడు సంజీవ్‌పై గొడ్డలితో దాడికి దిగాడు. ఈ దాడిలో సంజీవ్ గొడ్డలి లాక్కొని మధు తలపై బాదడంతో అక్కడ్కిక్కడే మృతి చెందాడు. మద్యానికి బానిసై చిన్న కుమారుడు ఏ పని చేయకుండా డబ్బులు డిమాండు చేసేవాడని తండ్రి భిక్షపతి తెలిపారు. ఏడాదిన్నర కిందట భిక్షపతి భార్య అనారోగ్యంతో మృతి చెందింది. తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు.


హత్యకు గురైన మధు

తాట్లవాయి సర్పంచిపై కేసు నమోదు

రాయికల్, న్యూస్‌టుడే: మండలంలోని తాట్లవాయి గ్రామంలో బాలికపై అత్యాచార ఘటనలో గ్రామ సర్పంచి కొసరి మహేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శివకృష్ణ సోమవారం తెలిపారు. బాధితురాలి తల్లితో సర్పంచి దురుసుగా మాట్లాడంతో పాటు కేసు పెట్టొద్దని రూ.2వేలు డబ్బులు ఇచ్చి ఆసుపత్రికి వెళ్లమని బెదిరించడాని బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సర్పంచిపై కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' సర్పంచి మహేష్‌ను వివరణ కోరగా తాను ఎవరిని బెదిరించలేదని తన వద్దకు వచ్చిన బాధితులతో బాలికను తొలుత ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించాలని అనంతరం ఠాణాలో ఫిర్యాదు చేయమని మాత్రమే సూచించానన్నారు.

పోలీసుల అదుపులో నిందితుడు?

బాలికపై అత్యాచారం చేసిన సంఘటనలో నిందితుడు నందగిరి గోపాల్‌ను పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. పాఠశాలకు వెళ్లి వస్తున్న బాలికకు మాయ మాటలు చెప్పి ద్విచక్రవాహనంపై తీసుకెళ్లి అత్యాచారం చేసినందుకు ఇప్పటికే పోలీసులు నిర్భయ చట్టం కింద కేసు నమోదు చేసిన విషయం విధితమే. కాగా పోలీసులు సోమవారం బాలికను ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి పంపారు. ఈ సంఘటనపై పోలీసులు పూర్తి విచారణ చేసి నిందితున్ని త్వరలోనే రిమాండ్‌కు తరలించనున్నారు.

చేనేత అద్దకం కార్మికుడి మృతి

కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే : అప్పుల బాధతో మద్యానికి బానిసైన చేనేత అద్దకం కార్మికుడు ఆదివారం మృతి చెందాడు. మూడో ఠాణా సీఐ విజయ్‌కుమార్ వివరాల ప్రకారం.. కరీంనగర్‌లోని హౌసింగ్‌బోర్డుకు చెందిన కొండమీది వెంకటేశం(56) చేనేత అద్దకం పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. చేనేతకు గిరాకీ తగ్గడం, ఏడాది కిందట కూతురు వివాహం చేయడంతో అప్పులయ్యాయి. అప్పుల బాధతో తాగుడుకు బానిసయ్యాడు. ఆదివారం ఉదయం నుంచి మద్యం తాగి సాయంత్రం ఇంటికి వచ్చాడు. ఇంటి వద్ద వాంతులు చేసుకోవడంతో ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు. మృతుడి కుమారుడు అనిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

హక్కుల సాధనే ధ్యేయంగా పాదయాత్ర

ఓదెల, న్యూస్‌టుడే: అనాదిగా వెట్టిచాకిరి చేస్తున్న చాకలి సామాజికవర్గీయులు నేటికి సాంఘికంగా, ఆర్థికంగా ఎంతో వెనకబడి ఉన్నారని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ కొత్తకొండ్ల శ్రీలక్ష్మి పేర్కొన్నారు. తమను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ శ్రీలక్ష్మి చేపట్టిన పాదయాత్ర ఓదెల మండలానికి చేరిన సందర్భంగా సమావేశంలో ఆమె మాట్లాడారు. రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కులను కల్పించడంలో పాలకులు వివక్షను ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. దేశంలోని 18 రాష్ట్రాల్లో, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఉన్న తమను ఎస్సీ జాబితాలో చేరిస్తే మిగతా రాష్ట్రాలు మాత్రం బీసీ జాబితాలో చేర్చి తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. దీంతో విద్యార్థులు విద్యా, ఉద్యోగ రంగాల్లో వెనుకబాటుకు గురవుతున్నారని, ఉన్నత చదువులు చదివినా నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన బోధన రుసుం చెల్లించకుండా ఉన్నత విద్యకు దూరం చేస్తుందని విమర్శించారు. వచ్చే వర్షాకాల సమావేశాల్లో ఎస్సీ జాబితాలో చేరుస్తూ తీర్మానం చేయాలన్నారు. కనగర్తిలో స్థానిక లక్ష్మికి ఘనస్వాగతం పలికి సన్మానించారు. వెలిచాల శ్రీనివాస్, వెంకటప్పయ్య, రాయల శ్రీనివాస్, సారయ్య, రాదండి రాజయ్య, శంకరయ్య, చిన్నరవి, సతీష్, శ్రీనివాస్, సదయ్య పాల్గొన్నారు.


కనగర్తికి పాదయాత్రగా వచ్చిన లక్ష్మికి స్వాగతం పలికి సన్మానిస్తున్న దృశ్యం

కేవీపీఎస్ జాతీయ సదస్సు 27 నుంచి

భగత్‌నగర్ : కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి (కేవీపీఎస్) జాతీయ సదస్సు ఈనెల 27, 28న కరీంనగర్‌లో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్ అన్నారు. సోమవారం కరీంనగర్‌లో సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేవీపీఎస్ అనుబంధ జాతీయ సంఘం దళిత రేషన్ ముక్తి మంచ్ సమావేశాలు జరుగుతున్నాయన్నారు. 27న జరిగే సమావేశంలో రాజ్యాంగం-సామాజిక న్యాయం సవాళ్లు అనే అంశంపై వక్తలు మాట్లాడుతారని, ముఖ్య అతిథులుగా యూజీసీ ఛైర్మన్ ఆచార్య సుఖ్‌దేవ్‌థోరాట్, ఖరగ్‌పూర్ ఐఐటీ ఆచార్య ఆనంద్‌బెల్ పాల్గొని సందేశం ఇస్తారని వివరించారు. కార్యక్రమంలో చిరంజన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

70 ఏళ్లు.. ఇంకా సవాళ్లు!

న్యూస్‌టుడే, కరీంనగర్(రాంపూర్)

సమరయోధుల పోరాటం.. అమరవీరుల త్యాగ ఫలంతో బ్రిటిష్ పాలకులపై తిరుగులేని విజయం మన స్వాతంత్ర్య దినోత్సవం. భరతమాత దాస్య శృంఖలాలను తెంచుకొని.. ఈ నేలపై స్వేచ్ఛా వాయువులు ప్రసరించిన మహోన్నత ఘట్టం.. నాటి నుంచి నేటి వరకు యావత్తు ప్రజానీకం ప్రజాస్వామ్య పాలనతో అభివృద్ధి వైపు పయనిస్తున్నారు.. వ్యవసాయ, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎన్నో మైలురాళ్లు అందుకున్నాం.. అయినా ఏమూలనో లోపించిన పారదర్శకత, పాలకుల బాధ్యతా రాహిత్యాలతో 70 ఏళ్ల స్వాతంత్ర్య దేశంలో ఇంకా పలు రకాల సమస్యలు పీడిస్తూనే ఉన్నాయి. 'ఈసురోమని మనుషులుంటే దేశమే గతి బాగుపడునోయ్' అని గురజాడ చెప్పినట్లుగా తమకెందుకులే అనుకుంటున్న నేటితరంతో సమాజంలో మూఢనమ్మకాలు, నిరుద్యోగం, నిరక్షరాస్యత, బాలికలపై వివక్ష వంటివి నెలకొని ఉంటున్నాయి. మంగళవారం 71వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 'న్యూస్‌టుడే' కథనం..



అక్షరాస్యత, సంక్షేమం, ఉద్యోగ కల్పనలో వెనుకబాటే..

మూఢనమ్మకాలు, మానవీయ విలువలపై కొరవడిన చైతన్యం

నేడు స్వాతంత్ర్య దినోత్సవం

అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలి..

ఆధునిక ప్రపంచంలోనూ మూఢనమ్మకాలు

శాస్త్ర, సాంకేతిక రంగాలు, ఆధునికతలో శరవేగంగా దూసుకుపోతున్నా జిల్లాలో మూఢ నమ్మకాల ప్రభావం పోవడం లేదు. మంత్రాలు, క్షుద్రపూజలను జిల్లాలోని గ్రామీణ ప్రజలు పలువురు నమ్ముతున్నారు. వాటితో లేనిపోని అనర్థాలను కొనితెచ్చుకోవడమే కాదు ప్రాణాలు గాలిలో కలిసేందుకు పరోక్షంగా కారణాలవుతున్నాయి. గత జులైలో హుజూరాబాద్ మండలం కందుగులలో మంత్రాలు చేస్తున్నారన్న నిందారోపణతో భిక్షాటన చేసే కొమురయ్య దంపతులు, ముగ్గురు కూతుళ్ల ఆత్మహత్యకు పాల్పడటం జిల్లాలో కలిచివేసింది. వెలుగులోకి వచ్చిన సంఘటన ఇదే అయినా వెలుగులోకి రాకుండా గ్రామీణ ప్రాంతాల్లో చిచ్చురేపుతున్న ఇలాంటి మూఢ నమ్మకాలు ఎన్నో ఉంటున్నాయి. ఆధునికంగా విద్య, వైద్య సదుపాయాలు, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రగతిని జిల్లా సాధిస్తున్నా ఇలాంటి మూఢ నమ్మకాలు ఫరిడవిల్లడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. రోగాలు వస్తే కూడా ఇలాంటి పూజలకు పాల్పడటం పలువురు చేస్తున్నారంటే అతిశయోక్తి కాదు. మూఢ నమ్మకాలను నియంత్రిస్తూ ప్రజలను ఇలాంటి వాటిపై జాగృతం చేసేలా గ్రామీణ యువతరం, స్వచ్ఛంద సంస్థలు సేవా భావంతో కదిలి పల్లెలను ప్రగతి బాటలో నడిపించేందుకు కంకణం కట్టుకోవాలి.



బాలికలపై వివక్ష ఇంకానా..!

అన్ని రంగాల్లో సమాన అవకాశాలను కల్పించే చట్టాలు, రిజర్వేషన్లు వచ్చినా జిల్లాలో బాలికలపై వివక్ష కొనసాగుతూనే ఉంది. సంతానంలో అమ్మాయిలను ఇష్టపడని కుటుంబాలు జిల్లాలో నేటికీ ఉంటున్నాయంటే అతిశయోక్తి కాదు. కొత్త కరీంనగర్ జిల్లాలో 10,05,711 జనాభా ఉంటే సగటున ప్రతి వెయ్యి మంది పురుషులకు 993 మంది మహిళలు ఉన్నట్లు జనాభా లెక్కలు చెబుతున్నాయి. పెద్దపల్లి జిల్లాలో వారి సంఖ్య 992 నిలుస్తుండగా, మిగిలిన జిల్లాల్లో పురుషుల కంటే మహిళల సంఖ్యే ఎక్కువగా నిలుస్తోంది. బాలికలకు భవిష్యత్తులో వివాహాలు చేయడం, తల్లిదండ్రులకు వారసుడు లేకుండా భవిష్యత్తులో పోషణ కరవవుతుందని నిరాశావాదం పలువురి కుటుంబాల్లో అలముకున్నందున ఈ పరిస్థితి నెలకొంటోంది. దీంతో గర్భంలోనే ఆడశిశువును తొలగించేందుకు భ్రూణ హత్యలు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తరచూ చోటుచేసుకుంటున్నాయి. లింగ నిర్ధారణ పరీక్షలను ప్రభుత్వం నిషేధించినా కొందరి నిర్వాకంతో పుట్టబోయేది ఆడ, మగా అని తెలుసుకుని ఈ దారుణాలకు పాల్పడుతున్నారు. ఇటీవల కరీంనగర్‌లో పోలీసులు పట్టుకున్న లింగ నిర్ధారణ పరీక్షల కేంద్రమే నిదర్శనం. బాలికలు భారం కావద్దని, వివక్షను తొలగించేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెడుతూ అండగా నిలుస్తుండగా, సమాన అవకాశాల్లో బాలికలు దూసుకుపోతున్నారన్న భావన నిరక్షరాస్యుల్లోనే కాదు జిల్లాలోని అక్షరాస్యుల్లోనూ కొరవడుతోంది. స్వాతంత్ర్య భారతావనిలో ఈ పరిస్థితిని రూపుమాపడం అందరూ సామాజిక బాధ్యతగా ఎంచుకుంటే ఉత్తమం. ప్రభుత్వ పథకాలు, సమాన అవకాశాలు వంటి వాటిని ప్రచారం చేస్తూ ఉన్నత చదువులతో పొందే అవకాశాలతో ఆడ, మగ ఎవరైనా ఒక్కటే అన్న భావనను అందరిలో పెంచేందుకు జిల్లా యావత్తు ప్రతినబూనాల్సిన అవసరముంది.







అక్షరాస్యతే అభివృద్ధికి మూలం

విద్యను దాచుకోవడం కన్నా అందరికి పంచితే.. మరింత పెరుగుతుందని.. బాపూజీ చెప్పిన మాటలను నేటి తరం యువత అక్షర సత్యం చేయాలి. అభివృద్ధి పథంలో జిల్లా నిలుస్తుందని చెప్పుకొస్తున్నా సంపూర్ణ అక్షరాస్యతను మాత్రం జిల్లా సాధించడం లేదు. జిల్లా జనాభాలో 1,35,721 మంది నిరక్షరాస్యులున్నట్లు సాక్షర భారత్ లెక్కలు చెబుతున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 37,76,269 జనాభా ఉండగా అక్షరాస్యత శాతం 64.5గా ఉంది. కొత్త కరీంనగర్ జిల్లా జనాభా 10,05,711 ఉండగా అక్షరాస్యత శాతం 69.16 ఉంది. పురుషులు 77.94, మహిళలు 60.38 శాతం ఉన్నారు. అక్షరాస్యతలో జగిత్యాల జిల్లా 60.58, పెద్దపల్లి జిల్లా 65.54, రాజన్న సిరిసిల్ల జిల్లా 62.72 శాతంలో ఉన్నాయి. వీటిల్లో పురుషులతో పోలిస్తే 20 శాతం మేరకు మహిళల అక్షరాస్యత శాతం తక్కువగా ఉంది. కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో 1,42,471 మంది బాలలు చదువుతున్నా దాదాపు వెయ్యి మంది బాలలు బడుల బయటే ఉంటున్నారు. నిరక్షరాస్యతతో సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు నిరక్షరాస్యులకు అందక వారు పేదరికంలో మగ్గాల్సి వస్తోంది. జిల్లా సంపూర్ణ అక్షరాస్యతను సాధించాలంటే ఒక్క ప్రభుత్వమే కాదు అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలి.



సంక్షేమం అందరి సొత్తు కావాలి

పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమంపై ప్రభుత్వాలు శ్రద్ధ చూపుతున్నా జిల్లాలో సంక్షేమ ఫలాలు పలువురి దరి చేరడం లేదు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఇప్పటికి పేదరికంలో మగ్గుతుండగా, కనీస సదుపాయాలు మృగ్యమవుతున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 1207 గ్రామ పంచాయతీల్లో నేటికి అంతర్గత రహదారులు, తాగునీరు, మురుగు నీటి కాలువలు, పారిశుద్ధ్య సేవలు వంటివి అరకొరగానే ఉంటున్నాయి. పేదరికంలో మగ్గుతూ గూడు లేని పేద కుటుంబాలు ఎన్నో.. వర్షాభావ పరిస్థితులతో రైతన్నలు దిగాలు చెందుతున్నారు. స్థానిక సంస్థలకు ప్రభుత్వపరంగా నిధులు లేని కారణంగా ఆర్థిక సంఘం, ఎస్ఎఫ్‌సీల ద్వారా వచ్చే నిధులు గ్రామాల అభివృద్ధికి సరిపోవడం లేదు. ఇటీవల రూ. 44 కోట్ల మేరకు విడుదలైనా సమస్యలు తీరే పరిస్థితి లేదు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వ చేయూత, రెండుపడక గదుల ఇళ్ల నిర్మాణాలు, పింఛన్లు, సంక్షేమ పథకాలు వంటివి కొంత మేరకు మేలు చేస్తున్నాయి. విద్యార్థుల సంక్షేమానికి గురుకుల విద్యాసంస్థలు నెలకొల్పి చదువులకు అండగా నిల్చినా బీసీ, ఎస్సీ విద్యార్థులకు అనుగుణంగా గురుకులాలు, బీసీ, ఎస్టీలకు రుణాల మంజూరు వంటివి లోటుగా ఉన్నాయి. స్వాతంత్ర్య భారతావనికి పట్టుగొమ్మల్లా నిలిచే పల్లెలు, వాటిల్లో ప్రజల సంక్షేమానికి ప్రవేశ పెడుతున్న పథకాలు, కార్యక్రమాలను చైతన్యవంతమైన ప్రజలు, యువతరం, అధికార యంత్రాంగం సామాన్య ప్రజల దరి చేరేలా చేయడంతో పాటు స్వచ్ఛంద కార్యక్రమాల ద్వారా ఈ పరిస్థితిని మెరుగు పర్చే బాధ్యతను తీసుకుంటే పల్లెల్లో అభివృద్ధి ఫరిడవిల్లుతుంది.





మానవత్వం పరిమళించాలి

ఆధునికతను పుణికిపుచ్చుకుంటున్న ప్రస్తుత సమాజంలో మానవత్వం మంటగలుస్తోంది. చిన్న పాటి విషయాలకే బంధాలను మరిచి దారుణాలకు తెగబడటం, నిరాశావాదంతో యువతరం ప్రాణాలను వదిలేస్తున్నారు. లేనిది ఊహించుకుంటున్న యువతరంతో పాటు సమస్యలు చావుతోనే తీరుతాయని మిగిలిన వారు నిత్యం కరీంనగర్ జిల్లాలో ఇద్దరైనా ఆత్మహత్యలకు పాల్పడటం అందరిని కలిచి వేస్తోంది.. బంధాలను మరిచి కన్నవారు తల్లిదండ్రులను, కట్టుకున్న వాడే భార్యను చంపుతున్న సంఘటనలు తరచూ జరుగుతున్నాయి. కొత్త కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో గతేడాది వరకట్న వేధింపులతో 27 మంది మేరకు మహిళలు తనువు చాలించారు. సమస్యలకు ఎదురొడ్డి నిలువాల్సిన యువత నిస్పృహతో ఆత్మహత్యలకు పాల్పడుతూ కన్నవారిని శోకసంద్రంలో నిలుపుతున్నారు. సమాజంలో తరిగిపోతున్న మానవతా విలువలు, సమస్యలకు ఎదురు నిలిచే దృక్పథాన్ని నేటి తరంలో పెంపొందించి ఆపదలో సాటి మనిషి అండగా నిలుస్తామన్న భరోసాను కల్పించే స్పృహ అందరిలో వస్తే ఈ పరిస్థితి ఉండదు.





నిరుద్యోగులు నిరుత్సాహం వీడాలి


ఒక ధ్యేయంతో కృషి చేస్తే నేడు కాకపోయినా రేపయినా విజయం తప్పదన్న.. వివేకానందుని మాటలు జిల్లాలోని యువతరానికి ఆదర్శం కావాలి. ఉన్నత చదువులు చదివినా ఆశించిన కొలువులు దక్కలేదన్న నిరాశా వాదాన్ని వీడీ అందివచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. కొత్త కరీంనగర్ జిల్లాలోని జనాభాలో 45 శాతం జనాభా యువజనులదే.. 4,82,647 మంది యువత ఉంటే వారిలో 40 శాతం ఉద్యోగులు ఉన్నారని లెక్కలు చెబుతున్నాయి. మిగిలిన జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి.. యువశక్తిని ఏదో ఒక రంగంలో వినియోగిస్తేనే అభివృద్ధి పురోగమిస్తుంది. అవకాశాలు రావడం లేదని నిరాశలో జిల్లాలోని యువతరం ఉంటోంది. అయితే ఉద్యోగ, ఉపాధి లేదన్న నిరాశను వదిలి ఆసక్తి ఉన్న రంగంలో అవకాశాలను సృష్టించుకునేలా యువశక్తిని వినియోగించుకోవాలి. ప్రభుత్వాలు కూడ నిరుద్యోగ యువతరం నైపుణ్యాలకు అనుగుణంగా వారు స్థిరపడే అవకాశాలను సుస్థిరం చేయాలి. స్వయం ఉపాధి అవకాశాలను సులభతరం చేయాలి.



ప్రజల కష్టాలు గట్టెక్కలేదు

-రాజలింగయ్య, గొడిశాల, సైదాపూర్ మండలం

స్వాతంత్ర్యం సిద్ధించినా ఇలుటం వచ్చినట్లుంది. ఇలుటం వచ్చిన వ్యక్తిపై పెత్తనం ఎట్లా ఉంటుందో పాలకుల పనితీరు అలా ఉంది. ఇన్నేళ్ల స్వాతంత్ర్యంలో ఇంకా ప్రజలు కష్టాల నుంచి గట్టెక్కలేదు. ప్రజలందరిని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి కార్యక్రమాలు ఉండాలి. పార్టీ వాళ్ల అభివృద్ధి కోసమే పనులు చేపడుతున్నట్లు కనిపిస్తోంది. పాలకుల్లో ఈ విధానం మారాలి. నిస్వార్థంగా పనులు చేయాలి. ఇదే మేం ఆశిస్తున్నాం..



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరు భేష్

-ఎర్రబల్లి రంగారావు, కరీంనగర్

కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టితో ప్రణాళికలు చేస్తున్నారు. రాష్ట్రాల సమన్వయంతో కేంద్రం కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తోంది. అట్టడుగు వర్గాల ప్రజలను అందరితో సమాన స్థాయికి తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కొన్ని పథకాలు హర్షించదగినవే.. మన రాష్ట్రంలో కరెంటు సమస్య పోవడంతో రైతులు, ప్రజలు ఊపిరిపీల్చుకుంటున్నారు.



పాలనపరంగా నైతికత లేదు..


-జువ్వాడి మధుసూదన్‌రావు, కరీంనగర్

అభివృద్ధి అనేది ప్రత్యేకంగా చెప్పుకోవడానికి ఏముంది.. ఇన్నేళ్ల స్వాతంత్ర్యంలో ఎక్కడా ప్రత్యేకత కనిపించటం లేదు. పాలకులు ఎవరు వచ్చినా వారి ప్రభుత్వాలను కాపాడుకోవడానికే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నారు. ఏ కార్యక్రమమైనా సామూహికంగా ప్రజలను ప్రభావితం చేసేలా ఉండాలి. ఒక ప్రాజెక్టు నిర్మిస్తే ఎందరికో మేలు జరుగుతుంది. శాస్త్రీయంగా ఏదైనా కనుగొన్నప్పుడు మొత్తం దేశం మీద ప్రభావం చూపుతుంది. అప్పటి పాలకుల్లో పాలనపరంగా భయం, నైతికత ఉండేది. అది ఇప్పుడు లోపిస్తోంది.

అభివృద్ధి దిశగా సమాజం ముందుకు సాగడం, ప్రభుత్వ పరంగా అందించాల్సిన చేయూత, చేపట్టాల్సిన కార్యక్రమాలు, పౌరులుగా నిర్వహించాల్సిన బాధ్యతలపై జిల్లాలోని యువతరం, వివిధ రంగాలకు చెందిన వంద మందిని 'న్యూస్‌టుడే' సర్వే చేసింది. సర్వేలో తేలిన వివరాలు ఇలా ఉన్నాయి.


అక్షరాస్యతలో ఎందుకు వెనుకబడి ఉంటున్నాం?

1. ప్రజల్లో కొరవడిన చైతన్యం 44
2. చదువుకోవాలన్న ఆసక్తి లేదు 20
3. అక్షరాస్యత కార్యక్రమాల్లో లోపాలు 36




మూఢనమ్మకాలు ఇంకా ఎందుకు వేళ్లూనుకుంటున్నాయి..?

1. అక్షరాస్యత కొరవడి 42
2. ప్రజల్లో చైతన్యం లేక 20
3. అవగాహన కార్యక్రమాలు లేని కారణంగా 38




సమాజంలో బాలికలపై వివక్షకు కారణం..?

1. వరకట్నం, వారసుల కారణం 26
2. అమ్మాయిలంటే చులకన భావం 34
3. అవగాహన రాహిత్యం 40




ప్రజా సంక్షేమం ఆశించిన మేరకు ఉపయుక్తంగా ఉంటుందా?

1. ఇంకా మెరుగుపడాలి 38
2. ఫర్వాలేదు 30
3. సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయికి చేరాలి 32




హత్యలు, ఆత్మహత్యలకు పురిగొల్పుతున్న కారణాలు?

1. రాగద్వేషాలు, పేదరికం 40
2. ఆత్మన్యూనత భావాలు 30
3. నిరాశ, డబ్బులు 30



నిరుద్యోగ సమస్య రూపుమాపాలంటే

1. ఉద్యోగ, ఉపాధి అవకాలు పెంచాలి 45
2. స్వయం ఉపాధి పథకాలు మరిన్ని కావాలి 20
3. ప్రతిభకు పెద్దపీట వేయాలి 35



హార్దిక శుభాకాంక్షలు



శ్రీమాన్ శ్రీ భాష్యం విజయసారథి గారు

సర్వవైదిక సంస్థానం వ్యవస్థాపకులు, శ్రీ యజ్ఞవరాహ క్షేత్రం నిర్మాత, మా గురువు గారైన శ్రీమాన్ శ్రీ భాష్యం విజయసారథి గారు నేడు రాష్ట్ర విశిష్ట సంస్కృతాంధ్ర సాహిత్య పండిత పురస్కారం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌ॥ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారిచే స్వీకరిస్తున్న శుభ సందర్భములో వారికివే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

వుచ్చిడి మోహన్‌రెడ్డి - భాగ్యలక్ష్మి
Ex. MLA

బొమ్మ వెంకటేశ్వర్లు - కమల
Ex. MLA

మాదాడి కృష్ణారెడ్డి - సులోచన
Advocate

వాల రవీందర్‌రావు - లావణ్య
ఊర్వశి ఆటోమోబైల్స్, KNR

కసిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి - రాణి
సివిల్ ఇంజనీర్

సాయినేని నరేందర్ - సుజాత
A.E. Electricity

తోట వెంకట్రామయ్య - మల్లీశ్వరి
Rtd. Agriculture Officer

నరెడ్ల బాబయ్య - విజయలక్ష్మి
Rtd. Dy. Paramedical Officer

తూం రవీందర్‌రావు - వనజ
Electrical Contractor

తక్కళ్ళపెల్లి డా॥ మోహన్‌రావు-జ్యోతి

పెద్ది మల్లేశం - రమాదేవి

అనురాసు యాదయ్య - అనురాధ
మున్సిపల్ కాంట్రాక్టర్

చిలకపాటి హన్మంతరావు-మాధురి

పొద్దుటూరి శ్రీనివాస్ - శోభ
రేమాండ్స్ షోరూం

గంప వెంకట్ - శ్రీదేవి
V. కన్వెన్షన్ ఫంక్షన్ హాల్

కటకం శ్రీనివాస్ - రమ్య
Hyd.

వనపర్తి శ్రీనివాస్ - స్రవంతి
ఓంసాయి స్టీల్

తాండ్ర అరవింద్ - తనూజ
USA

Karimnagar Ads (Badri)-9849245317

Downloaded from PaperBoy.App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు

నేడు రాష్ట్ర ఆర్థిక మంత్రి చేతుల మీదుగా ప్రదానం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులు, అధికారులకు రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ ప్రశంసాపత్రాలను అందజేయనున్నారు. మంగళవారం పోలీస్ పరేడ్ మైదానంలో జరగనున్న స్వాతంత్ర్య వేడుకల్లో పంపిణీ చేయనున్నారు. ప్రతి స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం రోజున ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేయడం పరిపాటి.. అయితే ఈ సారి జాబితా ఎక్కువగా ఉండటం విశేషం. ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన ఉద్యోగుల వివరాలిలా ఉన్నాయి.

రెవెన్యూ విభాగంలో: డిండిగాల రవీందర్(కలెక్టరేట్ పరిపాలన అధికారి), జూనియర్ అసిస్టెంట్లు ఆర్.స్వాతి, టి.అంజయ్య, జి.సంతోష్, ఈడీయం శ్రీరాం శ్రీనివాస్‌రెడ్డి, ఆఫీస్ సబార్డినేట్లు (ఓఎస్) సీహెచ్ శ్రీనివాస్, యండి.మహబూబ్‌అలీ, అంజిత్, డ్రైవర్ సయ్యద్ అఫ్జర్. కరీంనగర్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో తహసీల్దార్లు చిల్ల శ్రీనివాస్(కరీంనగర్), సయ్యద్ ముబీన్ అహ్మద్ (రామడుగు), నాయబ్ తహసీల్దార్లు ఖాజాకుతుబుద్దీన్, సీహెచ్.కృష్ణ చైతన్య, టి.శ్రీధర్(సీ.అ), గిర్దావర్ జె.నర్సయ్య, విఆర్ఓలు దండెం సంపత్, జి.నారాయణమూర్తి, డి.రాణి, డ్రైవర్ రాజేశం. హుజూరాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలో తహసీల్దార్ కె.సురేశ్, నాయబ్ తహసీల్దారు ఎస్.సందీప్, విఆర్ఓలు బి.రాజేందర్, జి.సునీత.

డీపీఆర్వో కార్యాలయంలో: డీపీఆర్వో ఎస్ కనకయ్య, బి.భూమేష్ (ఓఎస్), సీహెచ్.కొండయ్య, కృషి విజ్ఞాన కేంద్రంలో ఉద్యాన శాస్త్రవేత్త జి.వేణుగోపాల్, అగ్రానమి శాస్త్రవేత్త డి.నరేష్, ఆర్‌డబ్ల్యుఎస్ విభాగంలో ఏఈఈలు బి.వెంకటేశ్వర్లు, కె.శ్రీలక్ష్మి, మెప్మాలో సీఓలు పి.సునీత, టి.మంజుల, అగ్నిమాపక శాఖలో బి.శ్రీనివాస్(ఎల్ఎఫ్), మైనార్టీ కార్యాలయంలో జీవీ రమణ(సీఅ), ఎస్.వినోద్‌కుమార్(ఓఎస్), ప్రణాళిక కార్యాలయంలో కె.రాజు(యంపీఎస్ఓ), ఎస్.రమేష్(డిఇఓ), కార్మిక శాఖలో బి.అంజయ్య(జూఅ), సహకార శాఖలో యం.సర్దార్‌సింగ్(సహాయ రిజిస్ట్రార్), ఎస్.తిరుమల్(జూఅ), కె.తిరుపతిరెడ్డి(సీఈఓ).

☛ పంచాయతీరాజ్‌లో ఏఈఈలు రవిప్రసాద్, దయాకరచారి, యువజన, క్రీడారంగంలో కోచ్‌లు కె.ప్రశాంత్, ఎ.సంపత్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయంలో ఎన్.కొమురయ్య (సీఅ), వి.భాస్కర్(హెచ్‌డబ్ల్యుఓ), కె.లక్ష్మినర్సయ్య(ఓఎస్), టి.భూమన్న(ఈఅ), బి.రాజేందర్(ఏఈఓ), డిఆర్డీఓలో డిప్యూటీ ఎస్ఓలు ఎన్.శ్యాంసుందర్, వి.శ్రీనివాస్, ఎస్‌వీ రమణయ్య(డీపీఎం), సీహెచ్.రఘుపతి (ఏపీయం), సీహెచ్.హరీశ్(టీఏ), జి.సంపత్(ఎఫ్ఏ), బి.రమేశ్(డీఏఈఅ), మార్కెటింగ్ కార్యాలయంలో పి.శ్రీదేవి(జూఅ), వై.యాకయ్య(పర్యవేక్షకులు), కె.శ్రీనివాసరావు(జూఅ), చేనేతలో బి.వెంకటేశ్వర్లు(ఏడీఓ).

☛ భూ రికార్డులు, కొలతలశాఖలో సర్దార్ హర్మిందర్‌సింగ్(సీఅ), డీఐ పి.రమణయ్య, పౌరసరఫరాల శాఖలో తజ్జల్‌హుస్సేన్(నాయబ్ తహసీల్దార్), బి.రజనీకాంత్‌రెడ్డి(సీఎస్ఏ), సంక్షేమ కార్యాలయంలో ఎ.శ్రీనివాస్ (అకౌంటెంట్), డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో హరిచరణ్(డీసీటీఓ), కె.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి(ఏసీటీఓ), జిల్లా విద్యాశాఖలో సీఓలు జె.శ్రీనివాస్, యం.స్వప్న, భూగర్భజలశాఖలో జి.కిరణ్‌కుమార్(టీఏ), సీహెచ్.భాస్కర్(ఏసీ), ఎక్సైజ్ కార్యాలయంలో యం.స్వరూప(ఎస్ఐ), సుల్తానా(జూఅ), కె.రాజేశం(హెచ్‌సీ), ఎల్.శంకర్(హెచ్‌సీ), కానిస్టేబుళ్లు యుగేందర్, భాస్కర్.

☛ రవాణాశాఖలో రజినీదేవి (ఏయంవిఐ), శ్రావణి(జూఅ), ఆరోగ్య శాఖలో ఎ.విజయలక్ష్మి(హెడ్ నర్స్), షేక్‌బిన్ అహ్మద్, ఎన్‌సీసీలో బి.శ్రవణ్‌కుమార్(జూఅ), టి.పెంటయ్య(స్వీపర్), ట్రైబల్ వెల్ఫేర్‌లో ఎన్.దివాకర్‌రావు(సీఅ), బీసీ వెల్ఫేర్‌లో పద్మజ(హెచ్‌డబ్ల్యుఓ), షబ్బీర్(కామటి), ఆడిట్ విభాగంలో రాజేశ్వర్(ఏఏఓ), ధీరజ్‌రెడ్డి(జూఅ), టి.బాలరాజు(డీఈఈ), లీడ్‌బ్యాంకులో బ్రాంచి మేనేజర్లు ప్రవీణ్‌కుమార్, పహణిరామ్‌కుమార్, శ్యాంసుందర్ రెడ్డి, హనుమంతరావు, ఎన్ఎస్ఎస్‌లో గోలి.శ్రీనివాస్(పీఓ), ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లో డీఈఈ శ్రామిల్‌కుమార్, జేటీఓ శంకరయ్య, సంక్షేమ శాఖలో లక్ష్మినారాయణ(సీఅ), ఎ.శ్రీనివాస్(అకౌంటెంట్), వెంకటలక్ష్మి (సూపర్‌వైజర్), రోడ్లుభవనాలశాఖలో కేవీ రాఘవచార్యులు(ఈఈ), గోపీకృష్ణ(ఏఈఈ).


☛ వయోజనవిద్యలో ఎల్.శ్రీలత(టైపిస్టు), సంతోష్‌రెడ్డి(యంసీఓ), కార్తీక్ (ఏఅ), తూనికలుకొలతల్లో ఓఎస్ కరుణాకర్, నెహ్రూయువ కేంద్రంలో బి.రవీందర్(అకౌంటెంట్), ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌లో ఎన్.రామ్మోహన్(లైబ్రేరియన్), ఎస్.బల్బీర్‌సింగ్(సీఅ), 108లో ఆర్.మహేందర్(ఈయంటీ), ఎస్.అశోక్‌రెడ్డి(పైలెట్), జిల్లా పరిశ్రమల శాఖలో వి.మధులత(ఐపీఓ), టి.రాజకుమారి(టైపిస్టు), పంచాయతీ కార్యాలయంలో సి.రాజేంద్రప్రసాద్(డీపీయం), వి.వినోద(ఈఓ), పంచాయతీ కార్యదర్శులు రేవంత్‌కుమార్, ప్రవళిక.

☛ పశుసంవర్ధక శాఖలో డి.దేవేందర్‌రావు(వీఏఎస్), మాధవరావు(వీఏఎస్), పి.రామస్వామి(వివిఓ), ఎ.సంతోష్‌కుమార్(సీఅ), ఓఎస్‌లు మల్లయ్య, నగేష్, ఉద్యానపట్టుపరిశ్రమశాఖలో కె.స్వాతి(హెచ్‌ఓ), జిల్లా పరిషత్‌లో బి.శ్రీనివాస్(జూఅ), విజయలక్ష్మి(ఐఏ), డ్రైవర్లు సిహెచ్.శ్రీనివాస్, ఎన్.రాజయ్య, ఓఎస్ వెంకటరమణారెడ్డి, వ్యవసాయ శాఖలో యం.మమత(యంఏఓ), ఎన్.భరత్‌కుమార్(ఏఈఓ), వి.రాయమల్లు(ట్రైమన్), ఎస్ఈ అపరేషన్ విభాగంలో ఆర్.సత్యనారాయణ(ఎఇ), ఎస్.శ్రీలత(ఏఇ), మునిసిపల్ కార్పొరేషన్‌లో యం.వెంకటేశం(ఏసీ), గౌత్‌మ్‌రెడ్డి(కార్యదర్శి), ఎ.రవీందర్(ఎసీపీ), వి.రాములు(సూపరింటెండెంట్), ఖలీల్(అటెండర్), ఎ.లక్ష్మినారాయణ(డీఈఈ), నిఖిత(యంఎఇ), శ్రవణ్‌కుమార్(డబ్ల్యుఇ), ఆర్.మహేందర్(ఎస్ఐ), టి.రాకేశ్‌కుమార్(సీఓ), యం.జగన్(రిక్షాపుల్లర్), బి.సురేష్(రిక్షాపుల్లర్), జిల్లా గ్రంథాలయ సంస్థలో వి.వెంకటేశం(లైబ్రేరియన్), పి.నాగభూషణం(లైబ్రేరియన్).

☛ అటవీశాఖలో యం.ముంతాజ్‌అలీ(ఎఫ్ఆర్ఓ), ఎఫ్ఎస్ఓలు మోహన్‌లాల్, చైతన్యఆనంద్, సంతోష్‌కుమార్, ఖజానా కార్యాలయంలో సురేందర్‌రావు(సీఅ), కె.శ్రీనివాస్(జూఅ), కె.ప్రభాకర్(సీఅ), డీఎంహెచ్ఓలో కె.వి.పవన్‌కుమార్‌రెడ్డి(డిసిఓ), రాఘవరావు(సీఅ), యండి.అఫ్రోజ్‌ఖాన్(ఓఎస్), పి.దుర్గారావు(ఏసీ), సాంఘిక సంక్షేమ శాఖలో కె.శశిదేవి(ఐసీ), ఎస్.కుమారస్వామి(పీజీటీ), టి.మాధురి(టీజీటీ), పి.శ్రీనివాస్(నాన్ టీచింగ్), వికలాంగుల శాఖలో విద్యాధర్(ఓఎస్), గురుప్రసాద్(సీఅ).

☛ పోలీస్ శాఖలో సీఐ రవి, ఎస్ఐలు సంతోష్‌కుమార్, స్వరూప్‌రాజ్, బి.చేరాలు, జి.సురేందర్ రెడ్డి, వహీద్‌ఉద్దీన్, ఎన్.నాగయ్య, ఏఆర్ఎస్సై షబ్బీర్‌అహ్మద్, ఏఎస్ఐ జి.అశోక్‌రెడ్డి, హెడ్‌కానిస్టేబుళ్లు బి.రామయ్య, జె.రత్నాకర్, కె.మధుసూదన్, యం.సత్తయ్య, యం.లక్ష్మయ్య, బి.మధురిమ, ఎల్.సత్తయ్య, ఎస్.శ్రీనివాస్, కానిస్టేబుళ్లు జి.అనిల్, కోటేశ్వర్‌రావు, డీఐజీ కార్యాలయంలో సి.శ్రీనివాస్(ఐఎస్), అఫ్జల్ అలీ(సీఅ), లక్ష్మణ్‌రావు(సీఅ), ప్రవీణ్‌కుమార్(టైపిస్టు), కానిస్టేబుల్ మహేందర్, జిల్లా కారాగారంలో కె.వేణుగోపాల్‌రావు(సీఅ), బి.రమణకుమారి(జూఅ), సి.శ్రీలత(టైపిస్టు), ఉపేందర్‌రావు(డిప్యూటీ జైలర్), వి.సతీష్(వార్డర్), ఇంటలిజెన్స్ విభాగంలో హెడ్‌కానిస్టేబుళ్లు కె.మునీందర్ రెడ్డి, వి.లింగారెడ్డి, వి.రవీందర్, పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో యండి.అజీజ్(ఎస్ఐ), సీహెచ్.హనోక్(ఎస్ఐ), అరీఫ్(సూపరింటెండెంట్), లలిత(జూఅ), యం.సురేష్(ఆర్ఎస్ఐ).

ఈ నెల 27న 'జాగృతి కవితాంజలి'



మాట్లాడుతున్న నాగేంధర్‌రావు

సిరిసిల్ల(సాంస్కృతికం), న్యూస్‌టుడే: ఈ నెల 27న జాగృతి కవితాంజలి నిర్వహించనున్నట్లు తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు జూపెల్లి నాగేందర్‌రావు తెలిపారు. స్థానిక జాగృతి కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక పద్మనాయక కళ్యాణ మండపంలో కవి సమ్మేళనం, జాగృతి కవితాంజలి నిర్వహించనున్నట్లు తెలిపారు. కాళోజీ, జయశంకర్‌ల జయంతుల సందర్భంగా తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం జరుగుతుందని, ఈ మహోత్సవంలో సుమారు 1800 మంది కవి వసంతులు పాల్గొంటారన్నారు. కవి సమ్మేళనం పట్ల ఆసక్తి ఉన్న వారు చిరునామా, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, చరవాణి నంబరులతో కవితను సమర్పించాలని, కవిత ఒక పేజీకి, పద్యాలైతే మూడు నిమిషాలకు మించరాదన్నారు. అధిక సంఖ్యలో కవులు పాల్గొని కవి సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులు లాల శ్రీనివాస్, కొత్త రమేష్, పయ్యావుల శ్రీనివాస్, బోడి మందిర్, బూట్ల మోహన్ పాల్గొన్నారు.

అధిక బరువు తొలగిస్తేనే.. వాహనాలు విడుదల

కరీంనగర్ రవాణా విభాగం, న్యూస్‌టుడే: పరిమితికి మించి నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని రవాణా శాఖ పర్యవేక్షకులు వినోద్‌కుమార్ తెలిపారు. అధిక బరువుతో వాహనాలు పట్టుబడితే, అందులో ఉన్న అధిక బరువును ఇతర వాహనాల్లోకి తరలిస్తేనే వాటిని విడుదల చేస్తామని అన్నారు. విజిలెన్సు బృందం తనిఖీలు చేపడుతుందని, సోమవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అధిక బరువుతో వెళ్తున్న ఏడు ఇసుక లారీలు, మూడు ఇటుక లారీలు, రెండు గ్రానైట్ లారీలను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

పీజీ ప్రవేశ రుసుం గడువు 22

శాతవాహన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: కాకతీయ, శాతవాహన విశ్వవిద్యాలయంలోని పీజీ కళాశాలల్లో ప్రవేశాలకు సంబంధించి సీటు పొందిన విద్యార్థులు ఈనెల 22లోగా నిర్ణీత రుసుం చెల్లించాలని, కేయూ పీజీసెట్ 2017 ప్రవేశాల సంచాలకులు వి.రవీందర్ తెలిపారు. సీటు పొందిన విద్యార్థులు అంతర్జాలం నుంచి అలాట్‌మెంటు ఆర్డర్ స్వీకరించి డెబిట్, క్రెడిట్‌కార్డు లేదంటే, ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా రుసుం చెల్లించాలన్నారు. అలాగే సీటు పొందిన కళాశాలలో రిపోర్టు చేసి తరగతులకు హాజరవ్వాలని సూచించారు. నిర్ణీత కాలంలో రుసుం చెల్లించని పక్షంలో ప్రవేశం రద్దు అవుతుందన్నారు.

వ్యక్తి బలవన్మరణం

లక్మాజీపల్లి(జమ్మికుంట గ్రామీణం): ఇల్లందకుంట మండలం లక్మాజీపల్లి గ్రామానికి చెందిన ఆర్.సతీష్(55) క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. లక్మాజీపల్లి గ్రామానికి చెందిన సతీష్‌కు వ్యవసాయ పనులు చేసేందుకు ఆరోగ్యం సహకరించడం లేదు. దీంతో తీవ్ర మనస్తాపం చెంది ఆదివారం సాయంత్రం ఇంట్లో ఒంటరిగా ఉన్నపుడు క్రిమిసంహారక మందు తాగాడు. కుటుంబసభ్యులు ఇంటికి వచ్చే సరికి అపస్మారక స్థితిలో ఉన్న సతీష్‌ను వరంగల్ ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు వారు పేర్కొన్నారు. మృతుడి భార్య శోభ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్‌కుమార్ తెలిపారు.

బీఎస్ఎన్ఎల్ సేవలను మరింత విస్తరించాలి : ఎంపీ

రాంపూర్(కరీంనగర్), న్యూస్‌టుడే: నెట్‌వర్క్ రంగంలో పోటీ నెలకొన్నందున దాన్ని అధిగమించేలా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీఎస్ఎన్ఎల్ సేవలను మరింత విస్తరించాలని కరీంనగర్ ఎంపీ, జిల్లా టెలికాం సలహా కమిటీ ఛైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. కరీంనగర్‌లోని బీఎస్ఎన్ఎల్ జీఎం కార్యాలయంలో సోమవారం జరిగిన జిల్లా టెలికాం సలహా కమిటీ మొదటి సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిపాలన సౌలభ్యం కోసం కొత్త జిల్లాలు ఏర్పాటు ప్రజలు హర్షిస్తున్నందున బీఎస్ఎన్ఎల్ కార్యాలయాలను ఆయా జిల్లాల్లో ఏర్పాటు చేయాలని, ఈమేరకు సమావేశంలో తీర్మానం చేయాలని సూచించారు. రాజీవ్ రహదారిపై బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ అంతరాయ సమస్య ఉందని, దీన్ని మెరుగుపర్చే చర్యలు చేపట్టాలని చెప్పారు. చరవాణికి బీఎస్ఎన్ఎల్ ల్యాండ్ లైన్ ద్వారా ఫోన్ చేసినప్పుడు ఆంధ్రప్రదేశ్ అని వస్తుందని దీన్ని సవరించాలని సూచించారు. ఈవిషయంలో కేంద్ర మంత్రికి కూడ లేఖ రాసినట్లు చెప్పారు. కరీంనగర్ జిల్లాలోని 9 తపాల కార్యాలయాల్లో ఇంటర్నెట్ సౌకర్యాన్ని కల్పించే సదుపాయాన్ని, సిరిసిల్లలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి కూడా దాన్ని అందించాలని సూచించారు. బీఎస్ఎన్ఎల్ జిల్లా జనరల్ మేనేజర్ పి.సుధాకర్‌రావు ఉమ్మడి జిల్లాలో సంస్థ కార్యకలాపాలు, ఆదాయం, నూతన కార్యక్రమాల అమలును వివరించారు. మిషన్ భగీరథ పనుల ద్వారా కేబుల్ నష్టపోవాల్సి వస్తోందని ఆ శాఖ, తమ శాఖ పూర్తి సమన్వయంతో పనులను చేపట్టేలా కృషి చేయాలని, హుస్నాబాద్‌లోని ఎక్స్ఛేంజి రహదారికి స్థలాన్ని సమకూర్చాలని కోరారు. కరీంనగర్‌లో రహదారుల విస్తరణతో బీఎస్ఎన్ఎల్ కేబుల్ ధ్వంసమైనా పునరుద్ధరించామని, ఇలాంటి సమస్య తలెత్తకుండా డక్టల్లో కేబుల్‌ను ఉచితంగా వేసుకునేలా నగర పాలక కమిషనర్‌తో అనుమతి ప్పించాలని కోరారు. సమావేశంలో డీజీఎంలు నర్సయ్య, పిచ్చయ్య, శ్రీనివాస చారి, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన బీఎస్ఎన్ఎల్ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ వినోద్‌కుమార్

కాకతీయ కాల్వ ఆధునికీకరణకు రూ.32.24 కోట్లు

ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ గ్రామీణం: చివరి ఆయకట్టు వరకు సక్రమంగా నీరందించే లక్ష్యంతో కాకతీయ కాల్వ ఆధునీకరణకు ప్రభుత్వం రూ.32.24కోట్ల నిధులు మంజూరు చేసిందని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. కొత్తపల్లిలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ... ఎస్సారెస్పీ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో కాల్వ నిర్మించారని.. అయితే అప్పటి నుంచి సరైన నిర్వహణ, మరమ్మతులు లేకపోవడంతో నీటి ప్రవాహ సామర్థ్యం తగ్గిందన్నారు. ఉపకాల్వలు, తూములు, షట్టర్లు దెబ్బతిని సాగునీరు వృథా అవుతూ, చివరి ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరందక బీళ్లుగా మారిందన్నారు.

☛ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోని చివరి ఆయకట్టుకు నీళ్లందించే డిస్ట్రిబ్యూటరీలను కూడా పూర్తిస్థాయిలో ఆధునీకరిస్తామన్నారు. ఎస్సారెస్పీ అధికారులు డిస్ట్రిబ్యూటరీల వారీగా ప్రతి గ్రామంలో చివరి ఆయకట్టు వరకు స్థానిక రైతులతో కలిసి సర్వే చేపట్టి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించగా నిధులు మంజూరైనట్లు తెలిపారు. డి-86 కాల్వకు రూ.9.33 కోట్లు, డి-89, డి-90కాల్వలకు రూ.1.10కోట్లు, డి-93నకు 75లక్షలు, డి-94నకు 1.15కోట్ల నిధులను మంజూరు చేసిందని. డి-89 పరిధిలో ఆయకట్టుకు నీళ్లందక రైతులు ఏటా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కాల్వ సామర్థ్యం మేరకు ప్రతి ఎకరానికి నీళ్లందించేలా క్రాస్ రెగ్యులేటర్ నిర్మాణానికి ప్రతిపాదించగా, ప్రభుత్వం రూ.4.73 కోట్లు మంజూరు చేసిందన్నారు. దీంతో డి-90 వరకు ఇబ్బంది లేకుండా సాగునీటిని అందించడానికి వీలవుతుందన్నారు. చింతకుంటవద్ద కూడా మరో క్రాస్ రెగ్యులేటర్ నిర్మిస్తామని, దీంతో డి-94పరిధిలో 12 కిలోమీటర్ల దూరం వరకు నీటి సరఫరాకు ఇబ్బందులు ఉండవన్నారు.

☛ వరద కాలువ ప్రభావిత గ్రామాలైన నాగులమల్యాలతో పాటు మరో ఐదు గ్రామాలకు సాగునీటి ఇబ్బందులు తీర్చేందుకు వరద కాలువ నుంచి నాగులమల్యాల చెరువు వరకు కాలువ తవ్వకానికి రూ.6.74 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. సమావేశంలో ఎంపీపీ వాసాల రమేష్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు జమీలుద్దీన్, ఎంపీటీసీ సభ్యురాలు శంకరమ్మ, సర్పంచి అంబికాదేవి, ఉపసర్పంచి కనకరెడ్డి, నాయకులు ఉన్నారు.

ఏఎన్ఎంల సమస్యల పరిష్కారానికి కృషి



జగదీశ్వర్‌కు వినతిపత్రమిస్తున్న ఏఎన్ఎంలు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: గ్రామీణ, పట్టణ ప్రజలకు ప్రభుత్వపరమైన వైద్యం అందించడంలో ఏఎన్ఎంల పాత్ర కీలకమని టీఎన్జీవోల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మారం జగదీశ్వర్ అన్నారు. ప్రభుత్వ పథకాలు, పేద రోగులకు సేవలు, పారిశుద్ధ్య చర్యల్లో విశేష కృషి చేస్తున్నారని, విస్తారమైన సేవలందిస్తుండగా అరకొర వేతనాలతో కాలం వెళ్లదీస్తున్నారు.. సమస్యల పరిష్కారానికి టీఎన్జీవో ముందుంటుందని అన్నారు. సోమవారం నగరంలోని టీఎన్జీవో భవన్‌లో తెలంగాణ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఏఎన్ఎంల సంఘం టీఎన్జీవో అనుబంధంగా ఏర్పడింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఏఎన్ఎంలకు కనీస వేతనం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని అన్నారు. టీఎన్జీవోల సంఘం నేతలు వేముల రవీందర్, రాఘవరావు, దారం శ్రీనివాస్‌రెడ్డి, మడిపల్లి కాళిచరణ్, లలిత్‌రెడ్డి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

అడహక్ కమిటీ నియామకం: టీఎన్జీవో అనుబంధ తెలంగాణ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఏఎన్ఎంల సంఘం అడహక్ కమిటీని నియమించారు. అధ్యక్షురాలిగా సీహెచ్.స్వరూపరాణి, కోశాధికారిగా కె.సుప్రియ, ఉపాధ్యక్షురాలిగా యం.రమ, ప్రచార కార్యదర్శిగా లావణ్య, సహాయ కార్యదర్శిగా యండి.సమీనాబేగం నియమించారు.

మొక్కలే లెక్క... మార్కులు పక్కా

● ఒద్యారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రోత్సాహం

● ట్విట్టర్‌లో మంత్రి కేటీఆర్ ప్రశంసలు

ఒద్యారం (గంగాధర), న్యూస్‌టుడే

పాఠ్యాంశాన్ని ఆధారం చేసుకున్న ఆ విద్యార్థులు మొక్కలు నాటడమే కాకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. చదువుతోపాటు పర్యావరణాన్ని బాధ్యతగా భుజాలకెత్తుకున్నారు. మొక్కలు నాటిన విద్యార్థులకు ఉపాధ్యాయులు పరీక్షల్లో మార్కులు వేస్తూ ప్రోత్సహిస్తున్నారు. ఈ విధానం ప్రయోగాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లా గంగాధర మండలం ఒద్యారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అమలవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హరితహారం కార్యక్రమాన్ని ఆ బడి విద్యార్థులు దత్తత తీసుకున్నారు. తరగతి గదుల్లో చదువొక్కటే కాకుండా మానవాళికి ఆక్సిజన్ ఇచ్చే చెట్లతోపాటు పూలు, పండ్లనిచ్చే మొక్కలు పెంచుతున్నారు. ఉపాధ్యాయులు వారిని వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్నారు. ఒక్కొక్కరు ఒక్కో మొక్క నాటి వాటికి దత్తత తీసుకున్నట్లుగా విద్యార్థి పేరు, సాధించిన మార్కులతో గుర్తింపు కార్డు తగిలించారు. విద్యార్థులు పాఠశాలకు రాగానే ముందుగా మొక్కకు నీరు పోసి తరగతి గదుల్లోకి వెళ్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో, ఉమ్మడి జిల్లాలోనే ఏ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో అమలు కాని విధంగా గంగాధర మండలం ఒద్యారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు హరితహారంపై ఎనలేని మక్కువ చూపుతున్నారు. గతంలో నాటిన మొక్కలు ఏపుగా పెరిగి చల్లని నీడతోపాటు, పూలు కాస్తుండగా ఇటీవల మరో వంద మొక్కలు నాటి కాపాడుకుంటున్నారు.





దత్తత తీసుకున్న మొక్కల వద్ద విద్యార్థులు

మొక్కకు గుర్తింపు కార్డు

పాఠశాల ఆవరణంతా పచ్చదనం



6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు సామాన్య శాస్త్రంలో ప్రాజెక్టు విభాగానికి చెందిన 20 మార్కులు ఇస్తుండగా ఇందులోనే మొక్కలు నాటి పెంచినందుకు 10 మార్కులు ఇస్తున్నారు. ఏడాదికి నాలుగు నిర్మాణాత్మక మూల్యాంకనం (ఎఫ్.ఏ) పరీక్షలకు 3,2,2,3 చొప్పున విద్యార్థులకు మార్కులు ఇస్తున్నారు. దీంతోపాటు జిల్లా పాలనాధికారి సర్ఫరాజ్ అహ్మద్ సూచనల మేరకు ఒక్కో విద్యార్థి ఇటీవల ఒక మొక్క నాటి దత్తత తీసుకున్నారు. మొక్కలు నాటడంతో నైతిక విలువలతోపాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. నాటిన మొక్కలు కళ్లముందే పెరిగి పెద్దవుతుండగా వారిలో చెప్పలేని సంతోషం కలుగుతోంది. చెట్టు శాస్త్రీయనామంతోపాటు ఆక్సిజన్, పండ్లు, పూవులు ఇస్తుండగా పాఠశాల ఆవరణలోనే ఉన్న సరస్వతి విగ్రహం వద్ద పూవులు వేసి తరగతి గదుల్లోకి విద్యార్థులు వెళ్తున్నారు. మునగ, ఉసిరి, జామ, దానిమ్మ, శీతాఫలం, అల్లనేరేడు వంటి పండ్ల మొక్కలతోపాటు టేకు, వేప, ఇతర పూవుల మొక్కలు దాదాపు 400 మొక్కలు నాటి కాపాడుతున్నారు. మధ్యాహ్న భోజనంలో వంటకు మునగ, కరివేపాకు వినియోగిస్తున్నారు. దత్తత తీసుకున్న మొక్కకు విద్యార్థి పేరు, తరగతి, పొందిన మార్కులతో గుర్తింపు కార్డును తగిలించారు. ప్రతి రోజూ మొక్కలకు నీరు పోస్తూ చుట్టూ గడ్డి తొలగిస్తున్నారు.

మంత్రి కేటీఆర్ ప్రశంసలు : ప్రభుత్వం అమలు చేస్తున్న హరితహారానికి అండగా ఉంటున్న ఒద్యారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ప్రశంసించారు. పాఠ్యాంశంలో భాగంగా మొక్కలు నాటి కాపాడుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు మార్కులు ఇవ్వడాన్ని ప్రత్యేకంగా మంత్రి ప్రస్తావించి ట్విట్టర్ ద్వారా ఆదివారం రాత్రి ప్రశంసించారు. కాగా ఈ విషయం అమెరికాలోనూ స్థిరపడ్డ ప్రవాస భారతీయుల్లో చర్చనీయాంశంగా మారింది. సామాజిక మాధ్యమాల్లో మంత్రి కేటీఆర్ ప్రశంసించినట్లు వెల్లువెత్తుతుండడంతో ఒద్యారం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందిస్తున్నారు.

నాటిన మొక్కలకు మార్కులు

- దివ్య, 9వ తరగతి



వృక్షో రక్షితి రక్షతః అని మా ఉపాధ్యాయులు చెప్పిన మార్గంలో నేను నడవాలనుకున్న. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత. ఉసిరి మొక్కను నాటి దత్తత తీసుకున్న. ప్రతిరోజు పాఠశాలకు రాగానే ముందుగా నా మొక్క దగ్గరికెళ్లి నీరు పోస్తా. అది పెరుగుతుంటే ఎంతో తృప్తి కలుగుతుంది. నాలాగే అందరు విద్యార్థులు మొక్క నాటి దత్తత తీసుకున్నారు. మాకు ఉపాధ్యాయులు మార్కులు ఇస్తున్నారు.

మునగ మొక్క నాటాను

- శ్రేష్ట, 9వ తరగతి



పాఠశాల ఆవరణలో నాటిన మొక్కతోపాటు ప్రతి విద్యార్థికి రెండు మొక్కలు అందజేశారు. ఇంటి ఆవరణలోనూ మొక్కలు నాటి కాపాడుకుంటున్న. నేను మునగ మొక్క నాటి కాపాడుకుంటున్నాను. ప్రభుత్వం అమలు చేస్తున్న హరితహారం ఏ ఒక్కరి వల్లో విజయవంతం కాదు, అందరూ భాగస్వాములైతేనే పర్యావరణం సాధ్యమవుతోంది. ఒక్కొక్కరు కనీసం రెండు మొక్కలు నాటాలి. 6వ తరగతి నుంచి మార్కులు వేస్తున్నారు.

పోటీతో పెంచుకుంటున్నాం.

- సాయికిరణ్, 8వ తరగతి



పాఠశాల ఆవరణలో విద్యార్థులమంతా పోటీ పడి మొక్కలు నాటి వాటిని కాపాడుకుంటున్నాం. సామాన్య శాస్త్రంలోనూ 20 మార్కులు ఇస్తామని చెప్పడంతో మరింత ఇష్టం పెరిగింది. ప్రతి రోజూ మొక్కలు చూసి తరగతి గదుల్లోకి వెళ్తాం. ఒకవేళ పాఠశాలకు రానిరోజు తోటి వారికి చెప్పి మొక్కను చూడమని చెప్తాను. కంటికి రెప్పలా మొక్కలు రక్షించుకుంటున్నాం.

విద్యార్థులకు మార్కులు ఇస్తున్నాం

-ప్రభాకర్‌రావు, ప్రధానోపాధ్యాయుడు



విద్యార్థులకు 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు సామాన్య శాస్త్రంలో ప్రాజెక్టు విభాగంలో 20 మార్కులు ఇస్తున్నాం. ఒక్కొక్కరికి ఒక్కో మొక్క దత్తత ఇచ్చి గుర్తింపు కార్డులు మొక్కలకు వేశాం. చెట్టు శాస్త్రీయ నామం, దాని వల్ల కలిగే ప్రయోజనాల గూర్చి వివరించాం. మేం చేస్తున్న ప్రయత్నానికి మంత్రి కేటీఆర్ ప్రశంసలు కురిపించడంతో మాపై మరింత బాధ్యత పెరిగింది. అమెరికాలోని ప్రవాస భారతీయులు కూడా మమ్మల్ని మెచ్చుకుంటుండడంతో సంతోషం కలుగుతోంది.



పాల్గొన్న విద్యార్థులు



మాట్లాడుతున్న సీపీ కమలాసన్‌రెడ్డి

జయహో జనగణమన

జమ్మికుంటలో నేటి నుంచి నిత్యం జాతీయ గీతాలాపన

జమ్మికుంట, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ దేశభక్తి కల్గి ఉండాలని కరీంనగర్ సీపీ కమలాస్‌రెడ్డి అన్నారు. జమ్మికుంటలో స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం నుంచి 'నిత్యం జనగణమన అలాపన' కార్యక్రమం నిర్వహించనున్నారు. అందులో భాగంగా సోమవారం యువతీ యువకులతో 2కె రన్‌ను సీపీ ప్రారంభించారు. దేశ స్వాతంత్ర్యం పొంది 71వ వసంతంలోకి అడుగుపెడుతుండటంతో 71 మంది యువతీ యువకులతోపాటు హుజూరాబాద్ ఏసీపీ రవీందర్ రెడ్డి, జమ్మికుంట నగరపంచాయతీ ఛైర్మన్ పోడేటి రామస్వామి, సీఐ పి.ప్రశాంత్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పరుగులో పాల్గొన్నారు. వీణవంక రోడ్డు, మార్కెట్ రోడ్డు, ఆర్వోబీ వంతెన మీదుగా గాంధీచౌక్ వరకు పరుగు సాగింది. గాంధీచౌక్ వద్ద సీపీ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ జమ్మికుంటలో పోలీసుల ఆధ్వర్యంలో 'నిత్యం జనగణమన' ఆలపిస్తారని తెలిపారు. దీనిని 52 సెకన్లలో పూర్తి చేసి వందనం చేయాలన్నారు. ఉదయం 8గంటలకు పట్టణంలో వచ్చే సైరన్ అనంతరం మైక్‌ల ద్వారా ఈ కార్యక్రమం ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఏ పనిలో ఉన్నా, జాతీయ గీతాలాపన చేయాలన్నారు. నిత్యం జాతీయ గీతాలాపన చేయాలనే నిర్ణయంతో జమ్మికుంట జాతీయస్థాయిలో గుర్తింపు పొందుతుందన్నారు. ఇప్పటికే జమ్మికుంటను భద్రత కల్గిన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు దాతల సాయంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఠాణాను సైతం ఆధునికీకరణ చేశామని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. మారుతున్న కాలానికనుగుణంగా సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. హాక్‌ఐ యాప్ డౌన్‌లోడ్ మహిళలు, విద్యార్థినులకు సూచించారు. ఈ యాప్‌తో ఆపద సమయంలో వారు ఎక్కడ ఉన్నది పోలీసు కమిషనరుతో పాటు సంబంధీకులకు సమాచారం అందుతుందన్నారు. రక్షణపరమైన జాగ్రత్తలకు ఇది ఉపయోగపడుతుందని, డౌన్‌లోడ్ చేసుకునే పద్ధతిని వివరించారు. పేకాట, మట్కా, గుట్కా, గుడంబా నియంత్రణకు యువత సహకరించాలని సూచించారు. జమ్మికుంట సీఐ పి.ప్రశాంత్‌రెడ్డి పట్టణ వాసులంతా నిత్యం జనగణమన ఆలపన చేసేందుకు ఏర్పాట్లు చేశారన్నారు.

గాంధీ-చౌక్‌లో..: 2కె రన్‌లో జాతీయ పతకాలతో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సోమవారం నుంచి స్వాతంత్ర్య వేడకలతో పండగ వాతావరణం ఏర్పాటైంది. కార్యక్రమంలో సీపీతో పాటు ఉత్సాహంగా ప్రజాప్రతినిధులు పాల్గొనటంతో ఒక రోజు ముందే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆరంభించినట్లయింది. 2కె రన్‌లో యువత, వందలాదిగా విద్యార్థులు పాల్గొనటం విశేషం. కార్యక్రమంలో నగర పంచాయతీ కౌన్సిలర్లు, పోలీసులు, స్థానికులు పాల్గొన్నారు.

శుద్ధ జలం కలుషితం కాకుండా చర్యలు

● రిజర్వాయర్లు శుభ్రంగా కడగాలని ఆదేశాలు

● కరీంనగర్ నగరపాలక కమిషనర్ కె.శశాంక

● 'ఈనాడు' కథనానికి స్పందన

కార్పొరేషన్, న్యూస్‌టుడే: నగరానికి సరఫరా చేస్తున్న తాగునీరు కలుషితం కాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం 'ఈనాడు-కరీంనగర్' జిల్లా పేజీలో 'జలమా..గరళమా?' శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రిజర్వాయర్ల వారీగా అన్ని ట్యాంకులు శుభ్రంగా కడిగి నివేదిక ఇవ్వాలని ఏఈ, డీఈలకు ఆదేశాలు జారీ చేశామని, ఫిల్టర్‌బెడ్‌లో క్లోరినేషన్ మోతాదు పెంచాలని, అన్ని లీకేజీల మరమ్మతులు వెంటనే చేపట్టాలని సూచించారు. జ్యోతినగర్, అంబేడ్కర్‌నగర్, భగత్‌నగర్ రిజర్వాయర్లను శుభ్రంగా కడిగించడం జరిగిందన్నారు. మిగతా రిజర్వాయర్లనూ శుభ్రం చేయాలని చెప్పారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని, ఎప్పటికప్పుడు ట్యాంకుల వారీగా తాగునీటిని పరిశీలించి శుద్ధ జలం సరఫరా అవుతుందో లేదో గుర్తించాలన్నారు. రంగుమారినా, తోక పురుగులు వచ్చినట్లు ఫిర్యాదులు వస్తే వెంటనే ఆ ప్రాంతంలో తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఇక నుంచి ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని తెలుసుకొని అప్పటికప్పుడు ఆదేశాలిస్తామన్నారు.

బయటపడుతున్న లోపాలు : నగరంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి పైపులైన్లు, పబ్లిక్ నల్లాల దగ్గర లీకేజీలు ఉన్నట్లు సిబ్బంది గుర్తించారు. కిసాన్‌నగర్ ప్రాంతంలో పలు చోట్ల నల్లాలు భూమి లోపల ఉన్నాయని, దీంతో మురుగునీరు అందులోకి వెళ్తోందని క్షేత్రస్థాయి అధికారి ఒకరు తెలిపారు. బాలకృష్ణ థియేటర్ దగ్గర పైపులైను సక్రమంగా మూసివేయకపోవడంతో లీకేజీ జరిగిందని, అందులోకి మురుగునీరు వెళ్తోందన్నారు. వీటన్నింటికీ మరమ్మతులు చేసేందుకు చర్యలు చేపట్టారు. వీటితో పాటు ప్రధాన రహదారులకు ఆనుకొని ఉన్న పైపులైన్లను సక్రమంగా మూసివేయలేదు. నీరు కలుషితం కావడానికి ఇదీ కారణమే..



ట్యాంకులు కడిగిన నీరు బయటకు వస్తున్న దృశ్యం

కుంతియాను కలిసిన మాజీ ఎంపీ పొన్నం

సుభాష్‌నగర్, న్యూస్‌టుడే : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి ఆర్.సి.కుంతియాను కరీంనగర్ మాజీ ఎంపీ, తెపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ సోమవారం కలిసారు. బాధ్యతలు స్వీకరించి మొదటిసారి హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ఆగస్టు 8: రాష్ట్రీయం

తెలుగు రాష్ట్రాల మధ్య బదిలీలకు అనుమతి

♦ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అంతర్రాష్ట్ర బదిలీలకు అనుమతినిస్తూ, దీనికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేశాయి. భార్యాభర్తల బదిలీలు, స్థానిక (జిల్లా, జోనల్, బహుళ జోనల్), కేంద్రం ఆమోదం పొందిన రాష్ట్ర స్థాయి కేటగిరీల్లో పరస్పర బదిలీలకు అనుమతి లభించింది. ప్రభుత్వ శాఖలతో పాటు స్థానిక సంస్థల ఉద్యోగులకు కూడా ఇవి వర్తిస్తాయి. తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా కమలనాథన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల విభజన జరిగింది. 58, 42 శాతం దామాషాలో కేటాయింపులు జరిపారు. వివిధ కారణాలతో చాలామంది ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి బదిలీలను కోరారు. దీనిపై గవర్నర్ నరసింహన్ నేతృత్వంలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఇద్దరు సీఎంలు అంతర్రాష్ట్ర బదిలీలకు ఆమోదం తెలిపారు.

ప్రతిభ

‘సంకల్పం నుంచి సిద్ధి వరకు’ నినాదం ఎవరిది?

కరెంట్ అఫైర్స్

జాతీయం

ఆగస్టు 4

నావిక్‌కు భారత పరమాణు గడియారాలు

♦ సొంత జీపీఎస్ వ్యవస్థ (నావిక్)లో స్వదేశీకరణ దిశగా భారత్ కీలక ముందడుగు వేసింది. నావిక్‌కు భారత పరమాణు గడియారాల ద్వారానే సమయాన్ని అందించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు చెందిన ఇస్ట్రాక్ సెల్, దిల్లీలోని నేషనల్ ఫిజికల్ ల్యాబొరేటరీ (ఎన్‌పీఎల్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఇస్రోకు అత్యంత కచ్చితమైన సమయాన్ని ఎన్‌పీఎల్ అందిస్తుంది. ఇది అందించే భారత ప్రామాణిక సమయానికి (ఐఎస్‌టీ) అనుగుణంగా ‘నావిక్’ సమన్వయమవుతుంది.

ఆగస్టు 7

అగర్తలాలో ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారం



♦ రూ. 143 కోట్లతో అగర్తలాలో నిర్మించనున్న ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారానికి కేంద్ర చమురు శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శంకుస్థాపన చేశారు. ఈశాన్య రాష్ట్రాలకు ఎదురవుతున్న వంట గ్యాస్ కొరతను అధిగమించడానికి చిట్టగాంగ్ నుంచి త్రిపుర వరకు సహజ వాయువు గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. పశ్చిమ్ బంగలోని సిలిగురి నుంచి బంగ్లాదేశ్‌లోని పార్వతీపూర్ వరకు డీజిల్ చేరవేయడానికి గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. గృహావసరాల కోసం పేదలు వినియోగించే కిరోసిన్, వంటగ్యాస్ సిలిండర్లపై రాయితీ కొనసాగుతుందని ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు.

ఆగస్టు 8

అయోధ్యకు పరిష్కారం

♦ అయోధ్యలో వివాదాస్పద స్థలానికి సముచిత దూరంలో ముస్లింలు అధికంగా నివసించే ప్రాంతంలో మసీదును నిరభ్యంతరంగా నిర్మించుకోవచ్చంటూ ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్‌బోర్డు సుప్రీంకోర్టుకు తన అభిప్రాయాన్ని సూచనప్రాయంగా తెలిపింది. ఈ వ్యవహారంలో వివిధ హిందూ సంస్థలు చేస్తోన్న డిమాండ్‌కు మద్దతుగా ముందుకొచ్చిన తొలి ముస్లిం సంస్థ యూపీ షియా బోర్డే అవుతుంది. అయితే అదే సమయంలో బాబ్రీ మసీదు స్థలం తమ సొంత ఆస్తి అని, ఈ వివాదానికి సామరస్యపూర్వక పరిష్కారానికి చర్చలు జరిపే హక్కు తమకు మాత్రమే ఉందని కూడా వక్ఫ్‌బోర్డు స్పష్టం చేసింది.

ఆగస్టు 9

క్విట్ ఇండియా ఉద్యమ 75వ వార్షికోత్సవం

♦ క్విట్ ఇండియా దినోత్సవ 75 వ వార్షికోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ‘సంకల్పం నుంచి సిద్ధి వరకు’ అనే నినాదాన్ని ఇచ్చారు. పీడిస్తోన్న సమస్యల నుంచి దేశానికి విముక్తి కల్పించి, 2022 నాటికి సరికొత్త భారతావనిని తీర్చిదిద్దడానికి ప్రజలు ప్రతిజ్ఞ తీసుకోవాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రూపొందించిన ఎనిమిది తపాలా బిళ్లలను రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఎట్‌హోం కార్యక్రమంలో విడుదల చేశారు.

గుజరాత్ రాజ్యసభ ఎన్నికలు

♦ గుజరాత్ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. భాజపా నుంచి బరిలో దిగిన జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ సునాయాసంగా గెలుపొందగా, మూడో అభ్యర్థి బల్వంత్ సింగ్ రాజ్‌పుత్ మాత్రం ఓటమి పాలయ్యారు. సోనియా గాంధీ రాజకీయ కార్యదర్శి అహ్మద్ పటేల్ వెంట్రుకవాసిలో ఓటమిని తప్పించుకుని విజయం సాధించారు. గెలవడానికి అవసరమైన 44 ఓట్లను దక్కించుకున్న పటేల్ అయిదోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు.

ఆగస్టు 10

హమీద్ అన్సారీ పదవీ విరమణ

♦ రెండు విడతల్లో పదేళ్లపాటు రాజ్యసభ ఛైర్మన్, ఉప రాష్ట్రపతి హోదాల్లో సేవలందించిన మహ్మద్ హమీద్ అన్సారీ పదవీ కాలం పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో ఆయనకు రాజ్యసభ ఘనంగా వీడ్కోలు పలికింది.

పెరగనున్న కేంద్ర ప్రభుత్వ వ్యయం

♦ కేంద్ర ప్రభుత్వ వ్యయం 2019-20 ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 26 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని పార్లమెంటుకు సమర్పించిన ఆర్థికశాఖ అధికార పత్రం వెల్లడించింది. మూలధన వ్యయం 25% పెరిగి, ఆ ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 3.9 లక్షల కోట్లకు చేరుతుందని, ఒక్క రక్షణ రంగ వ్యయమే 22% పెరుగుతుందని ఈ నివేదిక పేర్కొంది. రెవెన్యూ వ్యయంతో కలిపి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఖర్చు రూ. 21.46 లక్షల కోట్లుగా, వచ్చే ఏడాది రూ. 23.4 లక్షల కోట్లుగా ఉంటుందని తెలిపింది.

ఆగస్టు 11

వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం

♦ దేశ 15 వ ఉపరాష్ట్రపతిగా (వ్యక్తుల పరంగా 13) తెలుగుబిడ్డ ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్ హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. వెంకయ్య భగవంతుడి పేరిట ప్రమాణం చేశారు.

♦ ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రాజ్యసభ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకయ్య నాయుడు రాజ్యసభ కార్యకలాపాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులనుద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

అంతర్జాతీయం

ఆగస్టు 6

ఉత్తర కొరియాపై ఆంక్షలు

♦ ఉత్తర కొరియాపై కఠిన ఆంక్షలను విధిస్తూ అమెరికా రూపొందించిన ఒక తీర్మానానికి ఐరాస భద్రతా మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. దీనివల్ల ఉత్తర కొరియాకు ఏటా 100 కోట్ల డాలర్ల మేర ఆదాయాన్నిచ్చే ఎగుమతులపై నిషేధం అమలవుతుంది. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా చేపట్టిన మొదటి చర్య ఇదే. దీనికి ఉత్తర కొరియా మిత్రపక్షం చైనా కూడా మద్దతు తెలపడం విశేషం.

ఆగస్టు 7

♦ వివాదాస్పద దక్షిణ చైనా సముద్రంలో చైనా కృత్రిమ దీవులను ఏర్పాటు చేయడం, వాటిపై నిర్మాణాలు చేపట్టడం, సైనికీకరణను అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా ఖండించాయి. మనీలాలో జరిగిన ఆసియాన్ విదేశాంగ మంత్రుల సదస్సు సందర్భంగా కొన్ని ఆసియాన్ దేశాలు దక్షిణ చైనా సముద్ర వివాదం విషయంలో చర్చలపై చైనా విధి విధానాలకు అంగీకారం తెలిపాయి. ఇలా చైనా పట్ల ఆసియాన్ వైఖరి మెత్తబడిన తరుణంలో ఈ మూడు దేశాలు ఈ మేరకు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

ఆగస్టు 9

వీసా రహిత ప్రవేశాన్ని ప్రకటించిన ఖతార్

♦ భారత్‌తో సహా 80 దేశాల ప్రజలకు వీసా రహిత ప్రవేశానికి అనుమతి ఇస్తున్నట్లు ఖతార్ ప్రకటించింది. ఈ 80 దేశాల ప్రజలు ఖతార్ చేరుకున్న వెంటనే అక్కడికక్కడే పర్యటక వీసాలను మంజూరు చేస్తారు.

వార్తల్లో వ్యక్తులు

ఆగస్టు 5


నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్‌గా రాజీవ్ కుమార్



♦ నీతి ఆయోగ్ తదుపరి వైస్ ఛైర్మన్‌గా డాక్టర్ రాజీవ్ కుమార్‌ను నియమిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆక్స్‌ఫర్డ్‌లో ఆర్థిక శాస్త్రంలో డీఫిల్, లఖ్‌నవూ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేసిన రాజీవ్ కేంద్ర విధానాల పరిశోధన సంస్థలో సీనియర్ ఫెలోగా ఉన్నారు. గతంలో ఫిక్కీకి సెక్రటరీ జనరల్‌గా, భారతీయ అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల పరిశోధన మండలికి చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు.

ఆగస్టు 8

ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా



♦ సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహర్ ఈనెల 27 న పదవీ విరమణ చేస్తోన్న నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. దీపక్ 1977 లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 1996 లో ఒడిశా హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 1997 లో మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2009 లో పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2010 లో దిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2011 లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

రాష్ట్రీయం - తెలంగాణ

ఆగస్టు 8

వయోపరిమితికి మరో రెండేళ్లు..

♦ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఇతర నియామక సంస్థల ద్వారా భర్తీ అయ్యే ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల గరిష్ఠ వయో పరిమితి పెంపుదలను మరో రెండేళ్లు అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణ నియామకాలకు మాత్రమే పెంపుదల వర్తిస్తుందని, పోలీసు, అబ్కారీ, అటవీ, అగ్నిమాపక, జైళ్ల శాఖల్లాంటి యూనిఫాం సర్వీసులకు వర్తించదని పేర్కొంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత నిరుద్యోగుల వినతి మేరకు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న 34 ఏళ్ల గరిష్ఠ వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచుతూ 2017 జులై 27 న ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ గడువు 2017 జులై 26 తో ముగిసిపోయింది. తాజాగా దీన్ని మరో రెండేళ్లపాటు అంటే 2019 జులై 26 వరకూ అమలు చేసేందుకు ఆదేశాలిచ్చింది.

ఆగస్టు 10

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి శంకుస్థాపన

♦ ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి సంబంధించిన వరద కాలువ వద్ద ఏర్పాటు చేసిన పైలాన్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. అనంతరం పోచంపాడు వద్ద గోదావరి ఒడ్డున ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. మేడిగడ్డ నుంచి తరలించే జలాలతో 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ప్రకటించారు. ప్రధాన గోదావరిలో ఎగువ రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి చుక్కనీరు రాకపోయినా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, కాలువలు నిత్యం జలకళతో ఉట్టిపడేలా రూ. 2 వేల కోట్లతో ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

రాష్ట్రీయం - ఆంధ్రప్రదేశ్

♦ విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీకి (ఐఐపీఈ) జాతీయ ప్రాధాన్యత హోదా కల్పిస్తూ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని 13 వ షెడ్యూల్‌లో పేర్కొన్న హామీ ప్రకారం కేంద్ర ప్రభుత్వం గతేడాది విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఐఐపీఈని ప్రారంభించింది. మిగతా జాతీయ విద్యా సంస్థల్లాగే డిగ్రీలు ప్రదానం చేసే స్వయం ప్రతిపత్తి కల్పించడానికి ఈ బిల్లును ఉద్దేశించారు.

ఆగస్టు 6

చిత్తూరు జిల్లాలో ఈ – క్లస్టర్

♦ చిత్తూరు జిల్లాలో 501 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఎలక్ట్రానిక్ ఉపకరణాల తయారీ క్లస్టర్ (ఈ-క్లస్టర్)కు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ తుది అనుమతులు జారీచేసింది.

ఆగస్టు 8

విజయవాడలో విద్యుత్‌సౌధ ప్రారంభం

♦ విజయవాడలోని గుణదలలో నిర్మించిన విద్యుత్ సౌధ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఏపీఎస్ఎల్‌డీసీ)ను సీఎం చంద్రబాబుతో కలిసి గవర్నర్ నరసింహన్ ప్రారంభించారు. సంతోషానికి చిహ్నంగా ఈ భవనాలకు ‘సమృద్ధి’ అనే పేరు పెట్టాలని గవర్నర్ సూచించారు.

ఆగస్టు 9

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

♦ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అరకులో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్ పాల్గొన్నారు. రాష్ట్రంలో 34 తెగల్లో 27.39 లక్షల మంది గిరిజనులు ఉన్నారు. వీరి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూ. 3,520 కోట్లు కేటాయించినట్లు సీఎం తెలిపారు.



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 | Maximum Marks: 80 | Time: 45 Mts.

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

(నిన్నటి తరువాయి)

Directions (Q.31 - 35): Below is given a passage followed by several possible inferences which can be drawn from the facts stated in the passage. You have to examine each inference separately in the context of the passage and decide upon its degree of truth or falsity. Mark answer

1) If the inference is "definitely true" i.e. it properly follows from the statement of facts given.
2) If the inference is "probably true" though not "definitely true" in the light of the facts given.
3) If the data are inadequate i.e. from the facts given you cannot say whether the inference is likely to be true or false.
4) If the inference is "probably false" though not "definitely false" in the light of the facts given.
5) If the inference is "definitely false" i.e. it cannot possibly be drawn from the facts

Note: Each of the five questions has only one distinct answer i.e. no two questions can have the same answer. If you get same answer for more than one question, consider both again and decide which one of the two would more definitely be that answer and same way review other also.

The first time I saw The Wizard of Oz, the story bewitched me the second time I saw The Wizard of Oz, the special effects amazed me. The third time I saw The Wizard of Oz, the photography dazzled me. Have you ever seen a movie twice, three times? You notice subtleties and hear sounds you completely missed the first time around. It's the same on the phone. Be-cause your business conversations are more consequential than movies, you should listen to them two, may be three times. Often we have no clear idea of what really happened in our phone conversation until we hear it again. You'll find shadings more significant than the colour of Toto's collar - and more scarecrows than you imagined who 'haven't got a brain!' How do you listen to your important business conversations again? Simply legally and ethically tape record them. I call the technique of recording and analyzing your business conversations for subtleties Instant Replay.

31. The movie The Wizard of Oz' will help improve business conversation.

32. For most, if they watch a movie more than once, different aspects in different order, like special effects, photography, story, music etc. would impress in a better way.

33. The tips are given for understanding business conversation.

34. The advice is being given to the sales team.

35. The author watches most movies more than twice.

Directions (Q.36 - 40): In each of the questions/ set of questions below are given two statements followed by two conclusions numbered I and II. You have to assume everything in the statements to be true even if they seem to be at variance from commonly known facts and then decide which of the two given conclusions logically follows from the information given in the statement. Give answer

1) If only conclusion I follows.
2) If only conclusion II follows.
3) If either conclusion I or conclusion II follows.
4) If neither conclusion I nor conclusion II follows.
5) If both conclusions I and II follow.

36. Statements: Some pins are clips.
Some clips are pens.
Conclusions: I. Some pins are pens.
II. No pin is a pen.

(Q.37-39):
Statements: All D's are A's.
All A's are C's.

37. Conclusions: I. Some C's are D's.
II. Some A's are D's.

38. Conclusions: I. All D's are C's.
II. Some D's are not A's.

39. Conclusions: I. All A's are D's.
II. All C's are A's.

40. Statements: All doors are windows.
Some windows are clips.
Conclusions: I. Some clips are doors.
II. Some windows are doors.

Quantitative Aptitude

41. 8 men can complete a piece of work in 20 days. 8 women can complete the same work in 32 days. In how many days will 5 men and 8 women together complete the same work?
1) 16 days 2) 12 days 3) 14 days
4) 10 days 5) None of these

42. The area of a square is 1024 sq. cm. What is the respective ratio between the length and the breadth of a rectangle whose length is twice the side of the square and breadth is 12 cm. less than the side of the square?
1) 5 : 18 2) 16 : 7 3) 14 : 5
4) 32 : 5 5) None of these


43. The sum of five consecutive even numbers of set-A is 220. What is the sum of a different set of five consecutive numbers whose second lowest number is 37 less than **double** of the lowest number of set -A?
1) 223 2) 225 3) 235
4) 243 5) None of these

44. The bus fare for one person is Rs. 420 from Agra to Aligarh and train fare between the same places for one person is equal to threefourth the bus fare for two persons between the same places. What is the total fare paid by 2 persons travelling by bus and 4 persons travelling by train between the two places?
1) Rs. 3,360 2) Rs. 3,460 3) Rs. 3,440
4) Rs. 3,406 5) None of these

45. The respective ratio between the speeds of a car, a jeep and tractor is 3 : 5 : 2. The speed of the jeep is 250 percent of the speed of the tractor which covers 360 km in 12 hours. What is the average speed of car and jeep together?
1) 60 km/hr. 2) 75 km/hr. 3) 40 km/hr.
4) Cannot be determined
5) None of these

Directions (Q.46 - 50): Study the following bar-graph carefully and answer the following questions.

Earnings (in rupees) of three different persons on four different days



46. What is Gita's average earnings over all the days together?
1) Rs.285 2) Rs.290 3) Rs.320
4) Rs.310 5) Rs.315

47. What is the total amount earned by Rahul and Naveen together on Tuesday and Thursday together?
1) Rs.1,040 2) Rs.1,020 3) Rs.980
4) Rs.940 5) Rs.860

48. Gita donated her earnings of Wednesday to Naveen. What was Naveen's total earnings on Wednesday after Gita's donation?
1) Rs.520 2) Rs.550 3) Rs.540
4) Rs.560 5) Rs.620

49. What is the difference between Rahul's earnings on Monday and Gita's earnings on Tuesday?
1) Rs.40 2) Rs.20 3) Rs.50
4) Rs.30 5) Rs.10

50. What is the respective ratio between Naveen's earnings on Monday, Wednesday and Thursday?
1) 7 : 3 : 5 2) 8 : 6 : 5 3) 8 : 7 : 4
4) 9 : 5 : 4 5) 9 : 3 : 4

Directions (Q.51 - 55): Study the following table carefully to answer the questions that follow:

Monthly Rent (in Rs. thousands) at five different places in six different years

	Place				
Years	Churchgate	Dadar	Kandivali	Borivali	Virar
2005	5.3	3.8	1.5	2.7	1.1
2006	12.5	8.3	3.4	4.8	2.1
2007	16.7	11.7	5.5	6.6	1.8
2008	20.9	13.6	9.8	12.7	3.6
2009	25.8	14.5	11.5	14.1	5.5
2010	30.3	20.9	15.6	15.9	7.8

51. In which place the monthly rent did not increase consistently from year 2005 to 2010?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

52. In which year at Churchgate, the monthly rent increased more than 100 percent from the previous year?
1) 2006 2) 2007 3) 2008
4) 2009 5) 2010

53. What was the difference between the monthly rent at Dadar in the year 2009 and Borivali in the year 2007?
1) Rs.7,600 2) Rs.7,900 3) Rs.8,100
4) Rs.8,600 5) None of these

For Bank exams study material and online tests please visit...
www.eenadupratibha.net



54. Monthly rent at Kandivali in the year 2008 was approximately what percent of the total monthly rent at Virar over all the years together?
1) 30 2) 33 3) 38 4) 42 5) 45

55. Which city was most expensive in terms of rent?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

Directions (Q.56 - 60): In the following questions two equations numbered I and II are given. You have to solve both the equations and - Give answer

1) If $x > y$ 2) If $x \geq y$
3) If $x < y$ 4) If $x \leq y$
5) If $x = y$ or the relationship cannot be established

56. I. $5x^2 - 18x + 9 = 0$
II. $20y^2 - 13y + 2 = 0$.

57. I. $x^3 - 878 = 453$
II. $y^2 - 82 = 39$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$ II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$

59. I. $9x - 15.45 = 54.55 + 4x$
II. $\sqrt{y + 155} - \sqrt{36} = \sqrt{49}$

60. I. $x^2 + 11x + 30 = 0$ II. $y^2 + 7y + 12 = 0$

Directions (Q.61 - 65): What will come in place of the question mark (?) in the following number series?

61. 7 20 46 98 202 (?)
1) 420 2) 410 3) 310
4) 320 5) None of these

62. 210 209 213 186 202 (?)
1) 138 2) 77 3) 177
4) 327 5) None of these

63. 27 38 71 126 203 (?)
1) 212 2) 202 3) 301
4) 312 5) None of these

64. 435 354 282 219 165 (?)
1) 103 2) 112 3) 120
4) 130 5) None of these

65. 4 200 369 513 634 (?)
1) 788 2) 715 3) 734
4) 755 5) None of these

Key

31-5	38-1	45-1	52-1	59-5
32-4	39-4	46-2	53-2	60-3
33-1	40-2	47-4	54-5	61-2
34-2	41-1	48-3	55-1	62-2
35-3	42-5	49-1	56-1	63-5
36-3	43-5	50-5	57-2	64-3
37-5	44-1	51-5	58-5	65-3.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీలో)

Mail your feedback to..
pratibhadesk@eenadu.net

దేశభక్తి ఉప్పొంగే ప్రదేశాలివి!



పంద్రాగస్టు అనగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజని ఎవర్ని అడిగినా చెబుతారు. దాన్ని సాధించడానికి జరిగిన ఉద్యమాలు... పోరాటం సాగించిన నేతలు గుర్తొస్తారు. మరి ఆనాటి పోరాటాలు జరిగిన ప్రదేశాలు మీకు తెలుసా? ఆ ప్రదేశాలను తల్చుకుంటే చాలు అప్పటి ఉద్యమాలు గుర్తొచ్చి దేశభక్తి ఉప్పొంగుతుంది. అవే ఇవి!

బారక్‌పూర్, పశ్చిమ్‌బంగ

ప్రథమ స్వాతంత్ర్య సమరం మొదలైంది ఇక్కడి నుంచే. తన కమాండర్లపై మంగళ్ పాండే తిరుబాటు చేస్తున్నట్టు ప్రకటించడంతో 1857 సిపాయీల తిరుగుబాటు ప్రారంభమైంది. బ్రిటిష్ పాలకులపై దాదాపు రెండు వందల ఏళ్లపాటు సాగిన పోరాటానికి ఇదే తొలిమెట్టు.

ఝాన్సీ, ఉత్తర్ ప్రదేశ్



రాణి ఝాన్సీ లక్ష్మీ బాయికి చెందిన ఈ నగరంలో సిపాయీల తిరుగుబాటు మరో మలుపు తిరిగి పాలకులపై యుద్ధంగా మారడానికి వేదికైంది.

చంపారన్, బిహార్



గాంధీజీ తొలి విజయానికి వేదిక ఇది. బ్రిటిష్‌వారు ఆహార ధాన్యాలకు బదులు వాణిజ్యపంటల్ని పండించమని బలవంతం చేశారు. గాంధీజీ భారత దేశానికి తిరిగొచ్చాక ఈ అంశంపై వ్యతిరేకిస్తూ చంపారన్ సత్యాగ్రహం నిర్వహించారు. ఇలా అహింసా ఉద్యమం మొదలైంది.



జలియన్ వాలా బాగ్, పంజాబ్

తెల్ల దొరల దురాగతానికి నిదర్శనంగా నిలిచిన ప్రాంతమిది. ఏప్రిల్ 13, 1919లో బ్రిటిష్ సైనికులు డయ్యర్ ఆధ్వర్యంలో అమాయక ప్రజలపై కాల్పులు జరిపారు. ఈ దుర్ఘటనలో 379 మంది మరణించారు. 1200 మందికి పైగా గాయాల పాలయ్యారు.



చౌరీ చౌరా, ఉత్తర్ ప్రదేశ్

1922లో సహాయ నిరాకరణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్నప్పుడు ఈ ప్రాంతం వార్తల్లోకెక్కింది. పోలీసుల దౌర్జన్యాలపై ఆగ్రహించిన ప్రజలు చౌరీ చౌరా పోలీస్ స్టేషన్ని దహనం చేశారు. కొంతమంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో గాంధీజీ ఆ ఉద్యమాన్ని నిలిపివేశారు.

కాకొరి, ఉత్తర్ ప్రదేశ్



ఉద్యమాల కోసం డబ్బు అవసరమయ్యింది. దీంతో 1925 ఆగస్టు 9న బ్రిటిష్ ప్రభుత్వం రవాణా చేస్తున్న నిధి నుంచి ఉద్యమకారులు ఎనిమిది వేల రూపాయల్ని లూటీ చేశారు. ఈ సంఘటన ప్రభుత్వాన్ని కలవరపెట్టింది. చరిత్రలో బ్రిటిష్‌వారి సంపద లూటీ జరగడం ఇదే ప్రథమం.

దండి, గుజరాత్



స్వాతంత్ర్య సమరంలో ముఖ్య ఘట్టమైన ఉప్పు సత్యాగ్రహం జరిగింది ఇక్కడే. 1930లో ఉప్పుపై పన్ను పెంచినందుకు నిరసనగా దాన్ని ప్రభుత్వ వ్యతిరేకతకు సాధనంగా గాంధీజీ ఈ ఉద్యమాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్ర్య పోరాటంపై బ్రిటిష్ వారి దృక్పథం మారడానికి ఇది ఎంతో దోహద పడింది.

చీరాల - పేరాల, ఆంధ్రప్రదేశ్



స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు వారి పోరాట పటిమకు చీరాల - పేరాల కేంద్రంగా నిలిచాయి. స్వాతంత్ర్య సమరయోధుడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిందిది. అసలు ఉద్యమం ఎలా వచ్చిందంటే... 1919లో బ్రిటిష్ ప్రభుత్వం (గతంలో గుంటూరు జిల్లా) ప్రకాశం జిల్లాలోని చీరాల-పేరాల గ్రామాలను కలిపి పురపాలక సంఘంగా చేయడంతో ప్రజలపై పన్నుల భారం అధికమైంది. ఈ రెండు గ్రామాల్లోని 15,000 జనాభా ఆదాయం నాలుగు వేల రూపాయలు. కానీ బ్రిటిష్‌వారు పన్నుల పేరుతో నలభైవేల రూపాయలు లాక్కునే ప్రయత్నాలు చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ పురపాలక సంఘం రద్దు చేయాలని ప్రజలంతా ఉద్యమించారు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నాయకత్వంలో ఆందోళన మొదలుపెట్టారు. వేయి మంది సభ్యులతో 'రామదండు' అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. విజయవాడ కాంగ్రెస్ సమావేశాల సందర్భంగా గాంధీజీ వచ్చినప్పుడు సమస్యను ఆయనకు వివరించారు. మహాత్ముడు చీరాలను సందర్శించి ఊరు ఖాళీ చేస్తే మున్సిపాలిటీ దానంతట అదే రద్దవుతుందనే సూచన ఇచ్చారు. దీంతో ఆ రెండు గ్రామాల ప్రజలు ఊరు వదిలేసి పక్కనే ఉన్న ప్రదేశంలో 'రామ్‌నగర్' పేరుతో కొత్త నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. 11నెలల పాటు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉద్యమాన్ని కొనసాగించారు.

హాయ్! బుజ్జీ!!

ఎప్పుడూ నిజం మాట్లాడితే కష్టాల్లో అందరూ మనకు తోడుగా ఉంటారు

– గాంధీజీ

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pull = లాగు
- అపరాధం = తప్పు

నవ్వుల జల్లులు!



వనజ: దుస్తులుతకవే అంటే ఇంటికి తీసుకెళ్తానంటావేంటి?

పనిమనిషి: ఇప్పుడివి ఉతికే ఓపిక లేదమ్మా. మా ఇంట్లో వాషింగ్ మెషీన్‌లో వేసి తెస్తా!

- పీవీ రమణకుమార్, చిలకలూరిపేట



బాజీ రౌత్ కథ విన్నారా?

అతనెవరా? చిన్నవయసులోనే ప్రాణాలను సైతం లెక్కచేయక బ్రిటిష్ వాళ్లను ఎదిరించాడు. స్వాతంత్ర్యం కోసం అతను చేసిన త్యాగానికిగానూ తన పేరుతో పురస్కారాలూ ఇస్తున్నారు. ఇంకా బోలెడు కబుర్లున్నాయ్...

బాలభారతం ఆగస్టు సంచికలో

bb@ramojifoundation.org

Cell: 80085 51844

చిలిపి ప్రశ్న

నింగీ నేలా కలిసేదెప్పుడు?

- కృష్ణవేణి, విశాఖపట్నం

ఏమిటిది?

పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?



బొమ్మల్లో ఏముంది?

బొమ్మల ఆంగ్ల పేర్లు గడుల్లో రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ సందేశం వస్తుంది.

8 

1 

9 

2 

10 

3 


11 

4 

12 


5 

13 

6 

14 

7 

15 

జవాబులు: **బొమ్మల్లో ఏముంది:**1. Bird 2. Nose 3. Dove 4. Bear 5. Jeep 6. Cave 7. Corn 8. Door 9. Tree 10. Neck 11.Cart 12. Gems 13. Hand 14. Ball 15. Yawn దాగిన సందేశం: INDEPENDENCE DAY **చిలిపిప్రశ్న:** కలిపి రాసినప్పుడు! **ఏమిటిది:** Get up and go

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT



అచీవర్స్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు



బ్లూబెల్స్ పాఠశాలలో కృష్ణుడు, గోపికల వేషధారణలు



ఎస్పీఆర్ పాఠశాలలో ఉట్టి కొడుతున్న చిన్నారులు

జయ.. కృష్ణ.. కృష్ణ హరే!

కరీంనగర్ విద్యా విభాగం, న్యూస్‌టుడే: కరీంనగర్‌లోని పలు ప్రైవేటు పాఠశాలల్లో సోమవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కృష్ణుడు, గోపికల వేషధారణలో హాజరైన చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉట్టి కొట్టే వేడుకల్లో వారు ఉత్సాహంగా పాల్గొని ఆట, పాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆలరించాయి. కృష్ణుడు, గోపికల వేషధారణలతో వచ్చిన చిన్నారులతో తల్లిదండ్రులు కాసేపు ఆహ్లాదంగా గడుపుతూ మురిసిపోయారు. అచీవర్స్, బ్లూబెల్స్, లెజెండ్, వసంతవ్యాలీ, ఫండస్ పాఠశాలల్లో ఈ వేడుకలను యాజమాన్యాలు, కరస్పాండెంట్లు భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు.

కరీంనగర్ గ్రామీణం : కరీంనగర్ మండలంలోని పలు పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఉట్టి కొట్టి సంబరాలు చేసుకున్నారు. కొత్తపల్లిలోని అల్ఫోర్స్ పాఠశాలల విద్యార్థుల కృష్ణాష్టమి కార్యక్రమాన్ని పాఠశాల ఛైర్మన్ వి.నరేందర్‌రెడ్డి ఓ ప్రయివేట్ వేడుక మందిరంలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థులు ఉట్టికొట్టి ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నగునూరులోని ఎస్పీఆర్ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆర్.యాకయ్య, ఎండీ బి.ఉపేందర్, పాఠశాల ఛైర్మన్ డాక్టర్ విజయమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆసిఫ్‌నగర్ సరస్వతి విద్యావిహార్ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో కరస్పాండెంట్ జి.తిరుపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. రేకుర్తి విజన్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కరస్పాండెంట్ టి.మల్లయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అల్ఫోర్స్ పాఠశాలలో ఉట్టి కొడుతున్న చిన్నారులు



లెజెండ్ పాఠశాలలో చిన్నారుల ఉట్టి వేడుకలు



ఫండస్ పాఠశాలలో గోపాలుడు, గోపికల వేషధారణలో బాలలు

అంబేడ్కర్ భవన నిర్మాణానికి టెండర్లు పిలువాలని వినతి

తెలంగాణచౌక్, న్యూస్‌టుడే : అంబేడ్కర్ భవన నిర్మాణానికి టెండరు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరుతూ సోమవారం కరీంనగర్‌లో కార్పొరేటర్ కంసాల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దళిత కార్పొరేటర్లు, దళిత సంఘాల నాయకులు జిల్లా పాలనాధికారి సర్ఫరాజ్ అహ్మద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. పద్మనగర్ పాల ఉత్పత్తి కేంద్రం సమీపంలో ఎకరం భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, భవన నిర్మాణం సంబంధించి రూ.2 కోట్ల నిధులు కూడా కేటాయించినట్లు అందులో పేర్కొన్నారు. తెలంగాణలో ఎక్కడా లేని విధంగా భవన నిర్మాణం చేపట్టాలని, వచ్చే అంబేడ్కర్ జయంతిలోగా పూర్తయ్యేలా చూడాలని పాలనాధికారిని కోరారు. భవన నిర్మాణంను ఆధునిక పద్ధతిలో నిర్మించడంతో పాటు, రెవెన్యూ వచ్చేలా చూస్తామని పాలనాధికారి చెప్పినట్లు కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ తెలిపారు. మంత్రి ఈటల రాజేందర్, ఎంపీ వినోద్‌కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గంట కళ్యాణి, చిగిరి రవీందర్, నాయకులు మేడి మహేష్, పెద్దిల్లి శేఖర్, బి.రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

హరితహారంపై దివ్యాంగుడి అవగాహన ర్యాలీ

అమీర్‌పేట, న్యూస్‌టుడే: హరితహారంపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు కార్యక్రమ ప్రాముఖ్యతను వివరిస్తూ కరీంనగర్‌కు చెందిన దివ్యాంగుడు మహేష్ రాష్ట్రంలోని వివిధ జిల్లాలను పర్యటిస్తూ సోమవారం నగరానికి చేరాడు. మారేడుపల్లిలో మహేష్ యాత్రను మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ స్వాగతించారు. గత నెల 11వ తేదీన కరీంనగర్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన ఈ యాత్రలో భాగంగా ప్రత్యేక బైక్‌పై అన్ని జిల్లాలు చుట్టివస్తూ నగరానికి చేరానని మహేష్ తెలిపారు. 34 రోజుల యాత్ర పూర్తయిందని, ఈనెల 16న మంత్రి జోగు రామన్నను కలిసి యాత్రను ముగిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక ఆసక్తితో ప్రారంభించిన హరితహారం కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ఆశించినదాని కంటే ఎక్కువగా విజయవంతం అయిందన్నారు. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెరుగుతోందని, ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటేందుకు ముందుకొస్తున్నారని తెలిపారు. హరితహారం కార్యక్రమం ప్రాముఖ్యతను వివరిస్తూ మహేష్ ఒంటరిగా సాహసయాత్రను చేపట్టడం అభినందనీయమన్నారు.



మహేష్‌ను స్వాగతిస్తున్న మంత్రి తలసాని

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పతకాలు

ముకరంపుర, న్యూస్‌టుడే : కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా(కాయ్) ఆధ్వర్యంలో ఈనెల 11 నుంచి 13 వరకు దిల్లీలోని తలకటోర ఇండోర్ స్టేడియంలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో కరీంనగర్‌కు చెందిన పలువురు విద్యార్థులు పతకాలు సాధించారు. కాంటినెంటల్ షోటోకాన్ కరాటే డొ ఆఫ్ ఇండియా అకాడమికి చెందిన సబ్‌జూనియర్ విభాగం కటా, కుమిటిలో పాల్గొన్న బి.నిఖిలేష్ బంగారు, జి.రాహుల్, ఆర్.ఓంకార్, కె.పావని రజత పతకాలు, జూనియర్స్ విభాగంలో కె.రాజా బంగారు, ఎం.డి.ఉమర్ రజత, సి.హెచ్.సతీష్ కాంస్య, సీనియర్ విభాగంలో ఎస్.శృతి, జి.శ్వేత రజత పతకాలు సాధించినట్లు అకాడమి శిక్షకులు ఇ.శ్రీనివాస్ తెలిపారు.

వికలాంగుల విభాగంలో రాజుకు పతకం : దిల్లీలోని తలకటోర ఇండోర్ స్టేడియంలో ఈనెల 11 నుంచి 13 వరకు కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో పాల్గొన్న ఓ విద్యార్థి బంగారు పతకంతో పాటు రూ.5 వేల నగదు ప్రోత్సాహకం అందుకున్నాడు. మంకమ్మతోటలోని దస్గర్‌వాడిలో ఉన్న పాఠశాలలో ప్రతిరోజు గౌరు రాజిరెడ్డి వద్ద ఉచిత శిక్షణ పొందుతున్న శనిగరపు రాజు వికలాంగులకు జరిగే ప్రత్యేక పోటీల్లో అతను కటాస్ విభాగంలో పాల్గొని బంగారు పతకం సాధించాడు. రాజు ప్రతిభ గుర్తించిన కరాటే అసోసియేషన్ జాతీయ కార్యదర్శి భరత్‌శర్మ నగదు ప్రోత్సాహకం అందించారు.



పతకాలు సాధించిన విద్యార్థులు

ఈటీవీలో ఈనాడు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈటీవీ ప్రత్యేక కార్యక్రమాలు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: కుజ, రాహు, కేతు గ్రహాలు అనుకూలించాలంటే... మంగళవారంరోజు ఏం చేయాలి?, ఆరోగ్యసిద్ధికి వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్: 09-00: స్పెషల్ ఈనాడు సినిమా: సర్దార్ పాపారాయుడు (ఎన్టీఆర్, శ్రీదేవి, శారద).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': సింగర్ దినకర్ అతిథిగా ఘుమఘుమలు 'కొబ్బరి క్యారెట్ పలావు', మీచేతివంట 'చాక్లెట్ కాఫీ', 'డ్రైఫ్రూట్ కస్టర్డ్ బిస్కెట్స్', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ శాండ్‌విచ్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్పెషల్ స్టార్ మహిళ: (మెగా గేమ్ షో) చైల్డ్ ఆర్టిస్ట్స్ స్పెషల్ ఎపిసోడ్..., 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: వీర – చిన్నారుల టాలెంట్ షో..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా.10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ.3:00, సా.4:00, రా.09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ.9:30, మ.2:00, రా.7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ.10:00, మ.2:30, రా.9:30)
★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ.1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ధర్మయుద్ధం (రజనీకాంత్, శ్రీదేవి), 10-00: మార్నింగ్ షో: ప్రమీలార్జునీయం (ఎన్టీఆర్, బి.సరోజ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: చిత్రం భళారే విచిత్రం (నరేశ్, రాజీవి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఐ లవ్ ఇండియా (శరత్‌కుమార్, ప్రియారామన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: రాజసింహ (కాంతారావు, వాణిశ్రీ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఇండిపెండెన్స్ డే స్పెషల్స్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ట్రై కలర్ కేసరి, స్వీట్ కార్న్ అండ్ క్యారట్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రూట్ అండ్ నట్ ప్యాస్ కేక్, ట్రై కలర్ స్వీట్ బేసిల్ దోస (ఇన్‌స్పెక్టర్ మాధవిలత), ఉ.10.00: ఆహారవీధిలో – ఫ్రోజన్ డెసర్ట్ - ఎన్.యమ్.రాజేశ్వరీ - ఫౌండర్ ఆఫ్ "తోడు నీడ" ఆర్గనైజేషన్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – తిరంగా ప్యూరీ, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – జండా దోశ శశికళ స్వామి సోషల్ వర్కర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - బాదుషా, సింగర్ సాహితి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - ట్రై కలర్ పేడ - సీఐ ధనలక్ష్మీ, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – తిరంగా ఇడ్లీ - సింగర్ ధనుంజయ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - సపోటా లడ్డు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ట్రై కలర్ పనీర్ టిక్కా, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్యూవర్స్ స్పెషల్) – తిరంగ్ పన్నీర్ స్క్యూవర్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తిరంగా కోకోనట్ స్వీట్ - జ్ఞానప్రసూన - సోషల్ వర్కర్, మ.1.45: ట్రెండీ ట్రీట్స్ – ట్రై కలర్ బిస్కెట్స్, మ.2.15: డిజైనర్ డిష్ – గిల ఫిలదోస్ - సిఐడి ఆఫీసర్ - ఉషశ్రీ, మ.2.30: చోటా చెఫ్ – ట్రై కలర్ ఖీర్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ **రాధారాస్ బిహారీజీ మందిరం, జుహలా, ముంబాయి,** 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్),10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ **రాధాగోవింద్‌జీ మందిరం, జైపూర్, రాజస్థాన్, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).


అశోక్‌నగర్ గీతామందిరంలో శ్రీ కృష్ణుని అలంకరణలు


దర్శనాల కోసం వచ్చిన భక్తులు


శోభయాత్రలో చిన్నారుల కోలాట నృత్యాలు


సాయినగర్ మురళీకృష్ణ మందిరంలో అలంకరణ

హే.. కృష్ణా.. ముకుందా.. మురారీ


గోకుల భవన్‌లో పూజలు

కరీంనగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు వేడుకగా జరిగాయి. కృష్ణమందిరాలు పూజలు, హోమాలు, అభిషేకాలు, దర్శనాలతో భక్తులతో కిటకిటలాడాయి. కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలను కృష్ణుడు, గోపికల వేషధారణలో ఎంతో ముద్దుగా తయారు చేసుకొని ఆలయాలకు వచ్చారు. అలాగే సాయంత్రం జరిగిన సాంస్కృతిక శోభాయాత్ర ఉత్సవాల్లో చిన్నారులు, మహిళలు నృత్యాలు చేస్తూ భజనలు చేసుకుంటూ నగరంలో పలు వీధులను చుట్టి వచ్చారు. స్థానిక అశోక్‌నగర్‌లోని గీతామందిరంలో శ్రీ కృష్ణున్ని అపురూపంగా వివిధ రకాలతో పూలతో అలంకరణలు చేశారు. ఉత్సవమూర్తి ఫలపంచామృతాభిషేకాలు, గోవర్ధన గిరి హోమాలు నిర్వహించారు. విష్ణుసేవానంద


మహాశక్తి ఆలయంలో వేషధారణలో చిన్నారులు

స్వామి ఆధ్వర్యంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తులు భక్తితో వీక్షించారు. అలాగే సాయి నగర్ మురళీ కృష్ణా మందిరంలో మంగళంపల్లి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో పుష్పాభిషేకాలు, ఫల పంచామృతాభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం నగర వీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. ఇందులో చిన్నారులు వేషధారణలతో వచ్చి అందరినీ అలరించారు. నృత్యాలు, కోలాట ప్రదర్శనలతో నగర వాసులను ఆకట్టుకున్నారు. అర్ధ రాత్రి వేళ శ్రీ కృష్ణునికి 108 రకాల ప్రసాదాలను నివేదన చేశారు. అనంతరం ఊయలలో వేసి ఆరాధనలు చేశారు. ఉజ్వల పార్కు సమీపంలో గోకుల భవన్‌లో జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో హోమాలు, జన్మదినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళంపల్లి వేణుగోపాల శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. 108 దంపతులచే శ్రీ కృష్ణ భగవానుడి పూజలు నిర్వహించారు.


ఉత్సవ మూర్తి

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

టాస్క్‌ఫోర్స్ సిబ్బందికి అభినందనలు

కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే : కరీంనగర్‌లో టాస్క్‌ఫోర్స్ ఏర్పడి 45 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇప్పటి వరకు చేసిన దాడులకు ఉత్తమ ప్రతిభ కనబర్చిన టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని కరీంనగర్ పోలీస్ కమిషనర్ వి.బి కమలాసన్‌రెడ్డి అభినందించారు. సిబ్బంది అందరి తరపున ఎస్సై కిరణ్‌కు నగదు రివార్డు అందించారు.. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పనితీరు అభినందనీయమన్నారు. ఇదే విధంగా ముందుకెళ్తూ దాడులు కొనసాగించి అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటూ అక్రమార్కుల భరతం పట్టేలా తమ దాడులు ఉండాలని అన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దొంగతనాలు ఛేదిస్తూ.. కల్తీ, నకిలీ అక్రమ వ్యాపారాలపై చట్టప్రకారం దాడులు కొనసాగించాలని సూచించారు. స్థాపించిన 45 రోజుల్లో టాస్క్‌ఫోర్స్ జిల్లాలో సత్తా చాటిందని, ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. ఎస్సైలు మాట్లాడుతూ.. స్థాపించిన 45 రోజుల్లో ఉత్తమ ప్రతిభకు గాను 41 నగదు రివార్డును రెండు జీఎస్ఈలు పొందడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ.. సీపీ పర్యవేక్షణలో ఆయన సూచనల మేరకు టాస్క్‌ఫోర్స్‌లో పనిచేయడం ఆనందంగా ఉందన్నారు. సీపీ ప్రోత్సాహంతో అక్రమాలపై ఉక్కుపాదం మోపేలా పనితీరు కనబరుస్తామని చెప్పారు. కార్యక్రమంలో సీఐ గౌస్‌బాబ, ఎస్సైలు కిరణ్, సంతోష్, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.


ఎస్సై కిరణ్‌కు రివార్డు అందిస్తున్న సీపీ కమలాసన్‌రెడ్డి

ఉద్యోగులకు ప్రోత్సాహక అవార్డులు

కలెక్టరేట్, న్యూస్‌టుడే : ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల్లో పోటీతత్వాన్ని అలవర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డుల విధానాన్ని తెరపైకి తెచ్చింది. గ్రూప్-1 నుంచి గ్రూప్-4 విభాగాలలో విధుల్లో నిక్కచ్చిగా వ్యవహరిస్తూ ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం, సమయపాలన వంటి వాటిని పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం జిల్లా నుంచి తెలంగాణ స్టేట్ ఎంప్లాయిస్ ఇన్సెంటీవ్ స్కీంకు ఎంపిక చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్థాయిలో వడబోత జరిగే ఈ ప్రక్రియలో జిల్లానుంచి నలుగురు ఎంపికయ్యారు. సదరు విభాగాల్లోని ఉద్యోగులు వారు చేసిన సేవలను వివరిస్తూ.. దరఖాస్తు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించగా, జిల్లా పాలనాధికారి ఆయా స్థాయిల్లో వివరాలను నివేదించారు. జిల్లా నుంచి గ్రూప్-1 విభాగంలో జిల్లా వ్యవసాయ అధికారి వాసిరెడ్డి శ్రీధర్, గ్రూప్-2 విభాగంలో పి. ప్రశాంత్‌రెడ్డి (జమ్మికుంట సీఐ), గ్రూప్-3 విభాగం నుంచి మహ్మద్ ఇబ్రహీం సాహిల్ (సీనియర్ అసిస్టెంట్, రిజిస్ట్రార్ కార్యాలయం), గ్రూప్-4 విభాగంలో శ్రీరాంభట్ల సదాశివ (జమెదార్, ఎస్పీ కార్యాలయం) ఎంపికయ్యారు. వీరందరికీ పదవీవిరమణ వరకు అదనంగా ఒక ఇంక్రిమెంట్ జమ కానుంది. నేడు పోలీస్ పరేడ్‌లో జరగనున్న స్వాతంత్ర్య వేడుకల్లో ఆర్థికమంత్రి ఈటల రాజేందర్ అవార్డులను అందజేయనున్నారు.


వాసిరెడ్డి శ్రీధర్, జేడీఏ

జిల్లా అధికారులకు శిక్షణ తరగతులు

కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలోని అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు, డివిజనల్, మండలస్థాయి అధికారులకు ఈ నెల 16 నుంచి 18 వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా పాలనాధికారి సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు. నగరంలోని వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాలలో శిక్షణ ఉంటుందని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. మూడు బ్యాచుల చొప్పున మూడు రోజులు శిక్షణ తరగతులుంటాయని, 16న మొదటి బ్యాచ్ 1 నుంచి 124 వరకు, 17న రెండో బ్యాచ్ 125 నుంచి 263 వరకు, 18న మూడో బ్యాచ్ 264 నుంచి 390 వరకు ఉంటాయని ప్రకటనలో వివరించారు. అధికారుల జాబితా వారి శాఖాధిపతులకు,అలాగే తమ మెయిల్ ఐడీలకు పంపామని పేర్కొన్నారు. ఎలాంటి సందేహాలున్నా 9849001407 నంబరుకు సంప్రదించాలని తెలిపారు. 16న ఉదయం 9గంటలకు రిపోర్టు చేయాలని ఆదేశించారు.

శాస్త్రవేత్తలుగా ఎదగాలి

ఇస్రో శాస్త్రవేత్తల బృందం

భగత్‌నగర్, న్యూస్‌టుడే : విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్‌సీ), ఇండియన్ స్పేస్ రిసర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) శాస్త్రవేత్తల బృందం కోరారు. విద్యార్థుల్లో సైన్స్‌పై ఆసక్తి కలిగించే కార్యక్రమంలో భాగంగా.. సోమవారం కరీంనగర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులతో అన్నారు. కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్తలు రమణి, రమాదేవి, పి.మంజుశ్రీ, పి.శైలజ విద్యార్థులతో మాట్లాడారు. నిత్య జీవితంలో ఎన్ఆర్ఎస్‌సీ, ఇస్రో ఎలా ఉపయోగపడుతుందో వివరించారు. ఉపగ్రహాల తయారీ, వాటిని అంతరిక్షంలో పంపడానికి వాహనాలు (రాకెట్స్), అనంతరం అంతరిక్షంలో చేరిన ఉపగ్రహాల నుంచి సమాచారాన్ని రాబట్టే విధానంను వివరించారు. అడవుల విస్తీర్ణం, పంటల తీరుతెన్నులు, ప్రభుత్వం నిర్వహించే ప్రాజెక్టులను అంతరిక్షం నుంచి ఉపగ్రహాలు తీసే చిత్రాల ద్వారా పరిశీలించవచ్చాన్నారు. పంటల ఎదుగుదల, దిగుబడిని అంచనా వేయవచ్చన్నారు. వాతావరణ వివరాలతో పాటు ప్రకృతి ఉత్పాతాలను ముందస్తుగా అంచనావేసి హెచ్చరికలు జారీచేస్తామన్నారు. ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలని పిలుపునిచ్చారు. దీనికోసం నిత్యం చదువుకుంటూ.. ఎన్ని ఆటంకాలు వచ్చినా చదువును నిలిపివేయవద్దన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యుడు డాక్టర్ లక్ష్మణ్‌రావు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఇస్రో శాస్త్రవేత్తలు

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

తెలంగాణచౌక్, న్యూస్‌టుడే: రజక సామాజిక వర్గీయులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, ఈ విషయంపై అనేక ఏళ్లుగా ఉద్యమిస్తున్నా.. పాలకులు పట్టించుకోవడం లేదని తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూసాల సంపత్ అన్నారు. సోమవారం కరీంనగర్‌లో జరిగిన సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. ఓ సామాజిక వర్గంను బీసీ-ఎలో చేర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఇది సరికాదన్నారు. తమ సామాజిక వర్గంలోని కొందరు ఈ విషయంపై అభ్యంతరం లేదని ప్రభుత్వానికి లేఖ రాయడం సిగ్గుచేటన్నారు. ఇది మన సామాజిక వర్గంను మనమే మోసం చేసినట్లవుతుందన్నారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చిన తరువాత ఇతర సామాజిక వర్గాలను బీసీ-ఎలోకి చేర్చినా మాకు అభ్యంతరం లేదన్నారు. జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గాంధీ చిత్రపటంతో పాటు, చాకలి ఐలమ్మ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలలోను ఐలమ్మ చిత్రపటం ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి వనపర్తి శంకర్, ఉపాధ్యక్షులు లింగంపల్లి దేవయ్య పాల్గొన్నారు.

సింగరేణి బదిలీ (NCWA) వర్కర్‌పై సెలబస్ అవగాహన సదస్సు మరియు V.R.O., Constable పై MOCK Exam 17/8/2017 రోజున
(నగదు బహుమతి అందించబడును.)
BRAMMHOS ACADEMY
Opp: II Town Police Station
ముకరంపుర, కరీంనగర్. 97006 49286, 95055 50575